కరీంనగర్ వార్త
కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్నసిరిసిల్ల
శనివారం 1, జులై 2023 | 16 పేజీలు

## జిల్లా గణాంక దర్శిని పుస్తకాన్ని ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్



2వ పేజీలో...

## అయోమయానికి గురి చేస్తున్న సర్వేలు

**గెలుపు గుర్రాలకై అన్వేషణ**

**ఆ ముప్పైలో సగం బయటి వారే**

**ముమ్మరంగా ఆశావాహుల ప్రయత్నాలు**

గోదావరిఖని, ప్రభాతవార్త: రాష్ట్ర శాసన సభ ఎన్నికలు సమీపిస్తున్న కొద్ది ఒక్కొక్క నాయకునికి దినమొక్క గండంగా నడుస్తుంది. అధికార పార్టీ అది నాయకత్వం తాజాగా చేపించిన సర్వేలు, నివేదికలు పట్ట పగలు చుక్కలు చూపిస్తున్నాయి. తాజా సర్వేల నివేదికలలో ముప్పై మంది శాసన సభ్యులు ప్రజా అభిమానం కొల్పోయినట్లు వెల్లడి అయినట్లు విశ్వసనీయ సమాచారం. ఈ ముప్పై మందిలో 15 మంది ఇతర పార్టీల నుంచి గెలుపొంది టిఆర్ఎస్-బిఆర్ఎస్ పార్టీలో చేరిన వారు కావడం గమనార్హం. 2018వ సంవత్సరం డిసెంబర్‌లో జరిగిన అసెంబ్లీ ఎన్నికలలో 88 మంది బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థులు విజయం సాధించారు.

16 లో..

## వసతి గృహాల్లో ఎన్రోల్మెంట్ పై ప్రత్యేక ఫోకస్ చేయాలి



2 లో..

**జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి**

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త : వసతి గృహాల్లో విద్యార్థుల నమోదు పెంచడం పై ప్రత్యేక ఫోకస్ చేయాలని జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి ప్రత్యేక అధికారులు, వసతి గృహాల సంక్షేమ అధికారులను ఆదేశించారు. శుక్రవారం జిల్లా సిరిసిల్ల పట్టణంలో బిసి ప్రి మెట్రిక్ బాలికల వసతి గృహాలను జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి సందర్శించారు.

## మిడ్ మానేరులో దూకి ముగ్గురు పిల్లలతో సహ తల్లి ఆత్మహత్య



2 లో..

**వేములవాడ, ప్రభాతవార్త :** ప్రేమించి పెళ్లి చేసుకున్న తొమ్మిదేళ్ల తర్వాత డబ్బుల కోసం వేధిస్తున్న భర్త తన భార్యను నాలుగు రోజుల క్రితం పుట్టింట్లో వదిలి వెళ్లగా, రెండు రోజుల క్రితం ఇంటి నుండి వెళ్లిన భార్య బోయినపలిల మండలం కొదురుపాక మిడ్ మానేరులో దూకి తన ముగ్గురు పిల్లలతో కలిసి ఆత్మహత్య చేసుకుంది.

## గర్భస్థ లింగ నిర్ధారణ చట్ట వ్యతిరేకం

**డిఎంఅండ్‌హెచ్ఓ డాక్టర్ ప్రమోద్‌కుమార్**



2 లో..

**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** గర్భస్థ లింగ నిర్ధారణ చట్ట వ్యతిరేకమని, ఇందుకు పాల్పడే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ కె.ప్రమోద్ కుమార్ అన్నారు.



# కట్టుదాటుతున్న బిఆర్ఎస్ సర్పంచులు, ఎంపిటిసిలు

### - ఆదివారమే రెండోవ దఫా సమావేశం




**జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:** ఇంట గెలిచి.. రచ్చ గెలవాలనేది పెద్దలు చెప్పే మాట.. అధికార బిఆర్ఎస్ పార్టీకి చెందిన హుజురాబాద్ నియోజకవర్గంలోని సర్పంచులు, ఎంపిటిసిలు, పలు హోదాలలో రాజకీయంగా పదవులు నిర్వహిస్తున్న బిఆర్ఎస్ పార్టీ నేతలు హుజురాబాద్ నియోజకవర్గంలో గత కొంత కాలంగా అసంతృప్తితో కాలం వెల్లబుచ్చుతున్నారు. గ్రామాలలో ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చుకునేందుకు సర్కార్ భరోసా మీద 50లక్షల రూపాయల నుండి 2కోట్ల రూపాయల వరకు గ్రామాలలో మౌళిక సదుపాయాల కోసం అప్పులు చేసి పనులు పూర్తి చేసిన ప్రజాప్రతినిధులు ఆ అప్పులకు మిత్తి కట్టలేక ప్రభుత్వం నుండి నిధులు మంజూరుకాక, కనీసం అధికార పార్టీలో గౌరవం దక్కక సతమతమవుతున్న సర్పంచులు, ఎంపిటిసిలు జమ్మికుంట, హుజురాబాద్, కమాలాపూర్, ఇల్లందకుంట, వీణవంక మండలాల పరిధిలో ఇప్పటికే గత నాలుగు రోజుల క్రితం కాల్వశ్రీరాంపూర్ మానేరు పరివాహక ప్రాంతంలో రెండు మండలాలకు చెందిన సర్పంచులు 15 మందికి పైగా రహస్య సమావేశం ఏర్పాటు చేసుకుని నియోజకవర్గంలో రాజకీయ పరిణామాలపై నిశితంగా విశ్లేషణ చేసినట్లు తెలిసింది. రేపు రానున్న నాలుగు రోజుల్లో ఐదు మండలాల పరిధిలో అసంతృప్తితో రగిలిపోతున్న సర్పంచులు, ఎంపిటిసిలు ఒక రహస్య ప్రదేశంలో సమావేశం ఏర్పాటు చేసుకుని రానున్న అసెంబ్లీ సాధారణ ఎన్నికలలో అధికార పార్టీ మూడున్నర సంవత్సరాలుగా అవమానాలకు గురి చేసిందని వారు వాపోయినట్లు తెలిసింది. అవమానాలు అక్కర్లదు.. గ్రామాల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకుని అధికార బిఆర్ఎస్ పార్టీకి ఇక మనము చేసింది చాలు.. మనతోవ మనం చూసుకుందాం.. మన ఎంట వచ్చిన వారికి మన బాగోగులు చూసైవారికి మన సేవలు, మన గ్రామాల సేవలు మద్దతు అందిస్తామని ఆలోచనలు చేసినట్లు తెలుస్తుంది. 2021 ఆక్టోబర్ ఉప ఎన్నిల తర్వాత హుజురాబాద్ నియోజకవర్గంలో సర్పంచులను, ఎంపిటిసిలను పైస్థాయి అధికార పార్టీ నేతలు ఎవరు కన్నెతి చూసిన పాపాన పోలేదని, అధికార పార్టీ పక్షాన ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ పాడి కౌశిక్‌రెడ్డిని ఈయనే మీ ఎమ్మెల్యే అభ్యర్థి అంటూ సభకు పరిచయం చేసిన ఐటిశాఖ మంత్రి కల్వకుంట్ల తారకరామారావు చెప్పిన నాటి నుండి హుజురాబాద్ నియోజకవర్గంలో అధికార బిఆర్ఎస్ పార్టీకి అనేక విధాలుగా పలు అంశాలలో వివాదస్పదంగా మారిన ప్రెస్‌మీట్లు, నడవడి, తీరు అధికార పార్టీకి నష్టమే వాటిల్లింది తప్ప ఎలాంటి పార్టీ ఇమేజ్ పెరగలేదని సర్పంచులు వాపోయినట్లు తెలిసింది. పాడి కౌశిక్‌రెడ్డి నియోజకవర్గంలో ఆయనకు అత్యంత దగ్గరగా ఉండే నలుగురు, ఐదుగురు సర్పంచులు, ముగ్గురు ఎంపిటిసిలు, రెండు మున్సిపాలిటీలలో ఇద్దరు, ముగ్గురు కౌన్సిలర్లు తప్ప ఏ ఒక్క సర్పంచ్‌ని, ఏ ఒక్క ఎంపిటిసిని, ఏ ఒక్క బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షున్ని కౌశిక్‌రెడ్డి ఖాతరు చేసిన దాకాలాలు ఈరోజు వరకు లేవని వారు రహస్య సమావేశంలో వాపోయినట్లు తెలిసింది. ఇప్పటికే రెండు పర్యాయాలు బిఆర్ఎస్ రాష్ట్ర అధిష్టానం కౌశిక్‌రెడ్డి నడవడికపై పలుమార్లు మందలించినప్పటికి ఆయనలో ఎలాంటి మార్పు రాలేకపోవడంతో గులాబి బాస్ హుజురాబాద్‌లో ఈటల రాజేందర్‌ను ఎదుర్కొవడానికి బాహుబలి-3ని అన్వేషిస్తున్నట్లు బిఆర్ఎస్ వర్గాలు బాహటంగా చెప్పుకుంటున్నారు. ఈ పరిణామాలు ఇలాగే కొనసాగితే మరో మూడు, నాలుగు నెలలో ఎన్నికలు రానున్న దృష్ట్యా గ్రామాలకు మేలు జరిగే రాజకీయ పార్టీ వైపు ఆ పార్టీకి సమర్ధుడైన నేతను చూసి ముకుమ్మడిగా బిఆర్ఎస్ పార్టీ గీతను దాటి బయటకు వెళ్లడానికి శరవేగంగా గ్రామాగ్రామాన పావులు కదుపుతున్నారు. కాంగ్రెస్‌వైపుకు పోతారా..? భారతీయ జనతా పార్టీవైపు వెళ్తారా అని పుకార్లు షికార్లు చేస్తున్నాయి. నియోజకవర్గంలో నెలకొన్న రాజకీయ పరిస్థితులను దృష్టిలో పెట్టుకుని రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు బోయినపల్లి వినోద్‌కుమార్, విప్ పాడి కౌశిక్‌రెడ్డి, ఈ నియోజకవర్గం నుండి క్యాబినెట్ హోదా పదవులు పొందిన గెల్లు శ్రీనివాస్‌యాదవ్, బండ శ్రీనివాస్, వకూళభరణం కృష్ణమోహన్‌రావు, పిట్టల రవీందర్, కరీంనగర్ జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ కనుమల్ల విజయలు మండలాల వారిగా హుజురాబాద్ నియోజకవర్గంలో తిష్టవేసి పార్టీలో అంతర్గతంగా ఉన్న లుకలుకలను సరిచేసుకోకపోతే ఈ రాష్ట్రంలో 119 స్థానాలలో ఓడిపోయే మొదటి స్థానం హుజురాబాదే అవుతుందని ఈ ప్రాంత ప్రజలు, రాజకీయ పరిశీలకులు వాపోతున్నారు.

# మిడ్ మానేరులో దూకి ముగ్గురు పిల్లలతో సహ తల్లి ఆత్మహత్య

మొదటి పేజి తురువాయి..




వేములవాడ మండలం రుద్రవరం గ్రామానికి చెందిన రజిత, కరీంనగర్‌కు చెందిన ఆలీని ప్రేమించి పెళ్లిచేసుకోగా వారికి ముగ్గురు పిల్లలు. గత రెండు సంవత్సరాలుగా రజితను పుట్టింటి నుండి డబ్బులు తేవాలని ఆలీ వేధించడం, రెండుసార్లు పోలీసు స్టేషన్‌లో కౌన్సిలింగ్ కూడా జరిగింది. నాలుగు రోజుల క్రితం రజితను ఆలీ పుట్టింట్లో దించి డబ్బులు తెస్తేనే తన వద్దకు రావాలని వెళ్లిపోయాడని మృతురాలి బంధువులు తెలిపారు. రెండు రోజుల క్రితం ఇంటినుండి వెళ్లిపోయిన రజిత తన ముగ్గురు పిల్లలతో కలిసి మిడ్ మానేరులో దూకి ఆత్మహత్యకు పాల్పడింది. మృతుల్లో తల్లి రజిత, ఉస్మాన్ అహ్మద్, అయ్యన్, అశ్రజాబిన్ ఉన్నారు. సంఘటన స్థలాన్ని వేములవాడ టౌన్ సిఐ వెంకటేష్, బోయినపల్లి ఎస్ఐ ఆధ్వర్యంలో పోలీసులు మృతదేహాలను మిడ్ మానేరు నుండి వెలికితీసి ఏరియా ఆసుపత్రికి తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# జిల్లా గణాంక దర్శిని పుస్తకాన్ని ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్

మొదటి పేజి తురువాయి..

**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** జిల్లా గణాంక దర్శిని (డిస్ట్రిక్ట్ హ్యాండ్ ఆఫ్ స్టాటిస్టిక్స్ 2022) పుస్తకాన్ని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్.సంగీత సత్యనారాయణ శుక్రవారం తన క్యాంప్ కార్యాలయంలో ఆవిష్కరించారు. ప్రొఫెసర్ పిసి మహలనబీస్ జయంతి సందర్భంగా జూన్ 29న భారత ప్రభుత్వం జాతీయ గణాంకాల దినోత్సవం జరుపుకుంటుందని, సామాజిక, ఆర్థిక, ప్రణాళిక విధాన రూపకల్పనలో గణాంకాల పాత్ర గురించి యువతలో అవగాహన కల్పించడానికి ఈ రోజును జరుపుకుంటున్నామని తెలిపారు. రోజూ వారీ జీవితంలో గణాంకాల వాడకం, విధానాలను రూపొందించడంలో గణాంకాలు ఎలా సహాయ పడుతాయో అన్న విషయంలో ప్రజలను చైతన్యవంతం చేయాలని, జాతీయ గణాంకాల దినోత్సవం 2007 సంవత్సరం నుంచి జరుపుకుంటున్నామని, ఈ సందర్భంగా జిల్లా గణాంక దర్శిని పుస్తకం ఆవిష్కరించామని అన్నారు. గణాంక దర్శినిలో జనాభా, వాతావరణం, ఆరోగ్యం, కుటుంబ సంక్షేమం విద్యా, రవాణా, కమ్యూనికేషన్, బ్యాంకింగ్, ఫైనాన్స్, ఎకనామీ, సోషల్ సెక్యూరిటీకి సంబంధించిన అంశాలు వివరంగా ఉంటాయని తెలిపారు. అనంతరం ముఖ్య ప్రణాళిక అధికారి కార్యాలయంలో పిసి మహాల నబీస్ జన్మదిన వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ వి.లక్ష్మినారాయణ, ముఖ్య ప్రణాళిక అధికారి గంప రవీందర్, ఉప గణాంక అధికారులు, సిబ్బంది తదితరులున్నారు.



# వసతి గృహాల్లో ఎన్రోల్మెంట్ పై ప్రత్యేక ఫోకస్ చేయాలి

### జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి





మొదటి పేజి తురువాయి..

శుక్రవారం జిల్లా సిరిసిల్ల పట్టణంలో బిసి ప్రి మెట్రిక్ బాలికల వసతి గృహాలను జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి సందర్శించారు.అనంతరం వసతి గృహాలలో మౌళిక వసతులను తప్పనిసరిగా ఉండేల చూడాలన్నారు. అర్జెంట్ ఫెసిలిటి అవసరమైతే తన దృష్టికి తేవాలన్నారు.వెంటనే మంజూరు చేస్తామని చెప్పారు.విద్యార్థి మెను ప్రకారం అల్పాహారం భోజనం అందించాలని చెప్పారు.గిరిజన ఫోస్ట్ మెట్రిక్ వసతి గృహంలో 55 మంది విద్యార్థి నిలు ఉన్నారని హెచ్‌వో శ్యామల తెలిపారు.వసతి గృహంలో రెండు రోజులో ఆర్‌వో ఇన్స్టాలేషన్ పూర్తి చేయాలన్నారు. వర్షాకాలంలో విద్యార్థులకు దోమల బెడద లేకుండా కిటికిటలకు జాలిలు ఏర్పాటు చేయాలన్నారు.ఈ తనీఖిలు కలెక్టర్ వెంట జిల్లా బీసి అధికారి రాఘవేంద్రర్,వసతి గృహాల ప్రత్యేక అధికారులు ఉపేందర్ రావు,రఫీ తదితరులు ఉన్నారు.

## గర్భస్థ లింగ నిర్ధారణ

# చట్ట వ్యతిరేకం

మొదటి పేజి తురువాయి..

శుక్రవారం సమీకృత జిల్లా కలెక్టరేట్‌లోని జిల్లా వైద్య, ఆరోగ్య శాఖాధికారి కార్యాలయంలో డిఎంఅండ్‌హెచ్‌ఓ అధ్యక్షతన గర్భస్థ పూర్వ, గర్భస్థ లింగ నిర్ధారణ చట్టం 1994 పరిధిలో జిల్లా అడ్వైజరీ కమిటీ సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా డాక్టర్ కె.ప్రమోద్ కుమార్ మాట్లాడుతూ మన జిల్లాలో జరిగే ప్రసవాలలో 1000 మంది మగ పిల్లలకు 936 మంది ఆడ పిల్లలు జన్మిస్తున్నారని, జిల్లాలో ఆడ పిల్లలను కనేందుకు ప్రోత్సహించే విధంగా వివిధ కార్యక్రమాలను చేపట్టి అవగాహన కల్పిస్తున్నామని తెలిపారు. జిల్లా రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా కన్వీనర్ కావేటి రాజగోపాల్ మాట్లాడుతూ స్కానింగ్ సెంటర్‌ల నిర్వహకులకు లింగ నిర్ధారణ చేయకుండా ఉండేందుకు ఆ చట్టంపై అవగాహన కల్పించాలని కోరారు. సమావేశంలో తెలంగాణ వైద్య విధాన పరిషత్ ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ కె.శ్రీధర్, ప్రోగ్రాం అధికారి డాక్టర్ ఆర్.రాజమౌళి, జిల్లా ఆసుపత్రి మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ శౌరయ్య, జిల్లా సమాఖ్య ప్రతినిధి సరస్వతి, డిప్యూటీ డెమో ఎస్.వెంకటేశ్వర్లు తదితరులున్నారు.



# మద్యం డబ్బులు పంచకుండా ఎన్నికలకు సిద్ధంకావాలి

## సిరిసిల్ల గడ్డపై కాంగ్రెస్ జెండా ఎగరడం ఖాయం

## సిరిసిల్ల నియోజకవర్గ ఇంచార్జీ కెకె మహేందర్‌రెడ్డి

## నాగంపేట,దమ్మన్నపేట, జగదాంబతండాలో జెండా ఆవిష్కరణ



గంభీరావుపేట, ప్రభాతవార్త

రానున్న ఎన్నికలలో మద్యం, డబ్బులు పంచకుండా మంత్రి కెటిఆర్ సిద్దంకావాలని సిరిసిల్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ కెకె మహేందర్‌రెడ్డి సవాల్ విసిరారు. రానున్న ఎన్నికలలో సిరిసిల్ల గడ్డపై కాంగ్రెస్ పార్టీ జెండా ఎగురవేయడం ఖాయమన్నారు. మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు హమీద్ ఆధ్వర్యంలో గంబీ రావుపేట మండలం నాగంపేట, దమ్మన్నపేట, జగదాంబతండాలో ఎర్పాటు చేసిన జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో కెకె ముఖ్యఅతిధిగా పాల్గొన్నారు. ఈ సందర్బంగా మాట్లాడుతూ మద్యం డబ్బులు పంచకుండా తాను ప్రమాణం చేయడానికి సిద్దమని, ప్రజస్వామ్యబద్దంగా ప్రజల వద్దకు వెళ్లి ఓట్లు అడిగి ఎవ్వరు గెలుస్తారో చుద్దాంమన్నారు. తెలంగాణ రాష్ట్రం కోసం అహర్నిశలు పోరాటం చేసి తమ ఆస్తులు సైతం పోగొట్టుకున్న తెలంగాణ ఉధ్యమ కారులను పక్కనపెట్టి తెలంగాణ ద్రోహులను అక్కున చేర్చుకున్న ఘనత కేసీఆర్‌కే దక్కిందని ఆరో పించారు. నియోజకవర్గంలో జరుగు తున్న ఇసుక దోపిడి, భూకబ్జాలు, బతుకమ్మ చీరల పేరిట జరుగుతున్న అవినీతి తదితర అంశాలపై స్ధానిక శాసనసభ్యుడు కేటీఆర్‌పై తీవ్ర స్ధాయిలో మండిపడ్డారు. ప్రజలు తమ సమస్యలు విన్నవించడానికి వస్తే పోలీసుల పహారలో పర్యటించడం ఎంతవరకు సమంజ సమని ప్రశ్నించారు. తెలంగాణ రాష్ట్రంలో గత తొమ్మిది సంవత్సరాలలో జరుగున్న దోపిడి, దౌర్జన్యం,నియతృత్వం ప్రజాస్వామ్యాన్ని కూని చేస్తున్న వైనంపై విరుచుకుపడ్డారు. తెలంగాణ రాష్ట్ర ప్రజలు స్వయంపాలనని ఆత్మగౌరవంగా భావించి నాడు తెలంగాణ రాష్ట్రం కోసం పోరాటం చేస్తే నేడు రాష్ట్రం అవతరించిన తర్వాత తెలంగాణ రాష్ట్ర సాధనలో అశువులు బాసిన విద్యార్ధి అమరులను కేసీఆర్ ప్రభుత్వం గుర్తించక పోవడం శోచనీయమని ఎద్దేవచేశారు. కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యులు పర్శరాములు, నాయకులు లచ్చయ్య, నర్సింహులు, యాదుల్లా, ఎల్లారెడ్డి, సంజీవరెడ్డి, సంతోష్‌గౌడ్, బాల్ రాంరెడ్డి, విఠల్‌నాయక్, పంతుల్‌నాయక్, కిషన్‌గౌడ్, గంగి స్వామి, ఎగదండి మహేష్‌లతో పాటు తదితరులు పాల్గొన్నారు.

# పౌర హక్కుల దినోత్సవానికి ప్రజాదారణ కరువు

## - సమయ పాలన పాటించని అధికారులు

## - హాజరు కాని ఉన్నతాధికారులు, కింది స్థాయి అధికారులతో మమ



ముస్తాబాద్, ప్రభాతవార్త.

మండలంలోని చీకోడు గ్రామంలో శుక్రవారం నిర్వహించిన పౌర హక్కుల దినోత్స వం కార్యక్రమానికి ప్రజాదారణ కరువైంది. ప్రభుత్వం అణగారిన వర్గాల ప్రజలకు చట్టాలపై అవగాహనతోపాటు సమాజం పట్ల బాధ్యతలు, వారి హక్కులను వారికి తెలపడానికి ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహించాలని సూచించిన పౌర హక్కుల దినోత్స వం అధికారుల పని తీరుతో అబాసు పాలవుతుందని, అధికారులు సమయపాలన పాటించక పోవడం, కార్యక్రమంపై ప్రజలకు అవగాహన కల్పించకపోవడం, ఈ కార్యక్రమానికి ఉన్నతాధికారులు హాజరు కాక క్రింది స్థాయి అధికారులు కార్యక్రమానికి హాజరు కావడంతో, పట్టపగలు పన్నెండు గంటల తరువాత మొదలైన కార్యక్రమానికి ప్రజాదారణ కరువై పదమూడు మందితో కార్యక్రమాన్ని ప్రారంభించి, రిజిస్టర్‌లో బయటి వారి సంతకాలు సేకరించి కార్యక్రమాన్ని మమ అనిపించారని, అధికారుల తీరు పట్ల అంబేద్కర్ సంఘాల మండల అధ్యక్షుడు కాంపెల్లి శ్రీనివాస్ ఆగ్రహంతోపాటు ఆవేదన వ్యక్తగం చేశారు. మండలంలో ఏ గ్రామంలో కార్యక్రమం నిర్వహించినా పరిస్థితులు ఇలానే ఉన్నాయని తమ దృష్టికి వచ్చిందని, అధికారులు తీరు మార్చుకోకపోతే విషయం కలెక్టర్ దృష్టికి తీసుకెళ్తామని అన్నారు. ఈ విషయంపై కార్యక్రమానికి హాజరైన ఓ అధికారిని అడుగగా, అధికారులంతా విధి నిర్వహణలో ఉండటం వల్ల మేము హాజరయ్యామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ చెర్లపల్లి రజిత, సుధాకర్ రెడ్డి, ఆర్ఐ నమిలికొండ శ్యాం, ఎఎస్ఐ వెంకట రమణ, మండల పరిషత్ సూపరింటెండెంట్ శ్రీనివాస్, కరుణాకర్, పంచాయతీ సెక్రటరీ బాలకిషన్ తదితరులున్నారు.

# ఎమ్మెల్యే కృషి తోనే డబుల్ రోడ్డు మంజూరు

కాల్వశ్రీరాంపూర్,ప్రభాతవార్త :

పెద్దపల్లి ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి కృషి వాళ్లనే మిర్జంపేట తార్పల్లి గ్రామాల మధ్య డబుల్ రోడ్డు నిర్మాణానికి నిధులు మంజూరయ్యాయని ఎంపీపీ నూనేటి సంపత్ యదవ్,జెడ్పిటిసి వంగల తిరుపతిరెడ్డి,సర్పంచ్ పుప్పాల నాగార్జున్‌రావు అన్నారు. తారుపల్లి నుండి మీర్జంపేట వరకు రెండు కోట్ల 30 లక్షలు నిధులు మంజూరు చేసినందుకు శుక్రవారం గ్రామంలో సీఎం కేసీఆర్ ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. నిధులు మంజూరు చేసిన ప్రభుత్వానికి గ్రామస్థులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండలశాఖ అధ్యక్షుడు గొడుగు రాజకుమార్, రైతుబంధు మండల కోఆర్డినేటర్ దేవయ్య,నాయకులు కలవల కిషన్‌రెడ్డి, సిరికొండ కొమురయ్య,ఉయ్యాల ఓదెలు మూల తిరుపతిగౌడ్, సతీష్, మల్లయ్య, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# రెడ్డి సంఘం ఆధ్వర్యంలో వనభోజనాలకు ఏర్పాట్లు

ఎలిగేడు,ప్రభాతవార్త :

ఎలిగేడు మండలం లాలపల్లి గ్రామంలోని రెడ్డి సంఘం ఆధ్వర్యంలో ఆదివారం రోజున వనభోజనాలకు ఏర్పాటు చేస్తున్నట్లు లాలపల్లె రెడ్డి సంఘం అధ్యక్షుడు కొప్పెర తిరుపతిరెడ్డి తెలిపారు. ప్రతి ఒక్కరూ వనభోజనాలకు రావాలని కోరారు.

# బురహాన్‌మియాపేటలో పౌరహక్కుల దినోత్సవం

ఎలిగేడు,ప్రభాతవార్త :



ఎలిగేడు మండలం బురహాన్‌మియాపేట గ్రామంలో శుక్రవారం పౌరహక్కుల దినోత్స వం నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారుల బృంతం ఎస్సీ కాలనీలో పర్యటించి గ్రామంలో రెండు గ్లాసుల పద్ధతి కుల వివక్ష ఎవరైనా పాటిస్తున్నారని అడిగి తెలుసుకున్నారు. అందరూ కలిసి మెలిసి ఉండి గ్రామాన్ని అభివృద్ధి చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో శ్రీనివాసమూర్తి,సర్పంచి కొండయ్య,సంక్షేమ అధికారి శ్రీనివాస్,ఆర్ఐ రజిత లతో పాటు గ్రామస్థులు పాల్గొన్నారు.

# యువ గాయకుడు సాయిచంద్ మృతి తీరని లోటు

## నాస్కాబ్ ఛైర్మన్ కొండూరు రవీందర్‌రావు

## సాయిచంద్‌కు ఘననివాళి

గంభీరావుపేట, ప్రభాతవార్త:



తెలంగాణ యువ గాయకుడు రాష్ట్ర గిడ్డంగుల సంస్థ ఛైర్మన్ సాయిచంద్ గుండె పోటుతో మృతిచెందడం తీరని లోటని నాస్కాబ్ ఛైర్మన్ కొండూరు రవీందర్‌రావు అన్నారు. శుక్రవారం గంభీరావుపేట మండల కేంద్రంలోని అమరవీరుల స్థూపం ఎదుట సాయిచంద్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ పిన్న వయస్సులోనే తన గళంతో తెలంగాణ ఉధ్యమంలో అందరిని కదలించిన గొప్ప గాయకుడని అన్నారు, తెలంగాణ ప్రజలు మంచి గాయకుడిని కొల్పోయిందని విచారం వ్యక్తంచేశారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల శాఖ అధ్యక్షులు పాపగారి వెంకటస్వామిగౌడ్, సెస్ డైరెక్టర్ గౌరినేని నారాయణరావు, ఉప సర్పంచ్ నాగరాజుగౌడ్, జిల్లా కో-ఆప్షన్ సభ్యులు అహ్మద్, రాయకులు సురేందర్‌రెడ్డి, కొమిరిశెట్లి లక్ష్మన్, లింగన్నగారి దయాకర్‌రావు, కమ్మరి రాజరాం, గంద్యాడపు రాజు, పిట్ల శ్రీమతి, దేవేందర్, స్వామిలతో పాటు పలువురు నాయకులు పాల్గొన్నారు.


# ఎమ్మెల్యే కృషి తోనే డబుల్ రోడ్డు మంజూరు

కాల్వశ్రీరాంపూర్,ప్రభాతవార్త :





పెద్దపల్లి ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి కృషి వాళ్లనే మిర్జంపేట తార్పల్లి గ్రామాల మధ్య డబుల్ రోడ్డు నిర్మాణానికి నిధులు మంజూరయ్యాయని ఎంపీపీ నూనేటి సంపత్ యదవ్,జెడ్పిటిసి వంగల తిరుపతిరెడ్డి,సర్పంచ్ పుప్పాల నాగార్జున్‌రావు అన్నారు. తారుపల్లి నుండి మీర్జంపేట వరకు రెండు కోట్ల 30 లక్షలు నిధులు మంజూరు చేసినందుకు శుక్రవారం గ్రామంలో సీఎం కేసీఆర్ ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. నిధులు మంజూరు చేసిన ప్రభుత్వానికి గ్రామస్థులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండలశాఖ అధ్యక్షుడు గొడుగు రాజకుమార్,రైతుబంధు మండల కోఆర్డినేటర్ దేవయ్య,నాయకులు కలవల కిషన్‌రెడ్డి,సిరికొండ కొమురయ్య,ఉయ్యాల ఓదెలు మూల తిరుపతిగౌడ్,సతీష్,మల్లయ్య,రమేష్ తదితరులు పాల్గొన్నారు.


# ముందస్తుగా అఖిలపక్ష నాయకుల అరెస్ట్

కాల్వశ్రీరాంపూర్,ప్రభాతవార్త :



తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్ కొమురం భీమ్ అసిఫాబాద్ జిల్లా పర్యటన దృష్ట్యా పెద్దపల్లి జిల్లా కాల్వశ్రీరాంపూర్ మండల అఖిల పక్షం నాయకులను ముందస్తు అరెస్ట్ చేసి కాల్వశ్రీరాంపూర్ పోలీస్ స్టేషన్ శుక్రవారం తరలించారు. అరెస్ట్ అయిన వారిలో మాజీ జడ్పీటీసీ,ఎంపీటీసీ గుడెపు జనార్ధన్ రెడ్డి,మాజీ సర్పంచ్ మాదాసి సతీష్,ముదిరాజ్ సంఘం మండల అధ్యక్షుడు రణవేన శ్రీనివాస్,పాల రాజేశం,కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు రణవేన క్రాంతి,కాంగ్రెస్ నాయకులు పులి ఇంద్రకరణ్‌రెడ్డి,గోలి సుధాకర్,బిజెపి నాయకులు పురుషోత్తం అనిల్,సిఐటియు మండల అధ్యక్షుడు కలవేన గట్టయ్య,సిఐటియు మండల కార్యదర్శి దొడ్ల రాజబాబు,ఎస్ఎఫ్ఐ పెద్దపల్లి జిల్లా ఉపాధ్యక్షుడు రామగల్ల సురేష్,తదితరులు ఉన్నారు.

## అభ్యర్థులు సకాలంలో పరీక్షకు హాజరుకావాలి

### నేడే గ్రూప్-4 పరీక్షలు

కోరుట్ల, ప్రభాతవార్త

తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమీషన్ నిర్వహిస్తున్న గ్రూప్ -4 పరీక్షలకు హాజరయ్యే అభ్యర్థులు సకాలంలో పరీక్షకు హాజరుకావాలని కోరుట్ల ఆర్డీఓ వినోద్‌కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రూప్-4పరీక్షల కోసం కోరుట్లలో 19సెంటర్‌లు ఏర్పాటు చేశామని, ఈ సెంటర్‌లలో 5వేల 184మంది అభ్యర్థులు హాజరు కానున్నారని, పరీక్షల నిర్వాహణ కోసం అన్ని ఏర్పాట్లు చేశామన్నారు. ఉదయం 10గంటల నుండి 12.30వరకు, మధ్యాహ్నం 2.30నుండి 5గంటల వరకు నిర్వహించబడుతుందని, సెంటర్‌ల పరిధిలోని వంద మీటర్ల లోపు 144 సెక్షన్ అమలులో ఉంటుందన్నారు. పరీక్షలకు వచ్చే అభ్యర్థులు మొబైల్ ఫోన్, క్యాలుకలేటర్స్, గణిత టేబుల్స్, లాంగ్‌బుక్, పేపర్స్, టాబెల్స్, పెన్‌డ్రైవ్స్, బ్లూటూత్స్, వాచ్స్, లాంగ్‌టేబుల్స్, వాయిలెట్స్, హ్యాండ్‌బ్యాగ్స్, రైటింగ్ పాడ్స్, నోట్స్, చాట్స్, ఎలక్ట్రానిక్ పరికరాలు, షూస్‌లు వంటి వాటిని తీసుకురావద్దన్నారు.

## స్పోర్ట్స్ స్కూల్ ప్రవేశాల కొరకు మండల స్థాయి సెలక్షన్

ఎలిగేడు,ప్రభాతవార్త :

తెలంగాణ రాష్ట్ర స్పోర్ట్స్ స్కూల్ అఖిల్‌పేట మెడ్చల్ జిల్లా రీజినల్ స్పోర్ట్స్ స్కూల్ కరీంనగర్ రీజినల్ స్పోర్ట్స్ స్కూల్ ఆదిలాబాద్ పాఠశాలలో నాలుగో తరగతి,ఐదవతరగతి లో 2023,2023 విద్య సంవత్సరానికి ప్రవేశాల కొరకు మండల స్థాయిలోని జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో జూలై 3న సోమవారం రోజున సెలక్షన్ నిర్వహిస్తున్నట్లు మండల విద్యాధికారి కవిత తెలిపారు. ఈ అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని సెలక్షన్ కు హాజరయ్యే విద్యార్థులకు భోజన వసతి కల్పిస్తున్నట్లు తెలిపారు.

## నేడు చిగురుమామిడిలో విద్యుత్ సరఫరాలో అంతరాయం

చిగురుమామిడి, ప్రభాతవార్త

చిగురుమామిడి మండల కేంద్రంలో శనివారం రోజున ఉదయం 7గంటల నుండి 10గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు చిగురుమామిడి సెక్షన్ ట్రాన్స్‌కో ఏఈ ఎం ప్రకాశం శుక్రవారం రోజున ఒక ప్రకటనలో తెలిపారు. వీరు మాట్లాడుతూ సెక్షన్ పరిధిలోని విద్యుత్ తీగలకు అడ్డుగా వచ్చే చెట్ల కొమ్మలను తొలగించే క్రమంలో తమ సిబ్బంది విద్యుత్ సరఫరాను నిలిపివేస్తున్నట్లు వారు తెలిపారు. కాబట్టి ఇట్టి సమయంలో విద్యుత్ వినియోగదారులు, రైతులు, వ్యాపారస్థులు సహకరించాలని ఏఈ కోరుతున్నారు.

## విద్యుత్ చౌర్యం కేసులో జైలు శిక్షజరిమానా

కమాన్‌పూర్, ప్రభాతవార్త.

మండలంలోని నాగారం గ్రామపంచాయతీ పరిధిలోని రేపల్లె వాడకు చెందిన బూస రాజయ్య అనే వ్యక్తి తన ఇంటికి ఎలాంటి అనుమతిలేకుండా అక్రమంగా విద్యుత్ చౌర్యానికి పాల్పడగా మొదటి తప్పుగా విజిలెన్స్ అధికారులు కేసు నమోదు చేసి, 1000 రూపాయల జరిమానా విధించారు. అలాగే మరో మారు విద్యుత్ చౌర్యానికి పాల్పడుతుండగా విజిలెన్స్ అధికారులకు పట్టుబడ్డారు. దీనిపై విజిలెన్స్ అధికారులు కేసు నమోదు చేసి కోర్టుకు హాజరు పరచగా, సదరు నిందితుడు కోర్టులో నేరం ఒప్పుకోవడంతో పిఆర్ఎల్, డిస్ట్రిక్ సెషన్స్ జడ్జి హేమంత్ కుమార్ 29,400 రూపాయల జరిమానా లేదా సాధారణ నెలల జైలు శిక్ష విధించినట్లు సంబంధిత విజిలెన్స్ సిఐ కె.స్వామి, ఎస్ఐలు నిరంజన్ రెడ్డి, టి.నరేష్‌లు వెల్లడించారు.

## రూ.3 లక్షల ఎల్వోసి అందజేసిన ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :



జగ్గితాల రూరల్ మండలం అంతర్గాం గ్రామానికి చెందిన ఉరుమట్ల గంగాధర్ కూతురు అనూష కిడ్నీ సంబంధిత వ్యాధితో బాధపడుతూ కిడ్నీ మార్పిడి అవసరం కాగా స్థానిక గ్రామ నాయకులు విషయాన్ని ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ దృష్టికి తీసుకురాగా స్పందించిన ఎమ్మెల్యే ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా నిమ్స్ ఆసుపత్రిలో శస్త్ర చికిత్స నిమిత్తం రూ.3 లక్షల ఎల్వోసిని అనూష కుటుంబ సభ్యులకు జగిత్యాల ఎమ్మెల్యే క్వార్టర్స్‌లో అందజేసిన జగిత్యాల శాసన సభ్యులు డా.సంజయ్‌కుమార్.ఎల్వోసి మంజూరుకు కృషి చేసిన ఎమ్మెల్యేకు అనూష కుటుంబ సభ్యులు ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ బోనగిరి నారాయణ తదితరులు ఉన్నారు.

## కోరుట్ల కోర్టు లీగల్ ఎయిడ్ కౌన్సిల్‌గా సురేష్

కోరుట్ల టౌన్, ప్రభాతవార్త



కోరుట్ల కోర్టు లీగల్ ఎయిడ్ కౌన్సిల్‌గా కొంపల్లి సురేష్‌ను నియమిస్తూ జిల్లా న్యాయసేవాధికార సంస్థ చైర్మెన్ శుక్రవారం ఉత్తర్వులు జారీ చేశారు. మూడు సంవత్సరాల పాటూ ఈ నియామయం కొనసాగుతుందని, కోరుట్ల కోర్టు పరిధిలోని కేసుల్లో ఉచితంగా న్యాయవాదిని పెట్టుకొని వాదించే స్థోమత లేని వారికి లీగల్ ఎయిడ్ ద్వారా న్యాయ సహాయం పొందవచ్చని బార్ అసోసియేషన్ అధ్యక్షుడు బద్ది నర్సయ్య, ప్రధాన కార్యదర్శి బైరి విజయ్‌లు తెలిపారు. వీరి నియామకం పట్ల పలువురికి న్యాయవాదులు హర్ష ం వ్యక్తం చేశారు.

## నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు

కోరుట్ల టౌన్, ప్రభాతవార్త



పట్టణంలోని సెప్టిక్ ట్యాంక్ క్లీన్ చేసే వాహనాల నిర్వాహకులు నిబంధనలు పాటించాలని నిబంధనలు అతిక్రమిసే చర్యలు తీసుకుంటామని మున్సిపల్ కమీషనర్ ఎండి.అయాజ్ అన్నారు. పట్టణంలోని సెట్టిక్ ట్యాంక్ క్లీన్ చేసే వాహనాలు కలిగిన ప్రతి ఒక్కరూ మున్సిపల్ కార్యాలయంలో లైసెన్స్ తీసుకోవాలన్నారు. సెప్టిక్ ట్యాంక్ క్లీన్ చేసినపుడు దాని వ్యర్థాలను తప్పనిసరిగా ఏసుకొనిగుట్టలో గల ఎఫ్ఎస్‌టీపీలో మాత్రమే వేయాలని, ఎఫ్ఎస్‌టీపీలో కాకుండా బయట ఎక్కడైనా పారవేసినట్లయితే చర్యలు తీసుకోవడంతో పాటూ రూ. 5వేల నుండి 10వేల వరకు జరిమానా విధిస్తామన్నామని హెచ్చరించారు.

## బ్రహ్మయ్య సేవలు మరువలేనివి

కోరుట్ల టౌన్, ప్రభాతవార్త



రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం సీనియర్ నాయకులు బ్రహ్మన్నగారి బ్రహ్మయ్య ఎస్టీయూ ఉమ్మడి జిల్లాకు అధ్యక్షునిగా, రాష్ట్ర బాధ్యులుగా అనేక పర్యాయాలు విశేష సేవలు అందించాడని, ఆయన సేవలు మరువలేనివని ఎస్టీయూ రాష్ట్ర నాయకులు, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు రాజోజి భూమయ్య, పాలెపు శివరామకృష్ణ, కరీంనగర్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు కట్ట రవీంద్రచారి, పిన్నింటి తిరుపతిరావులు అన్నారు. బ్రహ్మన్నగారి బ్రహ్మయ్య శుక్రవారం అనారోగ్యంతో మృతి చెందగా, ఆయన మృతి పట్ల సంతాపం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎస్టీయూ సంఘం గొప్ప నాయకున్ని, మార్గ నిర్దేశకున్ని కోల్పోయిందని, వారు చూపిన స్ఫూర్తిని భావితరం గుర్తుచుకుంటుందన్నారు. ఉపాధ్యాయ ఉద్యమ శిక్షణలో కార్యకర్తలను తయారు చేసిన ఘనత బ్రహ్మయ్యదన్నారు.

## బహుజన్ సమాజ్ పీర్ట అధికారంలోకి వస్తే నిరుపేదలకు భూములు పంచుతాం

### బహుజన్ సమాజ్ పార్టీ పెద్దపల్లి నియోజకవర్గ ఇన్చార్జి దాసరి ఉష

ఎలిగేడు,ప్రభాతవార్త :



బహుజన సమాజ్ పార్టీ అధికారంలోకి వస్తే భూమిలేని బహుజనులకు భూములను పంచుతామని బహుజన సమాజ్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి దాసరి ఉష అన్నారు. మండల కేంద్రంలో మన ఊరు మన ఉషా కార్యక్రమాన్ని హనుమాన్ దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి డాక్టర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఇంటింటికి తిరిగి ప్రజా సమస్యలను తెలుసుకున్నారు. డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ నాయకత్వంలో బహుజన సమాజ్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని బహుజన సమాజ్ పార్టీ అధికారంలోకి వచ్చాక బహుజనులకు సమస్యలు లేని పాలన అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో బహుజన్ సమాజ్ పార్టీ నాయకులు,మహిళలు గ్రామస్థులు పాల్గొన్నారు.




## బీజేపీ యువమోర్చా అధ్యక్షుడు సాయిచంద్

కోరుట్ల, ప్రభాతవార్త



భారతీయ జనతా పార్టీ యువమోర్చా పట్టణాధ్యక్షునిగా పట్టణానికి చెందిన సీని యర్ నాయకులు కలాల సాయిచంద్‌ను నియ మిస్తూ ఉత్తర్వులు జారీ చేసి నియామకపత్రాన్ని అందజేశారు. నూత నంగా ఎన్నికైన సాయిచంద్ మాట్లాడుతూ పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని, రాబోయే ఎన్నికల్లో బీజేపీ అధికారంలోకి వచ్చే విధంగా పనిచేస్తానన్నారు. తన నియ మాకానికి సహకరించిన నిజామాబాద్ పార్లమెంట్ సభ్యులు ధర్మపురి అరవింద్, జిల్లా అధ్యక్షుడు పైడిపల్లి సత్యనారాయణ, కోరుట్ల అసెంబ్లీ కన్వీనర్ చెట్లపల్లి సుఖేందర్‌గౌడ్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సురభి నవీన్, సాంబారి ప్రభాకర్, జెఎన్.సునీతవెంకట్‌లకు ధన్యవాదాలు తెలిపారు.

## సాయిచంద్‌కు ఘన నివాళులు

కోరుట్ల, ప్రభాతవార్త



తెలంగాణ రాష్ట్ర గిడ్డంగుల చైర్మెన్ సాయిచందు ఇటీవల గుండెపోటుతో మృతి చెందగా, పట్టణ దళిత సంఘాల ఆధ్వర్యంలో సంతాపం ప్రకటించి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా దళిత సంఘాల రాష్ట్ర నాయకులు బలిజ రాజరెడ్డి మాట్లాడుతూ తెలంగాణ మలిదశ ఉద్యమంలో కీలకపాత్ర పోషించి ఆత్మహత్యలకు పాల్పడుతున్న విద్యార్థులందరికీ మనోధైర్యాన్ని కల్పిస్తూ ముందుకు వెళ్లారన్నారు. దళిత ఉద్యమాల్లో దళితులందరికి తన పాటలతో దళితులందరికీ చైతన్య పరుస్తూ ముందుకు సాగిన మహనీయుడు సాయిచంద్ అన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ మోర్తాడ్ లక్ష్మీనారాయణ, నాయకులు ఉయ్యాల నర్సయ్య, శోభన్, వనతడుపుల అంజయ్య, చిట్యాల కరుణాకర్, సామల్ల వేణుగోపాల్, యాటం కృష్ణంరాజు, శనిగారపు నర్సయ్య, గంగాధర్, కొండయ్య, దళిత సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## ఘనంగా అన్నం అనీల్ జన్మదిన వేడుకలు

కోరుట్ల, ప్రభాతవార్త



బీఆర్ఎస్ పట్టణాధ్యక్షుడు, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు, గౌడ సంఘం అధ్యక్షుడు అన్నం అనీల్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని బీఆర్ఎస్, బీఆర్ఎస్ యూత్ నాయకులతో పాటూ పలు కుల, యువజన సంఘాల నాయకులు జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించి, కేక్‌కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. కోరుట్ల ఎమె ్మల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు- సరోజను అనీల్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపి, ఘనంగా సన్మానించారు. ఈ వేడుకల్లో బీఆర్ఎస్ నాయకులతో పాటూ పలువురు నాయకులు పాల్గొన్నారు.

# జగిత్యాల వార్త

## విద్యార్థులకు హాస్టల్, కమ్యూనిటీ భవనం కేటాయింపుకు వినతి



**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :**

జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్‌ను ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జగిత్యాల నియోజక వర్గ మున్నూరుకాపు ప్రజా ప్రతి నిధులు,కుల సంఘ మండల,గ్రామాల నాయ కులు శుక్రవారం కలిశారు.ఈ సందర్భంగా జిల్లా కేంద్రంలో మున్నూరు కాపు విద్యార్థుల కోసం హాస్టల్, సంఘ భవన నిర్మాణం కోసం స్థలం కేటాయించి, నిధులు మంజూరు చేయించాలని కోరుతూ వినతిపత్రం అందజేశారు. నియోజక వర్గంలో 60 వేలకు పైగా ఉన్న మున్నూరుకాపు కుటుంబాలు న్యాయని,సమావేశాల నిర్వహణ, ఇతర కార్యక్రమాలకు సంఘ భవన నిర్మాణం, విద్యార్థుల కోసం హాస్టల్ వసతి ఆవశ్యకతను వారు వివరించారు.ఎమ్మెల్యే సంజయ్‌కుమార్ సాను కూలంగా స్పందించి, మంత్రి కొప్పుల ఈశ్వర్, ఎమ్మెల్యేలు కల్వకుంట్ల విద్యాసాగర్, సుంకె రవిశంకర్, జెడ్పి చైర్మన్ దావ వసంతల దృష్టికి తీసుకెళ్లాలని చెప్పారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి,జిల్లా సీనియర్ సిటిజన్స్ పెన్షనర్ల, అధ్యక్షుడు హరి అశోక్ కుమార్, విద్యావంతుల వేదిక సాసల మల్లికార్జున్, మున్నూరు కాపు నియోజకవర్గ నాయకులు కోల శ్రీనివాస్,జంగిలి రాజిరెడ్డి, ఆకుల లక్ష్మి నారాయణ, సమిండ్ల శ్రీనివాస్, వెంకట్, సత్యం,చిట్ల రమణ, కొల్లూరి వేణు, అంజయ్య, నీలి మల్లయ్య, రమేష్, తిరుపతి, లైసెట్టి వెంకటి, కొక్కు గంగాధర్, తెలు రాజు, రమేష్, పుప్పాల కిషోర్, గంగాధర్, గంగారాం, నియోజక వర్గ, మండల,గ్రామ సంఘాల ప్రజా ప్రతి నిధులు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## వృద్ధులను వేధిస్తే చట్టపర చర్యలు

### సర్కిల్ ఇన్స్పెక్టర్ నటేష్ గౌడ్

**జగిత్యాల,ప్రభాతవార్త :**



వయోవృద్ధులను వేధించేవారిపై పోలీస్ శాఖ పరంగా చట్టపరమైన చర్యలు తీసుకుంటామని జగిత్యాల పట్టణ సర్కిల్ ఇన్స్పెక్టర్ నటేష్ గౌడ్ అన్నారు.శుక్రవారం జిల్లా సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ ప్రతినిధులు సర్కిల్ ఇన్స్పెక్టర్‌ను కలిసారు.టౌన్ సర్కిల్ ఇన్స్పెక్టర్‌గా బాధ్యతలు తీసుకున్న సందర్భంగా శుభాకాంక్షలు తెలిపి సత్కరించారు.సీనియర్ సిటిజన్స్ జిల్లా అధ్యక్షుడు హరి అశోక్‌కుమార్ వయోధికుల సమస్యలను సర్కిల్ ఇన్స్పెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు.ఈ సందర్భంగా సర్కిల్ ఇన్స్పెక్టర్ మాట్లాడుతూ సీనియర్ సిటిజన్స్‌ను వేధింపులకు,దాడులకు గురిచేసే వారి గురించి తమ దృష్టికి తీసుకువస్తే వారిపై చర్యలు ఉంటాయన్నారు.సీనియర్ సిటిజన్స్ జిల్లా అధ్యక్షుడు హరి అశోక్‌కుమార్,గౌరవ సలహాదారు మాజీ మున్సిపల్ చైర్మన్ జీఆర్ దేశాయ్,జిల్లా బిఆర్ఎస్ సీనియర్ నాయకులు పుల్లూరి సత్యనారాయణ,సతీష్‌రాజ్,పడాల శ్రీనివాస్,సీనియర్ సిటిజన్స్ జిల్లా కార్యదర్శి గౌరిశెట్టి విశ్వనాథం,ఎండి యాకూబ్,మానాల కిషన్,నాగుల కిషన్‌గౌడ్,సింగం గంగాధర్,కృష్ణ,శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## ధర్మపురిలో బంద్ ప్రశాంతం

**ధర్మపురి,ప్రభాతవార్త :**

హిందూ ఐక్యవేదిక పిలుపుమేరకు ధర్మపురిలో శుక్రవారం నిర్వహించిన



బంద్ ప్రశాంతంగా ముగిసింది.బక్రీద్ పండుగ సందర్భంగా అధికారుల అనుమతి లేకుండా గురువారం కొందరు పశువులను వధించడంతో పోలీసులు నలుగురిపై కేసు నమోదు చేయగా,పశువులను వధించడం పట్ల నిరసనగా హిందూ ఐక్యవేదిక పక్షాన బంద్‌కు పిలుపునిచ్చారు.బంద్ సందర్భంగా స్థానికంగా వ్యాపారస్తులు,తమ కార్యాకలాపాలను స్వచ్ఛందంగా మూసివేశారు.కిరాణా షాపులు,బట్టల షాపులు,హోటల్లు ఇతర వ్యాపార కార్యకలాపాలను మూసివేశారు.జగిత్యాల డిఎస్పీ ప్రకాష్ ఆధ్వర్యంలో స్థానిక సీఐ రమణామూర్తి సిబ్బందితో కలిసి ఎలాంటి అవాంచనీయ సంఘటన జరగకుండా బందోబస్తు కార్యక్రమం నిర్వహించారు.

## ఇంటింటికి బిజెపి కార్యక్రమం

**జగిత్యాల టౌన్,ప్రభాతవార్త :**



జగిత్యాల పట్టణంలో గణేష్‌నగర్‌లో 12 వార్డులో 'గడప గడపకు బిజెపి' కార్య క్రమం పార్టీ కార్య కర్తలతో కలిసి బిజెపి రాష్ట్రం కార్యవర్గ సభ్యు రాలు మాజీ మున్సి పల్ చైర్‌పర్సన్ డా.భోగ శ్రావణి పాల్గొని తొమ్మి దేళ్ల మోడీ పాలనలో జరిగిన దేశాభివృద్ధి గురించి ప్రజలకు వివ రించడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఎస్సీ మోర్చా అధ్యక్షులు నక్క జీవన్,మహిళా మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి సాంబారి కళావతి, మల్లీశ్వరి,కళ్యాణ్, ఎక్కలదేవి మల్లేషం, ప్రసాద్,మహిళలు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## కేంద్ర ప్రభుత్వాల పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి

### బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు డా.భోగ శ్రావణి

**జగిత్యాల టౌన్,ప్రభాతవార్త :**



కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు,మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ డా.భోగ శ్రావణి కార్యకర్తలకు పిలిపునిచ్చారు.జగిత్యాల రూరల్ మండలం మోరపల్లి గ్రామంలో మహాజన్ సంపర్క్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా జిల్లా కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో నిర్వహించిన కేంద్ర ప్రభుత్వ పథకాల లబ్దిదారుల సమ్మేళన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని ఆమె మాట్లాడారు.ఈ కార్యక్రమంలో జిల్లా కిసాన్ మోర్చా అధ్యక్షులు కోడిపల్లి గోపాల్‌రెడ్డి,బిజెపి రైతు నాయకులు పన్నాల తిరుపతిరెడ్డి,కిసాన్ మోర్చా రూరల్ మండల అధ్యక్షులు కర్ని నరసింహారెడ్డి,కిషన్ మోర్చా ప్రధాన కార్యదర్శి తుకుంట్ల రాంరెడ్డి,ఓబిసి మండల అధ్యక్షులు అబ్బారి మల్లేషం,తాటిపెల్లి ఎంపిటిసి శ్రీనివాస్,వంగల వెంకట్‌రెడ్డి,రైతు నాయకులు బద్దెల మల్లయ్య,బూత్ అధ్యక్షులు గడ్డం రమేష్,గంగాధర్,ఐటీ సెల్ కన్వీనర్ అజయ్,దుమల దేవయ్య,పినిశెట్టి సదానందం,గాజుల శ్రీనివాస్,మనీ,సాయి,రైతు గ్రామ నాయకులు పాల్గొన్నారు.

## అఖిలపక్ష నాయకులను ముందస్తు అరెస్టు చేసిన పోత్కపల్లి పోలీసులు

**ఓదెల, ప్రభాత వార్త:**




ఓదెల మండలంలోని అఖిలపక్ష నాయకులను ముందస్తుగా పోత్కపల్లి పోలీసులు అరెస్టు చేశారు. వారు మాట్లాడుతూ.... సిఎం కేసీఆర్ ఆసిఫాబాద్ జిల్లా పర్యటన సందర్భంగా ప్రతిపక్షాల నాయకులను అరెస్టులు చేయడం సిగ్గుచేటని అన్నారు. సిఎం కేసీఆర్ మీరు ప్రజారంజక పరిపాలన చేస్తే ప్రతిపక్షాల అరెస్టులు ఎందుకు.... మీ చేతగాని పరిపాలన అబద్ధాలతో అన్ని వర్గాలను మోసం చేసిన మీకు రాబోయే ఎన్నికల్లో తగిన గుణపాఠం చెప్పడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారని, రాబోయే ఎన్నికల్లో కారును తుక్కుతుక్కుగా ఓడిస్తారని అన్నారు. ఈ సమావేశంలో అఖిలపక్ష నాయకులు మూల ప్రేమ్ సాగర్ రెడ్డి, శనిగరపు రమేష్, ఎంపిటిసి రామిడి రవీందర్ రెడ్డి, పుల్లూరి పృధ్వీరాజ్, అంబాల కొమురయ్య, గొడుగు బిక్షపతి, కట్కూరి సమ్మిరెడ్డి, రాజు, గడ్డం ఓదెలు తదితరులు పాల్గొన్నారు.

## డ్రం సీడర్ వినియోగం పట్ల రైతులకు అవగాహన

**ధర్మపురి,ప్రభాతవార్త :**



స్థానిక వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం ధర్మపురి మండలం దమ్మన్నపేట గ్రామంలో రైతులకు వరిసాగు చేయడంలో డ్రమ్స్ సీడర్ వినియోగంపై అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా ఏఈవో మౌనిక రైతులకు వివరిస్తూ డ్రం సీడర్ వినియోగించడంతో కూలీల ఖర్చుతో పాటు విత్తనాల వినియోగం సైతం ఆదా అవుతుందని సూచించారు.నాటు వేసిన వారితో పోల్చుకుంటే డ్రం సీడర్ ఉపయోగించి సాగు చేసింది ముందుగానే కోతకు వస్తుందని పేర్కొన్నారు.ధర్మపురి మండల పరిధిలో నాలుగు డ్రమ్స్ సీడర్స్ అందుబాటులో ఉన్నాయని,కావలసిన రైతులు అద్దె చెల్లించి వాటిని వినియోగించుకునే అవకాశం ఉంటుందని తెలిపారు.

## నిరాహార దీక్షను విజయవంతం చేయండి

### ఆర్యవైశ్య ప్రముఖులు మహంకాళి రాజన్న పిలుపు

**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :**

ఆర్య వైశ్య హక్కుల సాధన కోసం తలపెట్టిన నిరాహార దీక్ష కార్యక్ర మంను జిల్లాలోనూ ఆర్యవైశ్య సోద రులు విజయ వంతం చేయాలని జిల్లా ఆర్య వైశ్య ప్రము ఖులు మహంకాళి రాజన్న పిలుపు నిచ్చారు. జగిత్యాల జిల్లా కేంద్రంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ అన్ని వర్గాల ప్రజలకు అండగా నిలుస్తున్న ప్రభుత్వం ఆర్యవైశ్యులను విస్మరించడం తమ సమాజాన్ని ఆవేదనకు గురి చేస్తుందన్నారు.ప్రభుత్వం గతంలో ఇచ్చిన హామీ మేరకు వైశ్య కార్పొరేషన్ ఏర్పాటు,వైశ్యులకు రూ.1 లక్ష సబ్సిడీ రుణం అందించి ఆర్యవైశ్య సమాజానికి అండగా నిలవాలని విజ్ఞప్తి చేశారు.జులై 2న స్థానిక తహశీల్దార్ చౌరస్తా ఆర్డీవో కార్యాలయ ఎదుట మన హక్కుల కోసం తలపెట్టిన నిరాహార దీక్షకు యావత్ జిల్లా ఆర్యవైశ్య సమాజం కదిలివచ్చి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.ఆయన వెంట పలువురు ఆర్యవైశ్య కులబంధవులు పాల్గొన్నారు.

## పౌరులందరు సమానులే అంటరానితనం ఉండరాదు

**పెగడపల్లి , ప్రభాతవార్త:**

పౌరులందరు సమానులే అంటరానితనం ఉండరాదని నయాబ్ తహసీల్దార్ శ్రీనివాస్ అన్నారు. మండల కేంద్రంలో అధికారులు శుక్రవారం పౌరహక్కుల దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా నయాబ్ తహసీల్దార్ మాట్లాడుతూ కుల మత బేధాలు, అంటరానితనం ఉండరాదని, కుల మతాలకతీతంగా తారతమ్య బేధాలు లేకుండా పండుగలు నిర్వహించుకోవాలన్నారు. అందరు సమానులే అని వివరించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మేరుగు శ్రీనివాస్, ఆర్ఐ అనీల్, నాయకులు బొమ్మెన స్వామి, వార్డు సభ్యులు, అంబేద్కర్ సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

మెటుపల్లి వార్త

# నాణ్యమైన విత్తనాలు అందించడంలో సర్కార్ నిర్లక్ష్యం

**-మాజీ ఎమ్మెల్యే, ఏఐసిసి మాజీ మెంబర్ కొమొరెడ్డి జ్యోతక్క**

మెట్‌పల్లి అర్బన్ - ప్రభాతవార్త :

రైతులకు నాణ్యమైన విత్తనాలు అందించడంలో సర్కార్ నిర్లక్ష్యం వహిస్తుందని మాజీ ఎమ్మెల్యే, ఏఐసిసి మాజీ మెంబర్ కొమొరెడ్డి జ్యోతక్క తెలిపారు. శుక్రవారం పట్టణంలోని స్థానిక విలేకరులతో ఆమె మాట్లాడుతూ ప్రస్తుత ఖరీఫ్ సీజన్‌లో ఇప్పటికే నెలరోజుల పంటకాలం ఆలస్యమైందని మదనపడుతున్న రైతన్నలకు మరో దిక్కు విత్తన వ్యాపారుల తీరు ఆందోళన కల్గించిందని ఆందోళన వ్యక్తం చేశారు. ఇదే అదునుగా నాణ్యతలేని విత్తనాలను సైతం అధిక ధరలకు విక్రయిస్తూ సోమ్ము చేసుకుంటున్నారాని మార్కెట్‌లో విత్తన వ్యాపారుల తీరుపై ప్రశ్నించే వారే కరువయ్యారాని మండిపడ్డారు. తాము స్వతహాగా రైతు కుటుంబాల నుంచే వచ్చిన వారమని, ప్రభుత్వం అను సరిస్తున్న రైతు వ్యతిరేక విధా నాలతో నష్టపోయిన రైతుల గోసను తాము స్వయంగా చవిచూ శామని తెలిపారు. ప్రకృతి వైపరీత్యాలు, చీడపీడలు భారీ వర్షాలు, తెగుళ్ళతో రైతులు తీవ్రంగా నష్టపోయి ఆర్థికంగా చితికి పోయారాని ఈ సీజన్‌లో ఇక్కడ వరి, మొక్కజొన్న ఇతరత్రా ఆరుతడి పంటలు పెద్ద మొత్తంలో సాగవుతాయని,



ఇదే సమయంలో రైతులకు నాణ్యమైన బ్రాండెడ్ విత్తనాలు అందించడంలో సర్కార్ నిర్లక్ష్యం వహిస్తుండడం, సంబంధి తాధికారుల పర్యవేక్షణ కొరవడంతో ప్రైవేట్ విత్తన వ్యాపారుల ఇష్టరాజ్యాంగ మార్కెట్‌లో నకిలి విత్తనాలకు తెరలేపు తున్నారాని ధ్వజ మెత్తారు. వ్యాపారుల నాణ్యత లేని విత్త నాలను ఆదిక ధరలకు విక్రయించి సోమ్ము చేసుకోవడం, బ్రాండెడ్ విత్తనాలు మార్కెట్‌లో కనిపించ కపోవడం రైతులను ఆందోళనకు గురి చేస్తుందని, ప్రభుత్వానికి ఇప్పటికైనా రైతులపై చిత్తశుద్ధి ఉంటే మార్కెట్‌లో నకిలి విత్తనాలను ఆరికట్టేలా పోలీసుల ద్వారా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# కుల సంఘాల అభివృద్ధికి పాటుపడతా

**-ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు**

ఇబ్రహీంపట్నం - ప్రభాతవార్త :

కుల సంఘాల అభివృద్ధికి పాటుపడతానని ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు తెలిపారు. ఇబ్రహీం పట్నం మండల కేంద్రంతో పాటు మండలంలోని వివిధ గ్రామాల కుల సంఘాల భవనాలు, మజిద్ కమిటి భవన నిర్మాణాలకు సిడిపి నిధులు రూ.50లక్షల నిధులు మంజూరు కాగా ఇబ్రహీంపట్నం మండల పరిషత్ కార్యాలయంలో శుక్రవారం ఆయా కుల సంఘాల భవనాలు, మజీద్ కమిటి భవన నిర్మాణాలకు మంజూరైన ప్రోసిడింగ్ కాపీలను ఎమ్మెల్యే విద్యాసాగర్‌రావు శుక్రవారం అందజేశారు. ఈ మేరకు ఎమ్మెల్యే మాట్లా డుతూ అన్ని కుల సంఘాల అభి వృద్ధికి మరింత కృషి చేస్తానని తెలి పారు. అనంతరం ఇబ్రహీం పట్నం, వర్షకొండ గ్రామాల మధ్య నున్న రెండు లో లెవల్ వంతెనల నుంచి హై లెవల్ వంతెన నిర్మాణాలకు అలాగే కోమటికొండాపూర్, ఫకీర్ కొండాపూర్ గ్రామాలలో ఉన్న వంతెనలు, హై లెవల్ వంతెనల నిర్మాణాలకు ఎమ్మెల్యే భూమి పూజ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి జాజాల భీమేశ్వరి జగన్‌రావు, జడ్పిటిసి కంతం భారతి రమేష్, వైస్ ఎంపిపి నోముల లక్ష్మారెడ్డి, మండల



సర్పంచ్ ఫోరం అధ్యక్షురాలు నేమూరి లత సత్య నారా యణ, ఎంపిటిసి తిమ్మని రాములు, మండల కో ఆప్షన్ సభ్యుడు చిన్నారెడ్డి, ఎంపిడిఒ కటుకం ప్రభు, పిఆర్ఏఈ నడ్డునూరి అరుణ, ఆయా గ్రామాల సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, తదితరులు పాల్గొన్నారు.

## ట్రాన్స్‌ఫార్మర్ రిపేరింగ్ షెడ్‌లో కాపర్‌వైర్ చోరీ

మెట్‌పల్లి అర్బన్ - ప్రభాతవార్త :



మెట్‌పల్లి పట్టణంలోని విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ రిపేరింగ్ షెడ్‌లో బుధవారం అర్ధరాత్రి గుర్తు తెలియని వ్యక్తులు షెడ్డు వెనుక గల కిటికి ఊచలు కోసి లోపలికి చొరబడి 600 కిలోల కాపర్ వైరును దొంగలించారు. కాగా దొంగలించిన కాపర్ వైరు విలువ సుమారు రూ.1లక్ష 80వేలుగా గుర్తించారు. ఇట్టి చోరిపై స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. వివరాలు తెలుసుకోనుటకు జగిత్యాల ఎస్ఈ సత్యనారాయణ సంఘటన స్థలాన్ని సందర్శించారు. మెట్‌పల్లి డివిజన్ పరిధిలో ఈ ఆర్ధిక సంవత్సరంలో ఇప్పటికి మొత్తం 18 ట్రాన్స్‌ఫార్మర్‌లు చోరికి గురయ్యాయని సంస్థకు సుమారు నాలుగు లక్షల నష్టం జరిగినట్లు తెలిపారు. ఈ వియంలో మెట్‌పల్లి, కోరుట్ల సిఐ లక్ష్మినారాయణ, ప్రవీన్‌కుమార్‌లతో ఎస్ఈ సమావేశమై చరి ంచారు. రైతులు ముమ్మరంగా వ్యవసాయ పనుల్లో నిమగ్నమైన తరుణంలో ట్రాన్స్‌ఫార్మర్ చోరి జరిగితే పంటలు దెబ్బతింటాయని, రైతులు కూడా విద్యుత్ సిబబందికి అనుమానితుల సమాచారం అందించి సహకరించాలని సూచించారు. ఈ మేరకు సిఐలు మాట్లాడుతూ దర్యాప్తు వేగవంతం చేశామని, అనుమానితుల జాబితా పరిశీలిస్తున్నామని నిందితులను త్వరలోనే పట్టుకుని శిక్ష విధింపజేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మెట్‌పల్లి ఏడిఈ మనోహర్, ఏడీఈ అనిల్‌కుమార్, ఏఈలు ప్రదీప్, రవిలు పాల్గొన్నారు.

## సాయిచంద్‌కు ఎమ్మెల్యే ఘన నివాళులు

మెట్‌పల్లి అర్బన్ - ప్రభాతవార్త :



పట్టణంలోని కొత్త బస్టాండ్ వద్ద జాతీయ రహదారిపై ఇటీవల గుండెపోటుతో మృతిచెందిన సాయిచంద్ చిత్రపటానికి కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు శుక్రవారం పూలమాల వేసి ఘన నివాళులర్పించారు. ఈమేరకు ఎమ్మెల్యే మాట్లాడుతూ సాయిచంద్ ఉద్యమ స్ఫూర్తిని స్మరించుకున్నారు. తెలంగాణ ఉద్యమ పోరాట సమయంలో సాయిచంద్ చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో మెట్‌పల్లి ఎంపిపి మారు సాయిరెడ్డి, ఇబ్రహీంపట్నం ఎంపిపి, బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కొండ్రికర్ల గ్రామంలో గడపగడపకు బిజెపి

మెట్‌పల్లి రూరల్ - ప్రభాతవార్త :

మండలంలోని కొండ్రికర్ల గ్రామంలో గడపగడపకు బిజెపి కార్యక్రమంను శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా కేంద్ర ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలను, అభివృద్ధి కార్యక్రమాల గురించి ఇంటింటికి తిరుగుతూ బిజెపి శ్రేణులు వివరించి గ్రామస్థులకు అవగాహన కల్పించారు. ప్రధాని మోడీ 9సం.ల కాలంలో దేశం ఎంతో అభివృద్ధి చెందిందని రాబోయే ఎన్నికల్లో బిజెపిని గెలిపించి రాష్ట్రాన్ని కూడా అభివృద్ధి పథంలో చూడాలని గ్రామస్థులకు వివరించారు.ఈ కార్యక్రమంలో శక్తి కేంద్రం ఇంచార్జి ఆకుల శ్రీనివాస్, 259 బూత్ అధ్యక్షుడు గంట రాజేశ్వర్, 260 బూత్ అధ్యక్షుడు సబ్బని ఆశోక్, వార్డు మెంబర్ జలంధర్, బిజెపి సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## చిగురుమామిడి మాల సంఘం అధ్యక్షుడిగా బొలుమల్ల రవీందర్

**అభినందించి, సన్మానించిన జడ్పీటీసీ గీకురు రవీందర్**

చిగురుమామిడి, ప్రభాతవార్త



చిగురుమామిడి గ్రామ మాల కుల సంఘం నూతన అధ్యక్షుడిగా శుక్రవారం రోజున జరిగిన ఎన్నికల్లో బొలుమల్ల రవీందర్ ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా జడ్పీటీసీ గీకురు రవీందర్ నూతన అధ్యక్షుడిని శాలువాతో సన్మానించి అభినందించారు. వారు మాట్లాడుతూ కుల సంఘాల నాయకులు కులాల సమిష్టి ప్రయోజనాల కోసం పాటుపడాలని, తమ అస్థిత్వాన్ని కాపాడుకోవాలని, తెలంగాణ రాష్ట్ర ఏర్పాటులో సబ్బండ కులాలు, సకల జనుల పాత్ర అమోఘమైందని అన్నారు. మండలంలోని వివిధ గ్రామాల్లోని కులాలకు కుల సంఘ భవనాల నిర్మాణం కొరకు ఎమ్మెల్యే ఒడితెల సతీష్‌కుమార్ కృషి చేస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో పోటు మల్లారెడ్డి, కొప్పుల ప్రసాద్, బీస కనుకయ్య, రాకం అనిల్, మ్యాదరి పోచయ్య, బొలుమల్ల జానయ్య, రాగుల ధర్మేంధర్, బొలుమల్ల రాజయ్య, మాశం సదికుమార్, పాశం శ్రీనివాస్ పాల్గొన్నారు.

## బిజెపితోనే అభివృద్ధి సాధ్యం

ఇబ్రహీంపట్నం - ప్రభాతవార్త :



బిజెపితోనే అభివృద్ధి సాధ్యమని బిజెపి మండల అధ్యక్షుడు బట్టు జకరయ్య తెలిపారు. మండలంలోని తిమ్మాపూర్ గ్రామంలో గడపగడపకు బిజెపి కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు. ఈ మేరకు మండలాధ్యక్షుడు జకరయ్య మాట్లాడుతూ ప్రధాని మోడీ తొమ్మిది సంవత్సరాల సుపరిపాలన సందర్భంగా మహాజన్ సంపర్క అబియాన్ కార్యక్రమంలో భాగంగా భారతీయ జనతా పార్టీ నరే ంద్ర మోడీ ప్రభుత్వం చేస్తున్నటువంటి సంక్షేమ కార్యక్రమాలు, పథకాల గురించి ప్రజల్లోకి తీసుకెళ్ళి వారికి వివరిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ఎస్సి మోర్చా ప్రధాన కార్యదర్శి బత్తుల శ్రీనివాస్, మండల ప్రధాన కార్యదర్శి వై.బాలు, మండల ఉపాధ్యక్షుడు ఉడుత రాజు, పుప్పాల నాగేష్, మండల ఒబిసి మోర్చా అధ్యక్షుడు మాలెపు శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి ఇల్లెందుల తిరుమలచారి, తదితరులు పాల్గొన్నారు.

## విజయ రమణారావును గృహనిర్భంధం చేసిన పోలీసులు

ఎలిగేడు,ప్రభాతవార్త :

రాష్ట్ర ముఖ్యమంత్రి కే.చంద్రశేఖరరావు ఆసిఫాబాద్ పర్యటన సందర్భంగా శుక్రవారం పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే చింతకుంట విజయరమణారావును శివపల్లిలోని తన స్వగృహంలో జూలపల్లి ఎస్సై వెంకటకృష్ణ,హౌస్ ఆరెస్టు చేశారు. ఈ సందర్భంగా విజయరమణ మాట్లాడుతూ కొట్లాడి సాధించుకున్న తెలంగాణ లో ప్రజలకు న్యాయం జరగకపోగా ప్రశ్నించే గొంతులను అరెస్టు చేయడంతోనే టిఆర్ఎస్ పార్టీ భయపడుతుందని అర్థమవుతుందన్నారు.

# వడ్డీ వ్యాపారం...చిట్టీల నిర్వహణపై పోలీసుల దృష్టి

- జిల్లా వ్యాప్తంగా టాస్క్‌ఫోర్స్ పోలీసుల దాడులు
- కోట్లాది రూపాయల చెక్కులు స్వాధీనం
- వ్యాపారులను విచారిస్తున్న పోలీసులు

సిరిసిల్ల బ్యూరో, జూన్ 30, ప్రభాతవార్త ః వడ్డీ వ్యాపారం...చిట్టీల నిర్వాహకులపై పోలీసులు దాడులు చేయడం జిల్లాలో కలకలం రేపాయి. నిబంధనలకు విరుద్ధంగా వడ్డీ వ్యాపారం, చిట్టీలు నిర్వహిస్తున్న వ్యాపారుల ఇండ్లపై టాస్క్‌ఫోర్స్ పోలీసులు ప్రత్యేక బృందాలుగా ఏర్పడి దాడులు చేశారు. ఈ దాడుల్లో కోట్లాది రూపాయల చెక్కులను పలు డాక్యుమెంట్లను పోలీసులు స్వాదీనం చేసుకున్నారు. రాజన్న సిరిసిల్ల జిల్లాలోని సిరిసిల్ల, వేములవాడ పట్టణాల్లో పోలీసులు వడ్డీ వ్యాపారం చేస్తోన్న వ్యాపారులు, చిట్టీల దందా నిర్వహిస్తున్న నిర్వాహకుల ఇండ్లపై దాడులు నిర్వహించి పలువురు వ్యాపారులను అదుపులోకి తీసుకుని విచారణ చేస్తున్నారు. ఇటీవల గత కొన్ని రోజులుగా చిట్‌ఫండ్, వడ్డీ వ్యాపారులపై పలు ఫిర్యాదులు రావడంతో జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఆధ్వర్యంలో పోలీసులు రంగంలోకి దిగారు. ఒకే రోజు సిరిసిల్ల, వేములవాడ పట్టణాల్లో సిఐ, ఎస్ఐ స్థాయిల అధికారుల ఆధ్వర్యంలో ఈ దాడులు జరిగాయి. పోలీసుల దాడులతో వడ్డీ, చిట్టీలు నిర్వహిస్తున్న వ్యాపారుల్లో ఆందోళన మొదలైంది. ఎలాంటి అనుమతులు లేకుండ వడ్డీ వ్యాపారం, చిట్టీలు నడిపిస్తూ ఇబ్బందులకు గురి చేయడంతో కొంత మంది పోలీసులను ఆశ్రయించినట్లు తెలుస్తుంది. దీంతో ఎస్పీ అఖిల్ మహాజన్ నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తున్న వ్యాపారులపై ప్రత్యేక దృష్టి సారించినట్లు సమాచారం. జిల్లా ఎస్పీగా బాధ్యతలు చేపట్టిన రోజునుంచే ఎస్పీ అఖిల్ మహాజన్ అక్రమార్కులపై కొరడా జళిపిస్తున్నారు. పిడిఎస్ బియ్యం అక్రమ రవాణా, గంజాయి అమ్మకాలు తదితర వాటిపై కఠినంగా వ్యవహరిస్తున్నారు. అందులో భాగంగానే వడ్డీ, చిట్‌ఫండ్ వ్యాపారుల ఇండ్లపై ఆకస్మికంగా మెరుపు దాడులు నిర్వహించి కోట్లాది రూపాయల విలువ చేసే చెక్కులను పలు డాక్యుమెంట్లను పోలీసులు స్వాదీనం చేసుకున్నట్లు తెలిసింది. అధిక వడ్డీలకు అప్పులు ఇచ్చి బాధితులను ఇబ్బందులకు గురి చేయడం, చిట్టీల పేరుతో మోసాలు చేయడం జరుగుతున్నాయి. దీంతో వ్యాపారులను అదుపులోకి తీసుకుని పోలీసులు పూర్తి స్థాయిలో విచారణ జరుపుతున్నారు. మొత్తంమీద జిల్లా వ్యాప్తంగా వడ్డీ, చిట్టీల మాఫియాపై పోలీసుల దాడులు చేయడం మాత్రం కలకలం సృష్టిస్తున్నాయి. నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించిన వారిపై చట్టారీత్య చర్యలు తప్పవని పోలీసులు హెచ్చరిస్తున్నారు.




## ఉపాధిహామీ పథకం 2వ విడతలో భాగంగా సామాజిక తనిఖీ ప్రజావేదిక

రామగిరి-ప్రభాతవార్త



రామగిరి మండల ప్రజా పరిషత్ కార్యాలయం ఆవరణలో శుక్రవారం రోజున మహాత్మగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకం 2వ విడతలో భాగంగా సామాజిక తనిఖీ ప్రజావేదిక కార్యక్రమం నిర్వహించారు. నవంబర్ 2020 నుండి మార్చి 2023 వరకు జరిగిన ఉపాధిహామీ పథకం 2వ విడతలో భాగంగా సామాజిక తనిఖీ నివేదికలో మండలంలోని గ్రామాల వారిగా రికవరీ వివరాలను సంబధిత అధికారులకు తెలియజేశారు. ఎంపీపీ ఆరెల్లి దేవక్క కొమురయ్య అద్యక్షత వహించిన ఈ కార్యక్రమంలో ఉపాధి పిడి శ్రీధర్, అడిషనల్ డిఆర్‌డిఓ కే. సత్యనారాయణ, అంబర్స్ మ్యాన్ శరత్ కుమార్, డివిఓ కొమురయ్య, క్యూసి ఉపేందర్, ఎంపీడీఓ ఇనుముల రమేష్, నరేందర్, ఎస్ఆర్‌పి భగవత్, ఏపిఓ లక్ష్మణ్, రమేష్, సర్పంచులు, సెక్రటరీలు, సిబ్బంది పాల్గొన్నారు.

## కాంగ్రెస్ నాయకుల ముందస్తు అరెస్ట్

సుల్తానాబాద్, ప్రభాతవార్త.



తెలంగాణ ముఖ్యమంత్రి కెసిఆర్ ఆసిఫాబాద్ పర్యటనలో భాగంగా ముందస్తుగా శుక్రవారం ఉదయం కాంగ్రెస్ నాయకులను పోలీసులు అరెస్ట్ చేశారు. అనంతరం మధ్యాహ్నం విడిచిపెట్టారు. ఈ సందర్భంగా పలువురు కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ మంత్రులు, ముఖ్యమంత్రి పర్యటన సందర్భంగా అరెస్ట్ చేయడం అప్రజాస్వామికమని, పర్యటనల సందర్భంగా అరెస్టులు చేయడం ఎందుకని ప్రశ్నించారు. అరెస్టయిన వారిలో సాయిరి మహేందర్, వేగోళం అబ్బయ్య, చిలుక సతీష్, కల్వల శ్రీనివాస్, కుమార్, కిషోర్, దున్నపోతుల రాజయ్య, చింతల రాజు, పెగడ పరుశ రాములు, నోముల శ్రీనివాస్ రెడ్డి తదితరులున్నారు.

## విద్యుత్ షాక్‌తో రైతు మృతి

ముత్తారం, ప్రభాతవార్త.



ముత్తారం మండలం ఓడేడు గ్రామానికి చెందిన అల్లాడి నర్సింగ రావు (55) విద్యుత్ షాక్ గురై శుక్రవారం మృతి చెందాడు. గ్రామంలోని శివారులోని మానేరు వద్ద తన పంట పొలానికి నీరు పట్టేందుకు వ్యవసాయ విద్యుత్ మోటార్‌కు మరమ్మత్తులు చేస్తుండగా, ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్‌కు గురయ్యాడు. దీంతో అక్కడికక్కడే మృతి చెందాడు. సంఘటన స్థలానికి ట్రాన్స్‌కో ఎఇ హనుమ దాస్ చేరుకొని వివరాలు సేకరించారు. మృతదేహం వద్ద కుటుంబ సభ్యుల రోధనలు మిన్నంటాయి.

## మొక్కలు నాటండి పర్యావరణాన్ని కాపాడండి

-జీఎం లు ఆర్జీ 3,ఏపిఏ

రామగిరి-ప్రభాతవార్త




జూన్ 30 ప్రపంచ పర్యావరణ పరిరక్షణ దినోత్సవం సందర్భంగా జీఎం ఆఫీస్ పరిసరాలలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని శుక్రవారం చేపట్టారు. ఈ కార్యక్రమంలో జీఎం ఆర్జీ 3 ఎన్. సుధాకర్ రావు, జీఎం ఏపిఏ కె. వెంకటేశ్వర్లు పాల్గొని వారు మాట్లాడుతూ అభివృద్ధి పేరుతో పర్యావరణం విధ్వంసం జరుగుతుందని, దీనికి ప్రపంచంలోని జనాభా మొత్తం భాధ్యులమె అన్నారు. గ్రామాలలో సైతం అందమైన భవనాలు కడుతున్నారు కాని ఇంటి పరిసరాలలో చెట్లను పెంచడం లేదన్నారు. అందువలనే ఆరుద్ర కార్తెలో కురువాల్సిన వర్షాలు కురవట్లేదని, తొలి ఏకాదశికి చేపట్టవల్సిన పొలం పనులు మొదలవ్వట్లేదని అన్నారు. దీనికి పరిష్కారం ప్రతీ ఒక్కరు మొక్కను నాటి సంరక్షించడం మాత్రమే అని వేరే పనుల ద్వారా పర్యావరణాన్ని రక్షించలేమని కాబట్టే ప్రభుత్వం, మన కంపెనీ ఎక్కువ మొక్కలను నాటి సంరక్షిస్తుందన్నారు. దీనిని ఆదర్శంగా తీసుకోని మన ఇంటి పరిసరాలలో విరివిగా మొక్కలు నాటాలన్నారు. అనంతరం అధికారులు, కార్మికనాయకులు, ఉద్యోగులతో కలిసి మొక్కలు నాటారు.

## శాత్రాజుపల్లి గ్రామాన్ని ముత్తారం మండలంలోనే కొనసాగించాలి

- తహశీల్దార్ కార్యాలయం ముందు కాంగ్రెస్ నాయకుల ధర్నా
- తహశీల్దార్‌కు వినతి పత్రం అందజేత

ముత్తారం, ప్రభాతవార్త.



శాత్రాజుపల్లి గ్రామాన్ని ముత్తారం మండలంలోనే కొనసాగించాలని కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు చొప్పరి సదానందం, మండల అధ్యక్షుడు దొడ్డ బాలాజీ, మాజీ జడ్పిటిసి నాగినేని జగన్మోహన్ రావు డిమాండ్ చేశారు. శాత్రాజుపల్లి గ్రామాన్ని ముత్తారం మండలంలోనే యథావిధిగా కొనసాగించాలని డిమాండ్ చేస్తూ మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్‌బాబు ఆదేశాల మేరకు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో శుక్రవారం స్థానిక తహశీల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. అనంతరం తహశీల్దార్ కె. వరదాధన్‌కు వినతి పత్రాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముత్తారం మండలంలోని పారుపల్లి పంచాయతీ పరిధిలో గల శాత్రాజుపల్లి గ్రామాన్ని జయశంకర్ భూపాలపల్లి జిల్లా టేకుమట్ల మండలంలో విలీనం చేయడాన్ని వారు ఖండించారు. టేకుమట్ల మండలంలో శాత్రాజుపల్లి గ్రామాన్ని విలీనం చేస్తే గ్రామ ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదురవుతాయని అన్నారు. శాత్రాజుపల్లి గ్రామాన్ని యథావిధిగా ముత్తారం మండలంలోనే కొనసాగించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఎస్సీ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు మద్దెల రాజయ్య, నాయకులు చొప్పరి సంపత్, ఎడవేన సంపత్, ముత్తారం సర్పంచ్ తూటి రజిత రఫీ, మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు బియ్యాని శివకుమార్, మైనారిటీ మండల అధ్యక్షుడు వాజీద్ పాషా, బొల్లెని బుచ్చం రావు, సుధాటి సంపత్ రావు, మండల సోషల్ మీడియా ఇన్‌ఛార్జి కోల విజయ్, పీక శంకర్, ఆకోజు అశోక్, లక్కం ప్రభాకర్ తదితరులున్నారు.

## కొండగట్టు అంజన్నను దర్శించుకున్న ఎమ్మెల్యే

మల్యాల, ప్రభాత వార్త:

చొప్పదండి ఎమ్మెల్యే రవి శంకర్ తన పుట్టిన రోజు సందర్భంగా శుక్రవారం ప్రముఖ పుణ్యక్షేత్రం కొండగట్టు శ్రీ ఆంజనేయ స్వామి వారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయంలో శ్రీ స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ అర్చకులు ఎమ్మెల్యే రవిశంకర్ కు తీర్థ ప్రసాదాలు అందించి సత్కరించారు. ఈ కార్యక్రమంలో మల్యాల జడ్‌పిటిసి రామ్ మోహన్ రావు, ముత్యంపేట సర్పంచ్ తిరుపతి రెడ్డి, ఏఈవో బుద్ధి శ్రీనివాస్, ఆలయ ప్రధాన అర్చకులు రామకృష్ణ, ఉప ప్రధానార్చకులు చిరంజీవి, స్థానాచార్యులు కపిందర్, సూపరిండెంట్ సునీల్ తో పాటు ఆలయ ధర్మకర్తలు సురేందర్ పాల్గొన్నారు.

## బిజెపి నాయకుల ముందస్తు అరెస్ట్

గోదావరిఖని, ప్రభాతవార్త.




సిఎం కెసిఆర్ కరీంనగర్ నుంచి బయలు దేరి ఆసిఫాబాద్‌కు వెళ్తున్న సందర్భంగా శుక్రవారం రామగుండం బిజెపి నాయకులను గోదావరిఖని వన్‌టౌన్ పోలీసులు ముందస్తుగా అరెస్ట్ చేశారు. అరెస్టయిన వారిలో బిజెపి రామగుండం అసెంబ్లీ కన్వీనర్ పిడుగు క్రిష్ణ, నాయకులు జక్కుల నరహరి, బాషబోయిన వాసు, అందె రాజ్‌కుమార్, బుంగ మహేష్, చక్రవర్తి తదితరులున్నారు. ప్రతీ సారి ముఖ్యమంత్రి, మంత్రుల పర్యటనల సందర్భంగా ప్రతిపక్షాల నాయకులను అరెస్ట్ చేయడం, నిర్బంధించడం ఏమిటని, ఇది అప్రజా స్వామికమని నాయకులు అన్నారు. ప్రజలు వీట న్నింటిని గమనిస్తున్నా రని, రాబో యే రోజుల్లో ప్రజలు బిఆర్ఎస్ ప్రభుత్వానికి తగిన బుద్ధి చెబుతారని హెచ్చరించారు.

# జగిత్యాల రాజకీయ వాతావరణాన్ని చెడగొట్టవద్దు

## వ్యక్తిగత దూషణలతో రాజకీయంగా ఎదుగలేవు

## నీకు రాజకీయ భిక్ష పెట్టింది బిఆర్ఎస్సే

## నీకు ఓ నిక్ నేమ్‌తో మేము ప్రచారం చేయగలం

## భోగ శ్రావణికి హితబోధ చేసిన డా.చంద్రశేఖర్‌గౌడ్



**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** రాజకీయాల్లోకి కొత్తగా అడుగుపెట్టిన బిజెపి నాయకురాలు శ్రావణి దశాబ్దాల జగిత్యాల రాజకీయ వాతావరణాన్ని వ్యక్తిగత దూషణలతో మార్చేందుకు ప్రయత్నిస్తోందని ఈ పద్దతి మార్చుకోవాలని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ చంద్రశేఖర్ గౌడ్ హితబోధ చేశారు.శుక్రవారం నాడు జగిత్యాల ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఇటీవలె ఎమ్మెల్యే సంజయ్‌కుమార్‌పై బిజెపి నాయకురాలు భోగ శ్రావణి చేసిన ఆరోపణలపై బిఆర్ఎస్ నాయకులు కౌంటర్ ఎటాక్ చేశారు.ఈ సందర్భంగా డా.చంద్రశేఖర్ గౌడ్ మాట్లాడుతూ జగిత్యాల రాజకీయ పరిసరాలు గత ముప్పది ఏండ్లకు పైగా గౌరవప్రదంగా ఉన్నాయన్నారు.కానీ ఇటీవలి కాలంలో బిజెపి నాయకుల మూలంగా ప్రజలకు జరగాల్సిన మేలుకంటే వ్యక్తిగత ఆరోపణలతో రాజకీయ వాతావరణం కలుషితమవుతోందన్నారు.ఇందులోనూ బిజెపి నాయకురాలు భోగ శ్రావణి కేవలం డా.సంజయ్ కుమార్‌నే టార్గెట్ చేస్తూ వ్యక్తిగత విమర్శలకు దిగుతోందన్నారు.ఇది సరియైన పద్దతి కాదని ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి,రాజేశం గౌడ్,రమణ వంటి సీనియర్ నాయకులు ఏనాడు వ్యక్తిగత దూషణలకు దిగలేదని ఇప్పుడు ఇదో అలవాటుగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు.రాజకీయాల్లో అధికార పార్టీ తప్పిదాలను నిర్మాణాత్మక రీతిలో విమర్శలు చేయాలని అవికూడా సద్విమర్శలుగా ఉండాలన్నారు.నిజామాబాద్ ఎంపి అర్వింద్ తెచ్చిన దరిద్రపు వ్యక్తిగత దూషణల అలవాటు ఇప్పుడు శ్రావణి అమలు చేస్తోందని ప్రతి విషయాన్ని ప్రజలు గమనిస్తున్నారన్నారు.పులికేసి అంటూ ఆరోపిస్తున్న శ్రావణికి మేము కూడా నీకు ఓ పేరు పెట్టి ప్రజల్లోకి తీసుకెళ్లొచ్చని కానీ మేమా రూట్లో పోదలుచుకోలేదని చెప్పారు.మా పార్టీ బిసిలకు అన్యాయం చేసిందని మాట్లాడుతున్న భోగ శ్రావణికి రాజకీయ భిక్ష పెట్టింది బిఆర్ఎస్ అని మరిచిపోరాదన్నారు.వాస్తవానికి బిజెపి పార్టీ బిసిలకు చేసిందేమిటో చెప్పాలని చంద్రశేఖర్ గౌడ్ ప్రశ్నించారు.కేంద్ర మంత్రి వర్గంలో బిసి మంత్రిత్వ శాఖ ఎందుకు ఏర్పాటు చేయలేదో చెప్పాలని ప్రశ్నించారు.శ్రావణికి బిసిలపై ప్రేమ ఉంటే కేంద్ర ప్రభుత్వాన్ని బిసిల సమస్యలపై నిలదీయాలని డా.చంద్రశేఖర్‌గౌడ్ సూచించారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి,చేపడుతున్న సంక్షేమ పథకాలను కేంద్ర బిజెపి ప్రభుత్వమే పేర్లు మార్చి అమలు చేస్తోందని అన్నారు.ఇంతకు బిజిపి పాలిత రాష్ట్రాల్లో తెలంగాణ పథకాలను ఎందుకు అమలు చేయడం లేదని ప్రశ్నించారు.రాజకీయాల్లో ఇప్పుడే అడుగుపెట్టిన భోగ శ్రావణి స్థానిక రాజకీయాన్ని వ్యక్తిగత దూషణలతో కలుషితం చేయడం మానుకోవాలని డా.చంద్రశేఖర్ గౌడ్ హిత బోధ చేశారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న బిఆర్ఎస్ నాయకులు బాల ముకుందం,బిఆర్ఎస్ పట్టణ మహిళ అధ్యక్ష,కార్యదర్శులు కచ్చు లత,శ్రీమంజరి,అర్బన్ మండల సర్పంచుల ఫోరం అధ్యక్షులు గంగాధర్ ,గుల్లపేట, జాబితాపూర్, వంజరిపెల్లి, గొల్లపల్లి సర్పంచులు తిరుపతి,సతీష్,గంగారాం,ప్రకాష్‌లతో పాటు పోరుండ్ల ఎంపిటిసి తిరుపతి,ఎమ్మెల్యే సంజయ్‌కుమార్‌పై శ్రావణి చేసిన ఆరోపణలను ఖండించారు.

# కార్మికుల సంక్షేమానికి సహకరించండి

### - మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్‌బాబు



**పాలకుర్తి, ప్రభాతవార్త:** కేశోరాం కాంట్రాక్టు కార్మికుల సంక్షేమం, వారి న్యాయమైన డిమాండ్ల విషయంలో యాజమాన్యం సహకరించాలని కేశోరాం కాంట్రాక్టు కార్మిక సంఘం గౌరవ అధ్యక్షులు, మంథని శాసన సభ్యులు, ఎఐసిసి కార్యదర్శి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు కేశోరాం యాజమాన్యం అధికారులను కోరారు. కేశోరాం పర్యటనలో ఉన్న సిఈవో రాధాక్రిష్ణ, సిఎంఓ వెంకటపతి రాజ్‌ను కలిసి కార్మికుల సమస్యలపైన చర్చించారు. యూనియన్ అధ్యక్షులు సూర సమ్మయ్య ఆధ్వర్యంలో ఈ బేటీ జరిగింది. ఈ సందర్భంగా 125 మందికి బేసిక్ ఇవ్వాలని, మరో 200 మంది కార్మికులకు ప్రమోషన్స్, ఇతర డిమాండ్లను పరిష్కరించాలని కోరారు. యాజమాన్యంకు తాము మొదటినుంచి సహకరిస్తున్నామని వారు ఈ సందర్భంగా కంపెనీ ఉన్నతాధికారుల దృష్టికి తీసుకుపోయారు. శ్రీపాద రావు ఉన్నప్పటి నుంచి కేశోరాం యాజమాన్యానికి తాము కాంగ్రెస్ పార్టీ పక్షాన అన్ని విధాలుగా సహకరిస్తున్న విషయాన్ని శ్రీదర్‌బాబు వారి దృష్టికి తీసుకుపోయారు. సూర సమ్మయ్య నాయకత్వంలో కేశోరాంలో ఉన్న కాంట్రాక్టు కార్మికుల అన్ని సమస్యలను, డిమాండ్లను సాధమైనంత మేరకు పరిష్కారం అయ్యేలాచర్యలు తీసుకోవాలని శ్రీధర్‌బాబు రాధాక్రిష్ణ, వెంకటపతి రాజ్‌ను కోరారు. దీంతో కంపెనీ ఉన్నతాధికారులు సానుకూలంగా స్పందించారని యూనియన్ అధ్యక్షులు సూర సమ్మయ్య పేర్కొన్నారు. శ్రీధర్‌బాబు నాయకత్వంలో కంపెనీ ఉన్నతాధికారులను యూనియన్ నాయకులు కలవడం పట్ల కార్మికుల్లోసంతోషం వ్యక్తం అవుతుంది. తమ సమస్యల పరిష్కారానికి శ్రీధర్‌బాబు చొరవ తీసుకోవడం పట్ల కార్మికుల్లో హర్షం వ్యక్తం అవుతుంది.

**సిమెంట్ అమ్మకాలకు సహకరించండి: కంపెనీ ఉన్నతాధికారులు**

కేశోరాం సిమెంట్ అమ్మకాలకు సంబంధించి సేల్స్ పెరిగే విధంగా సహకరించాలని కంపెనీ ఉన్నతాధికారులు రాధాక్రిష్ణ, వెంకటపతి రాజు ఎమ్మెల్యే శ్రీధర్‌బాబును కోరడం జరిగిందని యూనియన్ అధ్యక్షులు సూర సమ్మయ్య పేర్కొన్నారు. అధికారుల విజ్ఞప్తి మేరకు శ్రీధర్‌బాబు తాను ఇన్‌ఛార్జిగా ఉన్న కర్ణాటక రాష్ట్రంలో కేశోరాం సిమెంట్ అమ్మకాల విషయంలో అన్ని విధాలుగా సహకరిస్తానని హామీ ఇచ్చారని సూర సమ్మయ్య తెలిపారు. కార్యక్రమంలో కేశోరాం ప్లాంట్ హెడ్ శ్రీనివాస రెడ్డి, హెచ్‌ఆర్ వైస్ ప్రెసిడెంట్ గోవింద రావు, ఐఆర్ మెనేజర్ వెంకటేశ్వర్లు, యూనియన్ ప్రధాన కార్యదర్శి కాలువ అంజయ్య యాదవ్, ఇతర నాయకులు దాడి పోచమల్లు, తలారీ శంకర్, రడపాక మల్లేష్, దేవ శ్రీనివాస్, తిప్పని శ్రీనివాస్, కలవేని కొమురయ్య, మేరుగు అశోక్ తదితరులున్నారు.

# సెస్‌ను కాపాడుకోవడం మనందరి బాధ్యత

### - సెస్ చైర్మన్ చిక్కాల రామారావు - తంగళపల్లిలో మండల సర్వసభ్య సమావేశం

**తంగళపల్లి, ప్రభాతవార్త :** సిరిసిల్ల సెస్ మనందరిదని, దానిని కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందని సిరిసిల్ల సెస్ చైర్మన్ చిక్కాల రామారావు అన్నారు. తంగళపల్లి మండల సర్వసభ్య సమావేశం ఎంపీపీ పడిగెల మానస అధ్యక్షతన శుక్రవారం జరిగింది. తొలుల ప్రముఖ గాయకుడు, రాష్ట్ర గిడ్డంగుల కార్పోరేషన్ చైర్మన్ సాయిచంద్ మృతిపట్ల రెండు నిమిషాలు మౌనం పాటించి నివాళులు అర్పించారు. ఈ సమావేశానికి హాజరైన సెస్ చైర్మన్ చిక్కాల రామారావు మాట్లాడుతూ సీఎం కేసీఆర్ పాలనలో అభివృద్ధి సంక్షేమంలో తెలంగాణ ముందంజలో ఉందన్నారు. రైతు సంక్షేమానికి సీఎం కేసీఆర్ నిరంతరం కృషిచేస్తున్నారన్నారు. వ్యవసాయంలో వరిసాగు పెరిగిందని, ప్రత్యామ్నాయ పంటలపై దృష్టిసారించాలన్నారు. సెస్ పరిధిలో బకాయిలు పెరిగాయని, వాటిని చెల్లించేలా సర్పంచులు, అధికారులు చొరవ తీసుకోవాలన్నారు. సంస్థ మనుగడ సాగించాలంటే బకాయిలు చెల్లించాల్సిన అవసరం ఉందన్నారు. సెస్ సంస్థ గొప్పదని, మన అందరిదని పేర్కొన్నారు. ప్రతి రెండు గ్రామాలకు ఒక సబ్ స్టేషన్ ఉండేలా చూస్తామని, ఇందుకు ప్రణాళికాబద్ధంగా ముందుకు పోతామన్నారు. మండలంలో ఇప్పటికే 11 సబ్ స్టేషన్‌లు ఉన్నాయని, ఇంకా గోపాల్‌రావుపల్లె, బాలమల్లుపల్లెలో సబ్ స్టేషన్‌లు ఏర్పాటు చేయబోతున్నామన్నారు. 132 కేవి సబ్ స్టేషన్ కూడా రాబోతుందని, నేరెళ్లలో ఏర్పాటు చేస్తామన్నారు. తంగళపల్లిలో సెస్ డివిజన్ కార్యాలయం ఏర్పాటు చేస్తామని, త్వరలోనే మంత్రి కేటిఆర్ చేతుల మీదుగా ప్రారంభించుకుందామన్నారు. వారంలో ఒకరోజు కార్యాలయంలోనే తాను ఉంటానని, విద్యుత్ సమస్యలు తన దృష్టికి తీసుకురావాలన్నారు. మంత్రి కేటిఆర్ దృష్టికి తీసుకెళ్లి సమస్యలు పరిష్కరించుకుందామన్నారు. ఎంపీపీ పడిగెల మానస మాట్లాడుతూ ప్రజాప్రతినిధులు లేవనెత్తిన సమస్యలు సంబంధిత అధికారులు పరిష్కరించాలని సూచించారు.అందరి సహకారంతో మంత్రి కేటిఆర్ నాయకత్వంలో మండలాన్ని ఆదర్శంగా చేసుకుందామని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా మండల పరిషత్ ఎజెండాలోని అంశాలు, బిల్లులను సమావేశంలో ఆమోద ముద్ర వేశారు. ఫించన్‌ల మంజూరు, డబుల్ బెడ్‌రూం ఇండ్ల కేటాయింపు, మైనారిటీ రుణాలపై పున: సమీక్ష చేసి, చర్యలు తీసుకుంటామని ఎంపిడివో లచ్చాలు పేర్కొన్నారు. ఈ సమావేశంలో తహసీల్దార్ సదానందం, సిరిసిల్ల సింగిల్విండో చైర్మన్ బండి దేవదాస్‌గౌడ్, ఆర్‌బిఎస్ మండల కన్వీనర్ కొమ్మెటి రాజిరెడ్డి, వైస్ ఎంపీపీ జంగిటి అంజయ్య, సర్పంచుల ఫోరం జిల్లా అధ్యక్షుడు మాట్ల మధు, మండల అధ్యక్షుడు వలకొండ వేణుగోపాలరావు, ఎంపిటిసిల ఫోరం అధ్యక్షుడు చెన్నమనేని వెంకట్రావు, అధికారులు, సర్పంచులు, ఎంపిటిసిలు ఉన్నారు.




# డబుల్ ఇంజన్ సర్కార్ అంటే ఇలా ఉంటుంది

### - వందెభారత్ రైలుబండిని లాక్కెళ్తున్న మరో రైలింజన్



**జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:** కేం ద్ర ప్రభుత్వం తమ 9సంవత్సరాల సుపరిపాలనను ప్రజలకు చాటిచెప్పేందుకు రైల్వే రంగంలో ప్రధాన నగరాల నుండి మరో ప్రధాన, సుధూర నగరాలకు అత్యంత ఆధునాతనమైన సుపర్‌ఫాస్ట్ వందెభారత్ రైలు బండ్లను భారత ప్రధానమ ంత్రి నరేంద్రమోడి తన చేతుల మీదుగా 25రైలు బండ్లను జెండా ఊపి ప్రారంభించారు. శుక్రవారం ఒక ప్రధాన నగరం నుండి బయలుదేరిన వందెభారత్ రైలుబండి సాంకేతిక లోపంతో నిలిచిపోవడంతో మరో విద్యుత్ రైలింజన్ వందెభారత్ రైలుబండిని లింక్ పెట్టుకుని పట్టాలపై పరుగులుతీస్తున్న దృశ్యాన్ని నెటిజన్లు సోషల్ మీడియాలో వైరల్ చేస్తున్నారు. కేంద్ర ప్రభుత్వంలోను, రాష్ట్ర ప్రభుత్వాలలో డబుల్ ఇంజన్ సర్కార్ అంటే ఇలా ఉంటుంది అంటూ కామెంట్స్ చేస్తున్నారు. డబుల్ ఇంజన్ సర్కార్ అంటే గ్రామీణ ప్రాంతాల వారికి ఇంత వరకు పూర్తిస్థాయిలో అర్ధం తెలియవచ్చింది కాదు. భారత ప్రధాని మోడి, భారత హోంశాఖ మంత్రి అమిత్‌షాలు ముందుకు లాక్కునిపోయే తీరును డబుల్ ఇంజన్ సర్కార్ లేదా అటు కేంద్రంలోను, ఇటు రాష్ట్రంలోను రెండు దిక్కులా ఒకే పార్టీకి చెందిన కే ంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సమన్వయంతో సాగేపోయే పరిపాలన తీరును డబుల్ ఇంజన్ సర్కార్‌గా నెటిజన్లు పిలుస్తున్నారు.

# అక్రమ వడ్డీ వ్యాపారులపై పోలీసులు కొరడా



**వేములవాడ, ప్రభాతవార్త :** అక్రమ వడ్డీ వ్యాపారులపై పోలీసులు కొరడా ఝుళిపించారు. జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఆదేశాల మేరకు జిల్లాలో పోలీసులు 12 బృందాలుగా ఏర్పడి ఏకకాలంలో దాడులు నిర్వహించారు. పట్టణంలోని పలువురు వడ్డీ వ్యాపారులు, వ్యాపారస్తుల ఇళ్లపై బృందాలుగా ఏర్పడి దాడులు చేస్తున్నారు. ఇటీవల వేములవాడ పట్టణ పోలీస్ స్టేషన్ జరిగిన ఠాణా దివస్‌లో వచ్చిన ఫిర్యాదుల మేరకు దాడులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సిరిసిల్ల, వేములవాడ పట్టణంలో వడ్డీ వ్యాపారులు, బడా వ్యాపారుల ఇళ్లలో 12 పోలీసు బృందాలతో తనిఖీలు చేసి ఇంటిని క్షుణ్ణంగా పరిశీలించి అక్రమంగా నిల్వ చేసిన డబ్బులు, డాక్యుమెంట్లను, వడ్డీలకు సంబంధించిన పత్రాలను స్వాధీనం చేసుకున్నారు. పట్టణంలోని వ్యాపారవేత్తకు సంబంధించి చిట్‌ఫండ్ ఆఫీస్‌కు తాళం వేసి ఉంటే పగలగొట్టి పరిశీలించారు. ఒకవైపు దాడులు జరుగుతుంటే వ్యాపారస్తులు పోలీసులకు దొరకకుండా తిరుగుతున్నారు.

# పెద్దమ్మ దుర్గమ్మ ఆలయంలో చోరీ

**వేములవాడటౌన్, ప్రభాతవార్త :** వేములవాడ పట్టణం చెక్కపల్లి రోడ్డులో గల పెద్దమ ్మ దుర్గమ్మ ఆలయంలో చోరీ జరిగింది. గుర్తు తెలియని వ్యక్తులు దాదాపు 50 వేల విలువైన ఆభరణాలు ఎత్తుకెళ్లినట్లు తెలిసింది. ఘటనపై ముదిరాజ్ సంఘం సభ్యులు పోలీసులకు ఫిర్యాదు చేయగా సంఘటన స్థలానికి క్లూస్‌టీం చేరుకుని విచారణ చేపట్టారు. స్థానికంగా ఉన్న సీసీ కెమెరాలు పనిచేయడం లేదని తెలిసింది.



## డాక్టర్స్, చార్టెడ్ అకౌంటెంట్స్‌లను ఘనంగా సన్మానించిన అల్ఫోర్స్ ఇ-టెక్నో స్కూల్

**కరీంనగర్ ఎడ్యుకేషన్ ప్రభాతవార్త:** ప్రతి ఒక్కరు ఆరోగ్యంగా ఉండాలని, ఆర్యోగంగా జీవించడానికై పలు నియమావళిని క్రమబద్ధంగా పాటించాలని, తద్వారా సుఖవంతమైన జీవితాన్ని గడుపవచ్చని, ఆర్థిక వనరులను సమరక్షించుకోవాలని అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి.నరేందర్‌రెడ్డి స్థానిక కొత్తపల్లిలోని అల్ఫోర్స్ ఇ-టెక్నో స్కూల్‌లో ముందస్తుగా నిర్వహించినటువంటి జాతీయ వైద్యుల దినోత్సవం, చార్టెడ్ అకౌంటెంట్స్ దినోత్సవ వేడుకలకు ముఖ్యఅతిథిగా హాజరై, మాట్లాడారు. వేడుకలలో భాగంగా విద్యార్థులందరికీ వైద్యరంగానికి విశిష్ట సేవలనందిచిన, వైద్యరంగ అభివృద్ధికై అహర్నిశలు కృషి చేసిన భారతరత్న డాక్టర్ బి.సి.రాయ్‌ని గుర్తు చేస్తూ విద్యార్థులందరు వారు తెలుపబడిన మార్గాలను అనుసరించి గొప్పగా పయనించాలని వారు చెప్పారు. వారి జయంతిని పురస్కరించుకొని శుక్రవారం జాతీయ వైద్యుల దినోత్సవం దేశవ్యాప్తంగా నిర్వహించడం జరుగుతుందని చెప్పారు. అదేవిధంగా సమాజంలోని ఆర్థిక వనరులను అన్ని రకాలుగా అన్ని సందర్భాలలో క్రమబద్ధీకరించి చార్టెడ్ అకౌంటెంట్స్ పరిక్షించి దేశ ఆర్థిక స్థూలాని పెంపొందించడంలో కీలకంగా వ్యవహరిస్తారని, వారి పాత్ర చాలా గర్వనీయమని గుర్తు చేస్తూ వారు చేసే సేవలు చాలా ఉపకరిస్తాయని వారు చెప్పారు. ఈ సందర్భంగా కరీంనగర్ వైద్య, ఆడిట్ రంగాలలో అంకిత భావంతో నాణ్యమైన సేవలందిస్తున్న వివిధ డాక్టర్లను,




సిఏలను ఆత్మీయంగా సన్మానించారు. వారు సమాజానికి ఎప్పుడు కూడా చేయూతనివ్వాలని కోరారు. సన్మాన గ్రహీతలు అల్ఫోర్స్ విద్యాసంస్థల వారు అమలుపరుస్తున్న విద్యా ప్రమాణాలు, బోధన సూత్రాలు చాలా మార్గదర్శకంగా ఉన్నాయని, విద్యార్థుల భవిష్యత్తుకు భరోస కల్పించే విధంగా ఉన్నాయని చెప్పారు. ప్రత్యేకంగా విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి.నరేందర్‌రెడ్డి కృషి ఆదర్శనీయమని హర్షం వ్యక్తం చేశారు. విద్యార్థులు ప్రదర్శించిన మై డాక్టర్ ఎస్ డాక్టర్, కరోనా హీరోస్ డాక్టర్స్, లెక్కలతో జరుగుతుంది మేలు నృత్యాలు చాలా ఆలోచింపజేసాయి. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఓదెలలో పౌర హక్కుల దినోత్సవం

**ఓదెల, ప్రభాత వార్త:** ఓదెల మండల కేంద్రంలో ఎస్‌సి కమిటి హాల్‌లో శుక్రవారం పౌర హక్కుల దినోత్సవం ప్రత్యేక రెవెన్యూ ఇన్స్పెక్టర్ రాజేందర్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్‌సి కాలనీలో సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం రాజేందర్ మాట్లాడుతూ.... గ్రామ స్థాయిలోనే సమావేశాలు నిర్వహిస్తే సమస్యలపై స్పష్టత వస్తుందని అదే విధంగా ఎస్‌సి, ఎస్‌టీలకు అందవలసిన పథకాలు సకాలంలో అందుతున్నాయో లేదా అని తెలుసుకునే అవకాశం ఉంటుందని అనంతరం సత్వర నిర్ణయాలు తీసుకునే అవకాశాలు ఉంటాయని, అంటరానితనం నిర్మూలనపై ఎస్‌సి, ఎస్‌టి లపై జరుగుతున్న ఆకృత్యాలపై అదే విధంగా బాల కార్మికుల వ్యవస్థ నిర్మూలించి బాలలను బడికి పంపే విధంగా చూడాలని బాల కార్మికులతో పనులు చేయిస్తే చట్ట ప్రకారం చర్యలు తీసుకోబడతాయని ఎస్‌సి, ఎస్‌టిల యొక్క సంక్షేమ ఫలాలు రేషన్ కార్డు, ఆసరా పెన్షన్ ఇతర ప్రభుత్వ సంక్షేమ పథకాలు ఏ విధంగా అందుతున్నాయో తెలుసుకోవడం కోసమే ఈ యొక్క కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పోలీస్



ఆఫీసర్ రాజు గౌడ్, మాజీ ఎంపిటిసి సభ్యులు బోడకుంట చిన్నస్వామి, రామడుగు వెంకటేష్, రాచర్ల రమేష్, రాచర్ల కుమార్, రాజేశంతో పాటు ఎస్‌సి కుల పెద్దలు పాల్గొన్నారు.

## ఉద్యోగ విరమణ అనంతరం సామాజిక సేవ చేయాలి

**- పంచాయితీరాజ్ సబార్డినేట్ పదవీ విరమణ వీడ్కోలు**

**- ముఖ్య అతిథులుగా పాల్గొన్న ఎంపిపి, జడ్పీటీసీ**

**చిగురుమామిడి, ప్రభాతవార్త :** పంచాయితీరాజ్ శాఖ నందు సబార్డినేట్‌గా గత 39 సంవత్సరాల నుండి సేవలందిస్తున్న ఎనగుంధల రాజమల్లు ఉద్యోగ విరమణ వీడ్కోలు సమావేశం మండల పరిషత్ సమావేశ మందిరంలో శుక్రవారం రోజున మండల ప్రజా పరిషత్ సిబ్బంది ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎంపిపి కొత్త వినీత శ్రీనివాస్‌రెడ్డి, జడ్పీటీసీ గీకురు రవీందర్‌లు పాల్గొని మాట్లాడుతూ ఉద్యోగిగా పదవీ విరమణ అనంతరం సామాజిక సేవలో పాల్గొని తోచినంత సమయాన్ని కెటాయించాలని, విధి నిర్వహణలో సబార్డినేట్‌గా రాజమల్లు అందించిన సేవలను ఈ సందర్భంగా కొనియాడారు. అనంతరం రాజమల్లు దంపతులను శాలువా, పూలమాల, జ్ఞాపికతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ సూపరింటెండెంట్ ఎండీ ఖాజా మొయినొద్దిన్, వివిధ గ్రామాల సర్పంచ్‌లు, పంచాయితీ కార్యదర్శులు,



ఎంపిటీసీలు, మండల పరిషత్ సిబ్బంది తదితరులు పాల్గొని ఉద్యోగ విరమణ పొందిన రాజమల్లును ఘనంగా సన్మానించారు.

## అనుకూలితమైన మెట్‌పల్లి మండలంలోనే గ్రామాలను కొనసాగించాలి

**- బండలింగాపూర్ వద్దు...మెట్‌పల్లి ముందు**

**- విలీనం చేయవద్దని పలు గ్రామస్థుల భారీ ర్యాలీ**

**- ఆర్డీఓ కార్యాలయంలో వినతి పత్రం అందజేత**

**మెట్‌పల్లి టౌన్ - ప్రభాతవార్త :** జగిత్యాల జిల్లాలో ఇటీవల బండలింగాపూర్ గ్రామాన్ని నూతన మండలంగా ఏర్పాటు చేయడానికి ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. అందులో ఏమైనా అభ్యంతరాలు ఉంటే ప్రభుత్వానికి విన్నవించాలని కోరింది. దీంతో ఆత్మకూర్, ఆత్మనగర్, రామలచ్చక్కపేట, జగ్గాసాగర్, పాటిమీది తండా గ్రామాల ప్రజలు మెట్‌పల్లి మండలంలోనే కొనసాగించాలని ఆయా గ్రామాల ప్రజలు ఇంటికి ఒద్దరు చొప్పున మెట్‌పల్లి పట్టణంలో సుమారు 5వేల మందితో వ్యవసాయ మార్కెట్ నుండి ఆర్డీఓ కార్యాలయం వరకు ర్యాలీగా బయల్దేరి ఆర్డీఓ కార్యాలయంలో శుక్రవారం వినతి పత్రం అందజేశారు. ఈ మేరకు ఆయా గ్రామాల ప్రజలు మాట్లాడుతూ అనుకూలితమైన మెట్‌పల్లి మండలంలోనే ఆత్మకూర్, ఆత్మనగర్, రామలచ్చక్కపేట, జగ్గాసాగర్, పాటిమీది తండా గ్రామాలను కొనసాగించాలని లేని పక్షంలో తీవ్ర పరిణామాలు ఎదుర్కొవాల్సి ఉంటుందని అన్ని వసతులతో కల్గిన మెట్‌పల్లియే మండలంగా సౌకర్యారంగా ఉంటుందని నూతన మండల కేంద్రమైన బండలింగాపూర్‌లో విలీనం చేయొద్దని పాత మండలం మెట్‌పల్లిలోనే కొనసాగించాలని డిమాండ్ చేశారు. బండలింగాపూర్ మండలం వల్ల ప్రజలకు అసౌకర్యంగా ఉంటుందని భవిష్యత్‌లో కార్యాలయాలకు వెళ్ళడం రవాణా, బస్సు సౌకర్యంకు ఇబ్బందులు పడాల్సి వస్తుందని నిత్యం అవసరాలకు మెట్‌పల్లి మండలంతో సంబంధాలు ఉంటాయని ఆదికారులు ప్రజలను ఇబ్బందుల్లో పడేయద్దన్నారు.



# కరీంనగర్ వార్త

## బూత్ స్థాయి బలోపేతంపై దృష్టి సారించాలి

**- బీజేపీ పోలింగ్ బూత్ కమిటీని తిరుగులేని శక్తిగా తీర్చిదిద్దాలి**

**- జిల్లా ప్రధాన కార్యదర్శి తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్, అసెంబ్లీ కన్వీనర్ దుబాల శ్రీనివాస్**



**కరీంనగర్ టౌన్ ప్రభాతవార్త:** మధ్యప్రదేశ్ రాష్ట్రం భూపాల్‌లో ప్రధాని మోదీ ఆధ్వర్యంలో మేరా బూత్ సబ్ సే మస్బూత్ కార్యక్రమంలో పాల్గొని కరీంనగర్ అసెంబ్లీ పర్యటనకు వచ్చిన సందర్భంగా తమిళనాడు స్వల్పకాలిక విస్తారక్ అసెంబ్లీ పరిధిలోని బీజేపీ ముఖ్యనేతలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా తమిళనాడు విస్తారక్ అసెంబ్లీ పరిధిలోని పోలింగ్ బూత్‌ల పరిస్థితిపై సమీక్ష నిర్వహించి, వివరాలు అడిగి తెలుసుకున్నారు. అసెంబ్లీ పరిధిలోని అన్ని పోలింగ్ బూత్‌ల పరిధిలో పర్యటించడం జరుగుతుందని, బూత్ కమిటీని అందుబాటులో ఉండే విధంగా చూడాలని తమిళనాడు స్వల్పకాలిక విస్తారక్ ముఖ్యనేతలకు సూచించారు. ఈ సమావేశంలో పాల్గొన్న బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్, కరీంనగర్ బీజేపీ అసెంబ్లీ కన్వీనర్ దూబాల శ్రీనివాస్ మాట్లాడుతూ.. క్షేత్రస్థాయిలో బీజేపీ పోలింగ్ బూత్‌ను మరింత పటిష్ట పరిచయడానికి జాతీయ నాయకత్వం చర్యలు చేపట్టిందన్నారు. అందులో భాగంగా లోగడ అనేక కార్యక్రమాలను నిర్వహించిందన్నారు. ప్రస్తుతం ఇతర రాష్ట్రాల స్వల్ప విస్తారకులు అన్ని పోలింగ్ బూత్ పరిధిలలో పర్యటిస్తున్నారని తెలిపారు. బీజేపీ పోలింగ్ బూత్ కమిటీ బాధ్యులు సామాజిక సేవ కార్యక్రమాల్లో ముందుండాలని ప్రధాని మోడీ సూచించడం జరిగిందని, ఆ దిశగానే బూత్ కమిటీ బాధ్యులు సమాజ సేవలో భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. పోలింగ్ బూత్ బలోపేతం లక్ష్యంగా పనిచేయాలని, తిరుగులేని శక్తిగా పోలింగ్ బూత్ కమిటీలను తీర్చిదిద్దాలని ఈ సందర్భంగా సూచించారు. ఈ కార్యప్రకమంలో కరీంనగర్ అసెంబ్లీ పరిధిలోని బీజేపీ నేతలు అవుదుర్తి శ్రీనివాస్, సుధాకర్ పటేల్, శివరాజ్, పురంహరి, కడర్ల రతన్, వేముల అనిల్, సంతోషకుమార్, రమణ, కుకట్ల రమేష్, తణుకు సాయి కృష్ణ, ఆడిచర్ల రాజు తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి సంక్షేమ పథకాలు ప్రజల్లోకి తీసుకెళ్లాలి

**- జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్**

**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** అభివృద్ధి సంక్షేమ పథకాలు ప్రజల్లోకి తీసుకెళ్లాలని జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ పేర్కొన్నారు.జగిత్యాల పట్టణంలో శుభమస్తు ఫంక్షన్ హాల్‌లో జగిత్యాల పట్టణ బిఆర్ఎస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో పాల్గొని ప్రభుత్వ అభివృద్ధి సంక్షేమ పథకాలు ప్రజల్లోకి తీసుకెళ్లాలని,పలు అంశాలపై కార్యకర్తలకు దిశ నిర్దేశం చేసిన జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్.అంతకుముందు గుండె పోటుతో మరణించిన రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ సాయిచందు చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ గోలి శ్రీనివాస్,మాజీ మున్సిపల్ చైర్మన్ జిఆర్ దేశాయ్,పట్టణ ఉపాధ్యాక్షులు వొళ్లెం మల్లేషం,ధూమల రాజుకుమార్,ప్రధాన కార్యదర్శి అల్లాల ఆనందరావు,మైనార్టీ అధ్యక్షులు ముజాహిద్,హరి అశోక్‌కుమార్,పి.సతీష్,రాజ్ అమీన్ బాయ్,లవంగా రాజేంధర్,యూత్ అధ్యక్షులు కత్రోజు గిరి,ఎస్టీ సెల్ అధ్యక్షులు శ్రీరామ్ బిక్షు,ఎస్సీ సెల్ పవన్ విద్యార్థి నాయకులు ఎమ్‌ఏ ఆరిఫ్,మానాల కిషన్,కౌన్సిలర్లు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



# హరితహారం అద్భుతమైన పథకం

**- చొప్పదండి శాసన సభ్యులు సుంకె రవిశంకర్**



**గంగాధర ప్రభాతవార్త:** రాజ్యసభ సభ్యులు ఎంపి జోగినిపల్లి సంతోష్‌కుమార్ పిలుపు మేరకు గంగాధర మండలం బూర్గుపల్లి గ్రామంలో తన ఇంటి ఆవరణలో బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు జోగినిపల్లి రవీందర్‌రావు, ప్రేమ్‌సాగర్‌రావు, సురేందర్ రెడ్డి లతో కలిసి శుక్రవారం మొక్కలు నాటారు ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు ప్రారంభించిన అద్భుతమైన పథకం హరితహారం కార్యక్రమంతో తెలంగాణ వ్యాప్తంగా పచ్చని వాతావరణం ఏర్పడిందని అన్నారు. అలాగే దీనికి కొనసాగింపుగా రాజ్యసభ సభ్యులు ఎంపి జోగినిపల్లి సంతోష్‌కుమార్ చేపట్టిన గ్రీన్ ఇండియా చాలెంజ్ కార్యక్రమంతో మన రాష్ట్రమే కాకుండా దేశ విదేశాలలో కూడా ఈ గ్రీన్ ఇండియా చాలెంజ్‌లో మొక్కలు నాటుతున్నారని ఇంత గొప్ప కార్యక్రమమని అన్నారు. ఈ కార్యక్రమంలో చొప్పదండి నియోజక వర్గ ప్రజా ప్రతినిధులు, బోయినిపల్లి మండలం ఎంపిపి పర్లపల్లి వేణుగోపాల్, బిఆర్ఎస్ మండల అద్యక్షులు కత్తెరపాక కొండయ్య, వైస్ ఎంపిపి నాగయ్య, మార్కెట్ కమిటి చైర్మెన్ సత్యనారాయణ, సెస్ డైరెక్టర్ కొట్టెపల్లి సుధాకర్, రైతు బందు సమితి మండల అద్యక్షులు లచ్చిరెడ్డి, సింగిల్ విండో డైరెక్టర్లు మార్కెట్ కమిటి డైరెక్టర్లు, పలు గ్రామాల సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, టిఆర్ఎస్ సీనియర్ నాయకులు, కార్యకర్తలు పలువురు పాల్గొని ఎమ్మెల్యే సుంకె రవిశంకర్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

# ఘనంగా సుంకె రవిశంకర్ జన్మదిన వేడుకలు

**చొప్పదండి ప్రభాతవార్త:** చొప్పదండి శాసన సభ్యులు సుంకె రవిశంకర్ జన్మదినం సందర్భంగా జిల్లా మున్సిపల్ కౌన్సిల్ ఫోరం చైర్మెన్,చొప్పదండి 6వ వార్డు కౌన్సిలర్ వడ్లూరి గంగరాజు కరీంనగర్‌లోని వీరబ్రహ్మేంద్రస్వామి వృద్దుల అనాథ ఆశ్రమంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎందరో అనాధాలను అక్కున చేర్చుకుని నియోజక వర్గ అభివృద్ధిని నిరంతరం కాంక్షిస్తూ, ప్రజాదైనందిక జీవితంలో ఘనదైన ముద్ర వేసుకుని మానవత మూర్తిగా ఎన్నో కార్యక్రమాలను నిర్వహిస్తూ గొప్ప విలువలు కలిగిన ప్రజా నాయకుడిగా ఎన్నో సేవలు చేస్తున్న ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ అని అన్నారు. వారు ఇలాంటి మరెన్నో పుట్టిన రోజు వేడుకలను జరుపుకోని, ఉన్నత పదవులు అదిరోహించాలని మరెన్నో సేవలు చేయాలని కోరుకుంటూ వృద్దుల అశ్రమంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించి వారి ఆశీర్వాదం తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో అన్నాడి సుధాకర్ రెడ్డి, గుర్రం శ్రీనివాస్ రెడ్డి, కొక్కుల శ్రీనివాస్, వడ్లూరి వెంకటస్వామి, వడ్లూరి



శ్రీనివాస్, వడ్లూరి శోభన్‌బాబు, బాలవద్ది అజయ్, రమేష్, హరికృష్ణ, కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## అకాడమిక్ బ్లాక్ ప్రారంభించిన ఎమ్మెల్యే

**గంగాధర ప్రభాతవార్త:**



గంగాధర మండలంలోని కస్తూరిబా విద్యాలయంలో అకాడమిక్ బ్లాక్‌ను చొప్పదండి శాసన సభ్యులు సుంకె రవిశంకర్ శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఉన్నత చదువులు చదివి తల్లిదండ్రుల కళలు సాకారం చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖాధికారి జనార్ధన్‌రావు, ఎంఇఒ వేనుకుమార్, సర్పంచ్ రెండ్ల జమున, మండల ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఎమ్మెల్యే జన్మదిన వేడుకలు



**రామడుగు ప్రభాతవార్త:** చొప్పదండి ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ జన్మదిన వేడుకలను మండల కేంద్రం లోని గోపాల్ రావుపేట వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మెన్ మామిడి తిరుపతి ఆద్వర్యంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు కేక్ కట్ చేసి స్వీట్లను పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో వైస్ చైర్మెన్ రవీందర్ రెడ్డి, తౌటు మురళి, పద్మశాలి సంఘం మండల అద్యక్షులు కొక్కుల శ్రీనివాస్, ఏల్కపల్లి లచ్చయ్య, మండల బిఆర్ఎస్ ఉపాధ్యాక్షులు పేసరి రాజమౌళి, మండల మైనార్టీ అద్యక్షులు మోయిాస్ చిటాల అంజి, కలిగేటి మునిందర్, ఏడవెల్లి సాగర్, నాగి రాజయ్య, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా చొప్పదండి శాసనసభ్యులు సుంకె రవిశంకర్ జన్మదిన వేడుకలు



**గంగాధర ప్రభాతవార్త:** చొప్పదండి మండల శాసన సభ్యులు సుంకె రవిశంకర్ జన్మదిన వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. మండలంలోని న్యాలకొండన్నపల్లి, కస్తూరిబా గాంధీ, ఆదర్శ పాఠశాలలో విద్యార్థుల మద్య కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఉన్నత స్థాయిలో చదివి ఉన్నత పదవులు అలంకరించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల అద్యక్షులు మేచినేని నవీన్‌రావు, మండల ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

## ఘనంగా ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ జన్మదిన వేడుకలు



**చొప్పదండి ప్రభాతవార్త:** మండల పరిదిలోని కొలిమికుంట గ్రామంలో అభివృద్ధి ప్రదాతజన హృదయ నేత ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ జన్మదిన వేడుకలను సర్పంచ్ తాళ్లపల్లి సుజాత శ్రీనివాస్ గౌడ్ అద్వర్యంలో కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించారు. అనంతరం మొక్కను నాటారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ సత్తు తిరుపతి, బిఆర్ఎస్ పార్టీ అద్యక్షులు మల్యాల మహేందర్, మాజీ సర్పంచ్‌లు నేరుమట్ల మల్లేశం, చొక్కల్ల కనుకయ్య, నాయకులు ఆకుల సురేష్, పోగుల రమేష్, చొక్కల్ల అశాలు, ఎగోలపు రాజు, చొక్కల్ల లక్ష్మణ్, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కారం కోసమే ఠాణా దివస్

**- చందుర్తి సిఐ కిరణ్ కుమార్**




**చందుర్తి, ప్రభాతవార్త :** ప్రజా సమస్యల పరిష్కారం కోసమే జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఆదేశాల మేరకు మొబైల్ ఠాణా దివస్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు చందుర్తి సిఐ కిరణ్ కుమార్ అన్నారు. చందుర్తి మండలం రామారావుపల్లి గ్రామంలో శుక్రవారం మొబైల్ ఠాణా దివస్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భూ సమస్యలకు సంబంధించి 8 దరఖాస్తులు వచ్చాయి. భూ సమస్యల కోసం వచ్చిన ఫిర్యాదులను డాక్యుమెంట్లను చూసి పరిష్కరిస్తామని సిఐ తెలిపారు. ఈ కార్యక్రమంలో చందుర్తి ఎస్ఐ రమేష్, సర్పంచి కమలాకర్‌రావు గ్రామస్తులు ఉన్నారు.

## ఘనంగా పౌరహక్కుల దినోత్సవం



**చొప్పదండి ప్రభాతవార్త:** మండల పరిధిలోని సాంబయ్యపల్లి గ్రామ పంచాయితి నందు రెవెన్యూ శాఖ వారి ఆద్వర్యంలో పౌరహక్కుల దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎంపిపి చిలుక రవీందర్ ముఖ్య అథితిగా హజరైనారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి వారు మాట్లాడుతూ ప్రభుత్వం పౌరహక్కుల దినోత్సవం ముఖ్య ఉద్దేశ్యం షెడ్యూల్ కులాలు, జాతుల చట్టాలు, పౌర హక్కులపై పరిరక్షణ చట్టంపై వివిధ వర్గాల్లో అవగాహాన కల్పించడం ముఖ్య ఉద్దేశమని దీనివలన అందరిలో అవగాహాన కలుగుతుందని అన్నారు. ప్రతి ఒక్కరూ కలిసి మెలిసి ఉండే విధంగా మంచి సమాజాన్ని నెలకొల్పడానికి ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలోడిప్యూటి తహసీల్దార్ శ్రీనివాస్, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ త్రిపాల్ సింగ్, పోలీస్‌శాఖ వారు, గ్రామ కార్యదర్శి అక్షిత, విఒ కవిత, వార్డు సభ్యులు, దళిత సంఘం నాయకులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమాన్ని విజయవంతం చేయండి



**ఓదెల, ప్రభాత వార్త:** పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమాన్ని విజయ వంతం చేయండని తెలంగాణ ఉద్యమకారుల ఫోరం పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు గుండేటి ఐలయ్య యాదవ్ అన్నారు. ఓదెల మండల కేంద్రంలో విలేకర్ల సమావేశాన్ని తెలంగాణ ఉద్యమకారుల ఫోరం పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు గుండేటి ఐలయ్య యాదవ్ ఏర్పాటు చేసి మాట్లాడుతూ.... ఆగస్టు 20న హైదరాబాద్ ఇందిరాపార్క్ వద్ద జరిగే తెలంగాణ ఉద్యమకారుల ఆత్మగౌరవ సదస్సు యొక్క వాల్ పోస్టర్ ను జూలై 8న శనివారం పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని అమరవీరుల స్థూపం వద్ద మధ్యాహ్నం 1 గంటలకు పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమం కలదని ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా రాష్ట్ర అధ్యక్షులు చీమ శ్రీనివాస్ వస్తున్నారని తెలిపారు. కావున జిల్లాలోని ఉద్యమకారుల ఫోరం సభ్యులు, తెలంగాణ ఉద్యమకారుల అధిక సంఖ్యలో హజరై విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో వెంకట్ రెడ్డి, కేశవ రెడ్డి, కుమార్, మల్లేష్, రామస్వామి తదితరులు పాల్గొన్నారు.

# పర్యావరణ పరిరక్షణకు సింగరేణి పెద్దపీట

**- సింగరేణి ఆర్జీ 2 జీఎం ఎ.మనోహర్**

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.



పర్యావరణ పరిరక్షణకు సింగరేణి పెద్దపీట వేస్తోందని ఆర్జీ 2 జీఎం ఎ.మనోహర్ అన్నారు. స్వచ్ఛతా పక్వాడాలో భాగంగా చివరి రోజు యైటింక్లయిన్‌కాలనీలోని క్రిష్ణ వేణి టాలెంట్ స్కూల్ ఎదురుగా ఉన్న సింగరేణికి సంబంధించిన ఖాళీ స్థలంలో శుక్రవారం ఏరియా జీఎం ఎ.మనోహర్ ముఖ్య అతిథిగా హాజరై జీఎం ఆఫీస్ సిబ్బంది, విద్యార్థినీ, విద్యార్థులతో కలిసి మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సింగరేణి యాజమాన్యం మొక్కలు నాటే వాటిని సంరక్షించడంలో ఎల్లప్పుడూ ముందుంటుందని అన్నారు. కాలనీలో, ఓబి డంప్‌పైన, విరివిగా మొక్కలు నాటు కార్యక్రమాన్ని దిగ్విజయంగా నిర్వహించడమే కాకుండా వాటిని సంరక్షిస్తుందని అన్నారు. చెట్లు వలన పర్యావరణాన్ని పరిక్షింపబడి, భావి తరాల వారికి ఆరోగ్యకరమైన వాతావరణాన్ని అందిస్తాయిన అన్నారు. కార్యక్రమంలో టిబిజికెఎస్ ఏరియా ఉపాధ్యక్షుడు ఐలి శ్రీనివాస్, అఫిషియేటింగ్ ఎస్‌ఓటూజీఎం బచ్చ రవీందర్, డిజీఎం పర్స నల్, అధికార ప్రతినిధి జి.రాజేంద్ర ప్రసాద్, డిజీఎం సివిల్ ధనుంజయ, డిజీఎం ఐఇ మురళీక్రిష్ణ, సీనియర్ సెక్యూరిటీ అధికారి పివి.రమణ, సీనియర్ ఎస్టేట్స్ అధికారి జె.సునీత, పర్యావరణ అధికారి సురేష్‌బాబు, ఫైనాన్స్ మెనేజర్ ధనలక్ష్మిభాయ్, ఎస్ఇ పర్చేజ్ చంద్రరాజు, ఇఇ సివిల్ వినయ్, సాగర్, ప్రతాపగిరి రాజు, మెనేజర్ ఫారెస్ట్రీ అభిలాష్, సీనియర్ పర్స నల్ అధికారి మండల శ్రీనివాస్, జీఎం ఆఫీస్ సిబ్బంది, విద్యార్థినీ, విద్యార్థులున్నారు.

# స్థల కేటాయింపు కోసం ఏకగ్రీవ తీర్మానం

కమాన్‌పూర్, ప్రభాతవార్త.



మండల కేంద్రంలో మార్కెట్ యార్డ్ ఏర్పాటు కోసం స్థలం కేటాయింపు చేయాలని జిల్లా కలెక్టర్‌ను కలిసి వినతి అందజేయాలని కమాన్‌పూర్ మార్కెట్ కమిటీ పాలక వర్గం శుక్రవారం సమీక్ష సమావేశం ఏకగ్రీవంగా తీర్మాణించారు. మార్కెట్ కమిటీ ఏర్పాటైనప్పటికీ ఇక్కడ యార్డ్ లేకపోవడంతో కేవలం అద్దె భవనంలోనే మార్కెట్ కమిటీ కొనసాగుతూ వస్తుందని, త్వరలో యార్డ్ స్థల కేటాయింపుతోపాటు యార్డ్ సముదాయం, భవన నిర్మాణాలు చేపట్టాలని పాలక వర్గం నిర్ణయించింది. ఇందు కోసం పాలక వర్గంతో కలిసి జిల్లా కలెక్టర్‌కు ఇక్కడ స్థల సమస్య గురించి వివరించి ప్రభుత్వం కేటాయించే విధంగా నిర్ణయం పొందాలని ఈ సందర్భంగా నిర్ణయించారు. అలాగే గిడ్డంగుల కార్పొరేషన్ చైర్మన్, తెలంగాణ ఉద్యమకారుడు సాయి చందు ఇటీవల మృతి చెందగా, అతని చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. కార్యక్రమంలో ఎఎంసి చైర్మన్ దాసరి రాజలింగు, వైస్ చైర్మన్ గుర్రం లక్ష్మిమల్లు, పిఎసిఎస్ చైర్మన్ ఇనగంటి భాస్కర్ రావు, సెక్రటరీ ఈర్ల సురేందర్, డైరెక్టర్లు పెండ్లి నారాయణ, రాజు, అశోక్, చంద్రమౌళి, ఓదెలు, సంపత్, అనవేన వేణు, రమేష్, మైదం స్వప్న, లింగారెడ్డి, మురళీ తదితరులున్నారు.

## ఆదివరహా ఆలయ అభివృద్ధికి విరాళం అందజేత

కమాన్‌పూర్, ప్రభాతవార్త.



కమాన్‌పూర్ మండల కేంద్రంలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన ఆదివరహా స్వామి ఆలయ అభివృద్ధికి పెద్దపల్లి పట్టణానికి చెందిన డాక్టర్ టి.వెంకటేశ్వర్ రావు 30వేల రూపాయల విరాళాన్ని శుక్రవారం అందించారు. దాత వెంకటేశ్వర్ రావుకు ఈ సందర్భంగా శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ఆలయ చైర్మన్ ఇనగంటి ప్రేమలతోపాటు ఆలయ డైరెక్టర్లు, నాయకులు ఇనగంటి రామారావు, ఇనగంటి భాస్కర్ రావు, పిన్ రెడ్డి కిషన్ రెడ్డి, సాన రామక్రిష్ణా రెడ్డి, బొల్లపల్లి శంకర్ గౌడ్, గడప క్రిష్ణమూర్తి, ముత్యాల దామోదర్, వైనాల రాజు, డాక్టర్ విజయ్ కుమార్, తాటికొండ శంకర్, కోలేటి చంద్రశేఖర్, మచ్చగిరి రాము, శరత్ కుమార్, సాయి కుమార్ తదితరులున్నారు.

## నూతన నియామకం

కమాన్‌పూర్, ప్రభాతవార్త.

కమాన్‌పూర్ మండల ట్రాలీ అసోసియేషన్ నూతన కార్యవర్గం ఎన్నిక శుక్రవారం మండల కేంద్రంలో జరిగింది. ఇందులో భాగంగా ట్రాలీ అసోసియేషన్ గౌరవ అధ్యక్షులుగా గడప క్రిష్ణమూర్తి, అధ్యక్షులుగా గీసగోని శ్రీనివాస్, ఉపాధ్యక్షులుగా ఎండి.మోయినోద్దీన్, ప్రధాన కార్యదర్శిగా మల్యాల రాజులను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగానూతన కమిటీ సభ్యులు మాట్లాడుతూ తమపై ఎంతో నమ్మకంతో బాధ్యతలు అప్పగించినందుకు కృతజ్ఞతలు తెలియజేశారు. మాపై పెట్టుకున్న నమ్మకాన్ని వమ్ము చేయకుండా అసోసియేషన్ అభ్యున్నతి కోసం కృషి చేస్తామని అన్నారు. ఈ ఎన్నికలో అసోసియేషన్ సభ్యులున్నారు.

## ప్రతీ ఉద్యోగికి పదవీ విరమణ తప్పదు

**- సింగరేణి ఆర్జీ 2 జీఎం ఎ.మనోహర్**

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.



ప్రతీ ఉద్యోగికి పదవీ విరమణ తప్పదని సింగరేణి ఆర్జీ 2 జీఎం ఎ.మనోహర్ అన్నారు. సింగరేణి ఆర్జీ 2 ఏరియా సెక్యూరిటీ విభాగంలో ఫిమేల్ జనరల్ మజ్దూర్‌గా విధులు నిర్వహించి, శుక్రవారం పదవీ విరమణ పొందిన మర్రి శంకరమ్మకు జీఎం కార్యాలయం ఆవరణలో పదవీ విరమణ సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ముఖ్య అతిథిగా జీఎం ఎ.మనోహర్ హాజరై మర్రి శంకరమ్మకు శాలువాలు కప్పి, జ్ఞాపికలను అందజేసి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మర్రి శంకరమ్మ 32 సంవత్సరాల 10 నెలలు సెక్యూరిటీ విభాగంలో మహిళా ఉద్యోగిగా మంచి పేరు సంపాదించుకొని పదవీ విరమణ పొందడం శుభ పరిణామమని, పదవీ విరమణ అనంతరం శేష జీవితం అష్ట ఐశ్వర్యాలతో, ఆయురారోగ్యాలతో, సుఖ సంతోషాలతో గడపాలని కోరుకున్నారు. కార్యక్రమంలో డిజీఎం పర్స నల్, అధికార ప్రతినిధి జి.రాజేంద్రప్రసాద్, డిజీఎం సివిల్ ధనుంజయ, డిజీఎం ఐఇ మురళీక్రిష్ణ, సీనియర్ సెక్యూరిటీ అధికారి పివి.రమణ, ఫైనాన్స్ మెనేజర్ ధనలక్ష్మి భాయ్, సీనియర్ ఎస్టేట్స్ అధికారి జె.సునీత, ఎస్ఇ పర్చేస్ చంద్రరాజు, డిప్యూటీ మెనేజర్ క్వాలిటీ వెంకట మోహన్, ఫైనాన్స్ మెనేజర్ ధనలక్ష్మి భాయ్, జీఎం ఆఫీస్ ఫిట్ సెక్రటరీ చిప్ప సత్యనారాయణ, సెక్యూరిటీ సిబ్బంది పాల్గొన్నారు.

## కమాన్‌పూర్ ఎస్ఐ బదిలీ

కమాన్‌పూర్, ప్రభాతవార్త.

కమాన్‌పూర్ పోలీస్ స్టేషన్ ఎస్ఐ షేక్ మస్తాన్ రామగుండం విఆర్‌కు బదిలీ అయ్యారు. ముత్తారం ఎస్ఐగా కొనసాగుతున్న బేతి రాములు కమాన్‌పూర్ పోలీస్ స్టేషన్‌కు బదిలీ అయ్యారు. ఈ మేరకు రామగుండం పోలీస్ కమీషనరేట్ పరిధిలో గల ఎస్ఐల బదిలీల సంబంధించి ఉత్తర్వులు శుక్రవారం ఉన్నతాధికారుల నుంచి జారీ అయ్యాయి.




## ప్రిన్సిపాల్‌కు ఘనంగా సన్మానం

సుల్తానాబాద్, ప్రభాతవార్త.



పెద్దపల్లి జిల్లా సుల్తానాబాద్ మండలంలోని గర్రెపల్లి మోడల్ స్కూల్‌లో నూతనంగా బాధ్యతలు చేపట్టిన ప్రిన్సిపాల్ శ్రీధర్‌కు ఘన స్వాగతం పలికి సన్మానించారు. ఈ కార్యక్రమంలో తొగర్రాయి గ్రామ శాఖ కాంగ్రెస్ అధ్యక్షుడు, నాల్గవ వార్డు సభ్యులు గడ్డం అనిల్ గౌడ్, రమేష , శ్రీనివాస్, సాయి నవదీప్, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

## కమాన్‌పూర్ లయన్స్ క్లబ్ నూతన కార్యవర్గం ఎన్నిక

కమాన్‌పూర్, ప్రభాతవార్త.



కమాన్‌పూర్ లయన్స్ క్లబ్ నూతన కార్యవర్గం ఎన్నికయ్యింది. శుక్రవారం జరిగిన సమావేశంకు ముఖ్య అతిథులుగా డాక్టర్ టి.వెంకటేశ్వర్ రావు, బాబు రావు హాజరయ్యారు. కమాన్‌పూర్ లయన్స్ క్లబ్ అధ్యక్షులుగా సాన రామక్రిష్ణ రెడ్డి, ప్రధాన కార్యదర్శి నల్లవెల్లి శంకర్, కోశాధికారిగా డాక్టర్ పెద్ద గంధం విజయ్ కుమార్, ఉపాధ్యక్షులుగా ముస్త్యాల దామోదర్, పినన్ రెడ్డి కిఇషన్ రెడ్డి, సార్వీస్ చైర్మన్‌గా ముచ్చగిరి రాము, సహాయ కార్యదర్శిగా తిమ్మ రాజు శరత్ కుమార్, బోర్డ్ ఆఫ్ డైరెక్టర్స్ గా ఇనగంటి భాస్కర్ రావు, ఇనగంటి రామారావు, బొల్లపల్లి శంకర్ గౌడ్, కోలేటి చంద్రశేఖర్, బొజ్జ రాజాసాగర్ కార్యక్రమంలో కార్యక్రమంలో సభ్యులు గడప క్రిష్ణమూర్తి, వైనాల రాజు, తాటికొండ శంకర్, శవ్వ శంకర్, రామగిరి లయన్స్ క్లబ్ అధ్యక్షులు ముల్మూరి శ్రీనివాస్, సభ్యులు మాజీ జడ్పిటిసి గంట వెంకట రమణ రెడ్డి, పెద్దపల్లి లయన్స్ క్లబ్ సభ్యులుసంపత్ రావు, అశోక్ కుమార్ తదితరులున్నారు.

## విద్యార్థులకు నోట్ బుక్స్ పంపిణీ

కమాన్‌పూర్, ప్రభాతవార్త.




కమాన్‌పూర్ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు విశ్వ విజ్ఞాన్ వెల్ఫేర్ సొసైటీ వారు నోట్ బుక్స్‌ను శుక్రవారం పంపిణీ చేశారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కమాన్‌పూర్ తహశీల్దార్ దత్తు ప్రసాద్ హాజరు కాగా, ఆయన చేతుల మీదుగా వాటిని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భవిష్యత్ తరాలకు విద్య ప్రాముఖ్యతను తెలియజేస్తూ, చదువుకోవడానికి పిల్లలకు ఉచితంగా నోట్ పుస్తకాలను అందించిన విశ్వ విజ్ఞాన్ వెల్ఫేర్ సొసైటీని తహశీల్దార్ అభినందించారు. చదువుకొని ఉన్నత స్థానంలో విద్యార్థులు నిలవాలని సొసైటీ అధ్యక్షులు మల్లారపు అరుణ్ కుమార్ విద్యార్థినీ, విద్యార్థులకు నోట్ పుస్తకాలు అందించడంజరిగిందని తెలిపారు. కార్యక్రమంలో బిజెపి నాయకులు మచ్చగిరి రాము, మండల అధ్యక్షుడు జంగపల్లి అజయ్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్ రెడ్డి, ఉపాధ్యాయులు జి.రమేష్, సతీష్, శాంతశ్రీ, సొసైటీకో ఆర్డినేటర్ చిప్పకుర్తి సతీష్, ఆరెల్లి రాజు, గొడిశెల శ్రావణ , ప్రేమ్ కుమార్, శేఖర్ తదితరులున్నారు.

# యాదవులు ఐక్యంగా ఉండి రాజకీయ శక్తిగా ఎదగాలి

**- జిల్లా యాదవ సంఘం అధ్యక్షుడు మిరాల భాస్కర్ యాదవ్**

**తంగళపల్లి, ప్రభాతవార్త :**

తంగళపల్లి మండల కేంద్రంలోని ఇంపీరియల్ గార్డెన్‌లో మండల యాదవ సంఘం నూతన కమిటీ ప్రమాణ స్వీకారం శుక్రవారం ఘనంగా జరిగింది. మొదటగా యాదవుల ఆరాధ్య దైవమైన శ్రీకృష్ణుని విగ్రహానికి పూలమాలలు వేసి, జ్యోతి ప్రజ్వలన చేసి ప్రమాణ స్వీకారాన్ని ప్రారంభించారు. ఈ మేరకు నూతనంగ ఆఎన్నికైనయాదవ సంఘం మండల అధ్యక్షుడు గోగు మల్లేశం యాదవ్, గౌరవ అధ్యక్షుడు బండి దేవేందర్ యాదవ్, ప్రధాన కార్యదర్శి మందాటి తిరుపతి యాదవ్, ఉపాధ్యక్షులు మోతె మహేష్ యాదవ్, దొంతుల చంద్రం యాదవ్, క్యాషియర్ గోగు శ్రీనివాస్ యాదవ్‌తో పాటు మిగతా కార్యవర్గానికి జిల్లా యాదవ సంఘం అధ్యక్షుడు మిరాల భాస్కర్ యాదవ్ పూలమాల వేసి శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా రాష్ట్ర, జిల్లా యాదవ సంఘం నేతలు మాట్లాడుతూ యాదవులందరూ ఐక్యంగా ఉండి రాజకీయ శక్తిగా ఎదగాలని పిలుపునిచ్చారు. యాదవ సంఘం అభివృద్ధికి కృషిచేస్తూ, కుల సంఘాన్ని బలోపేతం చేయాలని నూతన కమిటీకి సూచించారు. రాబోయే ఎన్నికల్లో యాదవులు సత్తా చాటాలని వెల్లడించారు. యాదవులు అన్ని రంగాల్లో రాణించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో యాదవ సంఘం రాష్ట్ర నాయకులు బండ నర్సయ్య యాదవ్, జక్కుల నాగరాజు యాదవ్, జిలాల యాదవ సంఘం గౌరవ అధ్యక్షుడు



జగ్గాని మల్లేశం యాదవ్, జిలాల ప్రధాన కార్యదర్శి అంబటి సంతోష్ యాదవ్, జిల్లా ప్రచార కార్యదర్శి కేశవేణి శ్రీనివాస్ యాదవ్, జిల్లా నాయకులు గొట్ల ఐలయ్య యాదవ్, బొబ్బల మల్లేశం యాదవ్, ఎలుక వెంకన్న యాదవ్, మధు, జడల శ్రీనివాస్ యాదవ్, చెన్నవేణి తిరుపతి యాదవ్, రాములు యాదవ్, గోద యాదగిరి యాదవ్, జిల్లా మండల యాదవ సంఘం నేతలు తదితరులు ఉన్నారు.

# అర్హులైన నిరుపేదలందరికీ డబుల్ బెడ్‌రూం ఇవ్వాలి

**- ఐద్వా జిల్లా కార్యదర్శి జవ్వాజి విమల**

**వేములవాడ, ప్రభాతవార్త :**

అర్హులైన నిరుపేదలందరికీ డబుల్ బెడ్‌రూం ఇవ్వాలని ఐద్వా జిల్లా కార్యదర్శి జవ్వాజి విమల అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వేములవాడ పట్టణంలో ఐద్వా ఆధ్వర్యంలో ఇల్లులేని వారందరికి వెంటనే ఇంటి స్థలంతో పాటు ఇల్లు నిర్మించుకోవడానికి మూడు లక్షలు అందించాలని జులై 3న కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహిస్తున్నామని, నిరుపేదలు ధర్నాలో పాల్గొనాలని కోరారు. ప్రభుత్వం ఇల్లులేని నిరుపేదల జీవితాలతో చెలగాటం ఆడుతుందన్నారు. టిఆర్ఎస్ పార్టీ రెండోసారి అధికారం అనుభవించి పూర్తి కావస్తున్న కూడా పేదలకు డబుల్ బెడ్‌రూం ఇస్తానన్న హామీ పూర్తి చేయకపోవడం చూస్తుంటే పేదల పట్ల బిఆర్ఎస్ ప్రభుత్వానికి ఎంత ప్రేమ ఉందో




అర్థమవుతుందన్నారు. పది సంవత్సరాల నుండి ఇల్లు ఇవ్వకపోతే ఇంకెప్పుడు ఇస్తారన్నారు. పేదవాడు ఇంటికొరకు ఎన్ని సంవత్సరాలు ఎదురు చూడాలో ఎమ్మెల్యే రమేష్‌బాబు తెలపాలన్నారు. 2014 ఎన్నికల సమయంలో ఇల్లులేని నిరుపేదలందరికీ ఖచ్చితంగా డబుల్ బెడ్‌రూం అందిస్తామని చెప్పి ఇప్పటివరకు వేములవాడలో ఎవరికి కూడా డబుల్ బెడ్‌రూం ఇవ్వలేదన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం వెంటనే ఇల్లులేని నిరుపేదలకు డబుల్ బెడ్‌రూంతో పాటు ఇంటిని నిర్మించుకోవడానికి మూడు లక్షలు అందించాలన్నారు. ఈ కార్యక్మంలో ఐద్వా నాయకులు మనీషా, జ్యోతి, వనజ పాల్గొన్నారు.

## రుద్రంగి యూనియన్ బ్యాంకు ఆఫ్ ఇండియా ఖాతాదారుల ఇబ్బందులు

**రుద్రంగి, ప్రభాతవార్త :**

రుద్రంగి మండల కేంద్రంలో యూనియన్ బ్యాంకు ఆఫ్ ఇండియా కనీస సౌకర్యాలు లేకపోవడంతో ఖాతాదారులు చాలా ఇబ్బందులు పడుతున్నారు. ఈ సందర్భంగా ఖాతాదారులు మాట్లాడుతూ యూనియన్ బ్యాంకులో ఖాతాదారులు కూర్చోడానికి కుర్చీలు కూడా ఉండవని అలాగే బ్యాంకులో డబ్బులు తీయడానికి లేదా వేయడానికి వచ్చిన ఖాతాదారులు గంటల తరబడి నిలబడాల్సి వస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. చందుర్తి, రుద్రంగి మానాల ప్రజలకు ఇదొక్కటే యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా కావడంతో నిత్యం ఎంతో మంది డబ్బులు తీయడానికి వేయడానికి రావడంతో ఇబ్బందిపడుతున్నామన్నారు. బ్యాంకు సమయపాలనకు సంబంధించిన బోర్డులు కూడా లేవని అన్నారు. సమయం ప్రకారం బ్యాంకును మూసివేయకుండా ఇష్టానుసారంగా మూసివేస్తున్నారన్నారు. అలాగే బ్యాంకు వద్ద వాహనాలు నిలపడానికి పార్కింగ్ స్థలం కూడా లేదన్నారు. ఖాతాదారులు ఇబ్బందిని గుర్తించి బ్యాంకును వేరేచోటుకు మార్చాలని కోరారు. లేదా బ్యాంకులో అన్ని సౌకర్యాలు కల్పించాలని ఖాతాదారులు కోరుతున్నారు.



## ఐసెట్ ఫలితాల్లో 7వ ర్యాంకు సాధించిన వేములవాడ విద్యార్థి

**వేములవాడటౌన్, ప్రభాతవార్త :**



వేములవాడకు చెందిన ఆయాచితుల నితిష్ కుమార్ ఐసెట్ ఫలితాల్లో రాష్ట్ర స్థాయిలో ఏడవ ర్యాంకు సాధించాడు. గురువారం ప్రకటించిన ఐసెట్ రిజల్ట్స్‌లో రాష్ట్రస్థాయిలో మంచి ప్రతిభ కనబరిచిన నితీష్ కుమార్‌ను పట్టణానికి చెందిన ప్రముఖులు, జర్నలిస్టులు, కళాశాల యాజమాన్యం, సిబ్బంది అభినందించి శుభాకాంక్షలు తెలిపారు.

## పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డిని కలిసిన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు ఆది శ్రీనివాస్

**వేములవాడ, ప్రభాతవార్త:**



ఖమ్మం మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డిని రాజన్న సిరిసిల్ల జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు ఆది శ్రీనివాస్ శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిశారు. శాలువాతో ఆత్మీయ సత్కారం చేశారు.

## టిప్పర్ ఢీకొని వ్యక్తి మృతి

**వేములవాడ, ప్రభాతవార్త :**



టిప్పర్ ఢీకొని వ్యక్తి మృతిచెందిన సంఘటన వేములవాడ మున్సిపల్ పరిధిలోని శాత్రాజుపల్లి గ్రామ శివారులో శుక్రవారం చోటుచేసుకుంది. మృతుడు కోనరావుపేట మండలం మానాల గ్రామానికి చెందిన గ్రామ సుంకరిగా పోలీసులు గుర్తించారు. పట్టణ సిఐ వెంకటేష్ ఆధ్వర్యంలో పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టారు.

## ఉద్యమ నాయకుడు సాయిచంద్ మృతిపట్ల సంతాపం

**వేములవాడటౌన్, ప్రభాతవార్త :**

వేములవాడ నృత్యకళానికేతన్ సేవా సంస్థ మరియు జిల్లా సాంస్కృతిక కళాసంస్థల సమాఖ్య రాజన్న సిరిసిల్ల జిల్లా ఆధ్వర్యంలో తెలంగాణ ఉద్యమ గాయకుడు, రాష్ట్ర గిడ్డంగుల కార్పోరేషన్ చైర్మన్ సాయిచంద్ మృతిపట్ల సంతాపం తెలిపారు. ఈ సందర్భంగా రాజన్న సిరిసిల్ల జిల్లా కార్యవర్గ సభ్యులు, కళాకారులు డాక్టర్ సినారె కళామందిరంలో సాయిచంద్ చిత్రపటానికి పూలమాల వేసి రెండు నిమిషాలు మౌనం పాటించి నివాళులు అర్పించారు. అనంతరం కళా సంస్థల వ్యవస్థాపక అధ్యక్షులు యెల్ల పోశెట్టి మాట్లాడుతూ తెలంగాణ మలిదశ ఉద్యమగాయకుడు వేద సాయిచంద్ మృతి తెలంగాణ రాష్ట్రానికి కళాకారులకు తీరని లోటన్నారు. భౌతికంగా వారు మననుండి దూరమైన పాట రూపంలో తెలంగాణ ప్రజల గుండెల్లో వారి రూపం ఎప్పుడూ పదిలమేనన్నారు. ఈ కార్యక్రమంలో అతని పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని మనసారా భగవంతున్ని ప్రార్థిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో సమాఖ్య గౌరవ అధ్యక్షులు బొడ్డు రాములు సేవా సంస్థ గౌరవ అధ్యక్షులు సోమినేని బాలు, సమాఖ్య బోయినపల్లి మండల అధ్యక్షులు మొగిలోజి లక్ష్మీరాజం, సేవా సంస్థ ప్రెస్ మీడియా కార్యదర్శి మామిండ్ల సత్తయ్య, సమాఖ్య సభ్యులు సామల ప్రతాప్, పొత్తూరి భాను ప్రతాప్, మేక నరేష్, యం.మల్లేష్‌య, రాజేందర్, కళాకారులు తదితరులు పాల్గొన్నారు.

## శుభోదయం పాఠశాలలో మెన్స్ డే కార్యక్రమం నిర్వహణ




**తంగళపల్లి, ప్రభాతవార్త**

తంగళపల్లి మండల కేంద్రంలోని శుభోదయం ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో శుక్రవారం మెన్స్ డే కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ ఎం.శ్రీనివాస్ యాదవ్ మాట్లాడుతూ వర్షం యొక్క ప్రాముఖ్యతను విద్యార్థులకు తెలిపారు. వర్షంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలను విద్యార్థులకు వివరించారు. అనంతరం పాఠశాలలో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ రాజశేఖర్‌రావు, ఇంచార్జి లావణ్య, పద్మశ్రీ వాణి, పాఠశాల ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## పదవి విరమణ కార్యక్రమానికి హాజరైన చైర్‌పర్సన్ మాధవి

**వేములవాడటౌన్, ప్రభాతవార్త :**

ఉద్యోగరీత్యా పదవీ బాధ్యతలు నిర్వర్తించి పదవీ విరమణ చేసిన ఆర్టీసీ ఉద్యోగులు చందనం భూమయ్య, జనార్దన్, నయీమ్, రవీదర్, అంజయ్యలను మున్సిపల్ చైర్‌పర్సన్ రామతీర్థపు మాధవి అభినందించి సన్మానించారు. రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ పట్టణంలోని ఆర్టీసీ ఉద్యోగుల పదవీ విరమణ కార్యక్రమానికి మున్సిపల్ చైర్‌పర్సన్ రామతీర్థపు మాధవి మాట్లాడారు. ఉద్యోగరీత్యా వీరు చేసిన సేవలను కొనియాడారు. పదవీ విరమణ అనంతరం వారి జీవితం నిండు నూరేళ్ల ఆయురారోగ్యాలతో ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో డిపో మేనేజర్ మురళీకృష్ణ, కౌన్సిలర్ సంతోష్‌బాబు, సెస్ మాజీ డైరెక్టర్ రాజు, ఆర్టీసీ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



# బిసిలకు ఇస్తున్న సహాయాన్ని అన్ని కులాలకు వర్తింపజేయాలి

**- రామగుండం టిడిపి ఇన్‌ఛార్జి పెద్దపల్లి సత్యనారాయణ**

పాలకుర్తి, ప్రభాతవార్త.



రాష్ట్ర ప్రభుత్వం బిసి కులాలకు ఇస్తున్న లక్ష రూపాయల ఆర్థిక సహాయాన్ని బిసిలో ఉన్న అన్ని కులాలకు వర్తింపజేయాలని రామగుండం తెలుగుదేశం పార్టీ ఇన్‌ఛార్జి పెద్దపల్లి సత్యనారాయణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండలంలోని బసంతనగర్ ప్రెస్‌భవన్‌లో శుక్రవారం ఏర్పాటు చేసిన పత్రికా విలేకరుల సమావేశంలో పెద్దపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ బిసిల్లో 72 కులాలు ఉన్నాయని, కానీ కేవలం 14 కులాలకు మాత్రమే ఈ లక్ష రూపాయల ఆర్థిక సహాయాన్ని వర్తింపజేయడం ఏ మేరకు సమంజసమని ఆయన ప్రశ్నించారు. 72 బిసి కులాల్లో చాలా మంది నిరుపేదలు ఉన్నారని, కాబట్టి ఈ పథకాన్ని లక్ష రూపాయలతో సరిపెట్టకుండా పది లక్షలకు పెంచాలని ఆయన అన్నారు. దీనికి తోడు ఈ పథకంలో ఆదాయ ధ్రువీకరణ పత్రం ఉండాలని చెప్పడం ఎంత వరకు సమంజసమని వారు అన్నారు. రైతు బంధుకు వర్తించిన ఆదాయ ధ్రువీకరణ పత్రం లక్ష రూపాయల సహాయానికి ఎందుకని తెలుగు దేశం నాయకులు ప్రశ్నించారు. ప్రభుత్వం బిసిలకు ఇస్తున్న సహాయాన్ని 10లక్షలకు పెంచాలని, ఆదాయ ధ్రువీకరణ పత్రం నిబంధన తొలగించాలని ఈ సమావేశంలో ప్రసంగించిన మరో తేదెపా నాయకుడు కోటగిరి పాపయ్య డిమాండ్ చేశారు. సమావేశంలో నాయకులు నగునూరి రాజయ్య, సంఘం రాజు, నరెడ్డి స్వరాజ్యం, గుండబోయిన ఓదెలు, ఎర్రం అంకిరెడ్డి, దేవ భారతి, బాలసాని వెంకట నాని, మాటేటి లక్ష్మి, బైరి సాయిచంద్ తదితరులున్నారు.

# భట్టికి వెండి హస్తం అందించిన ఎన్‌ఎస్‌యుఐ నేత అవినాష్

పెద్దపల్లి, ప్రభాతవార్త.

రాష్ట్ర వ్యాప్తంగా పేద ప్రజల, విద్యార్థుల, నిరుద్యోగుల సమస్యలను తెలుసుకోవడానికి సిఎల్‌పి నేత భట్టి విక్రమార్క చేపట్టిన పీపుల్స్ మార్చ్‌లో భాగంగా ఖమ్మం జిల్లా పాలేరు వద్ద జిలా ్ల ఎన్‌ఎస్‌యుఐ నేతలు శుక్రవారం ఆయనను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎన్‌ఎస్‌యుఐ రాష్ట్ర ఉపాధ్యక్షుడు బొంకూరి అవినాష్ మాట్లాడుతూ రాబోయే ఎన్నికల సందర్భంగా కేజీ టూ పిజి ఉచిత విద్య హామీ ఇవ్వడాన్ని హర్షం వ్యక్తం చేశారు. తమ సూచన మేరకు ఉచిత విద్య హామీని అమలు చేయడానికి అంగీకరించిన కాంగ్రెస్ పార్టీకి ఆయన కృతజ్ఞతలు తెలిపారు. భట్టి విక్రమార్క చేస్తున్న పీపుల్స్ మార్చ్ పాదయాత్ర 107 రోజుల పాటు కొనసాగి ముగింపు దశకు చేరుకోవడంతో అరకిలో వెండితో తయారు చేయించిన హస్తం చిహ్నాన్ని భట్టి విక్రమార్కకు అందించారు. కార్యక్రమంలో నాయకులు పెనుగొండ ప్రణయ్, అర్జున్, సుమన్, మనోజ్ కుమార్ తదితరులున్నారు.



# శేష జీవితం సుఖ సంతోషాలతో గడపాలి

**- కార్మిక సంఘం అధ్యక్షుడు బయ్యపు మనోహర్ రెడ్డి**

పాలకుర్తి, ప్రభాతవార్త.



ఉద్యోగి పదవీ విరమణ పొందాక శేష జీవితాన్ని కుటుంబ సభ్యులతో సుఖ సంతోషాలు, ఆయురారోగ్యాల నడమ గడపాలని కేశోరాం గుర్తింపు కార్మిక సంఘం అధ్యక్షుడు బయ్యపు మనోహర్ రెడ్డి అన్నారు. శుక్రవారం కేశోరాం కంపెనీకి చెందిన 13 మంది పర్మినెంట్ కార్మికులు పదవీ విరమణ పొందారు. వారి గౌరవార్థం ఏర్పాటు చేసిన పదవీ విరమణ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా పదవీ విరమణ పొందిన కార్మికులకు ఆయన శాలువాలు కప్పి, పూలమాలలు వేసి, యూనియన్ పక్షాన బహుమతులు అందజేశారు. అనంతరం మాట్లాడుతూ కేశోరాం సిమెంట్ కర్మాగారంలో వారు చేసిన సేవలను కొనియాడారు. సుదీర్ఘ కాలం పాటు ఎలాంటి ఆటంకాలు లేకుండా తమ సర్వీస్‌ను పూర్తి చేయడం పట్ల ఆయన వారిని అభినందించారు. సంపాదన కాదు ఆరోగ్యంగా పదవీ విరమణ పొందడం ముఖ్యమని ఆయన అభిప్రాయ పడ్డారు. ప్రతీ ఒక్క కార్మికునికి, ఉద్యోగికి ఈ పదవీ విరమణ అనేది ఎదుర్కొక తప్పదని సమావేశం ప్రసంగించిన యూనియన్ ప్రధాన కార్యదర్శి దాడి మహేష్ అభిప్రాయ పడ్డారు. సమావేశంలో కంపెనీ హెచ్‌ఆర్ అధికారులు వెంకటేశ్వర్లు కూడా కార్మికుల సేవలను అభినందించారు. కార్యక్రమంలో యూనియన్ వర్కింగ్ ప్రెసిడెంట్ పర్శవేని శ్రీనివాస్, జాయింట్ సెక్రటరీ పోతుల ప్రసాద్, ఇతర నాయకులు ఈదునూరి నారాయణ, అందాసి శ్రీనివాస్, పుప్పాల రమేష్, ఈద దశరథం, గుంపుల శంకర్, పుట్ట కొమురయ్య, ఓదెలు, అభిమన్యు సింగ్ తదితరులున్నారు.

## సిఈవోను సన్మానించిన యూనియన్ నాయకులు

కేశోరాం సిమెంట్ కర్మాగారం సిఈవో రాధాక్రిష్ణను, సిఎంఒ వెంకట పతి రాజ్‌ను యూనియన్ నాయకులు శుక్రవారం సన్మానించారు. కేశోరాం పర్యటనలో ఉన్న రాధాక్రిష్ణ, వెంకటపతి రాజ్‌లను యూనియన్ అధ్యక్షులు బయ్యపు మనోహర్ రెడ్డి నాయకత్వంలో కలిసి వారికి కార్మికుల సమస్యలపైన వివరించారు. వాటి పరిష్కారం కోసం సహకరించాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో హెచ్‌ఆర్ వైస్ ప్రెసిడెంట్ గోవింద రావు, యూనియన్ వర్కింగ్ ప్రెసిడెంట్ పర్శవేని శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి దాడి మహేష్, ఈద దశరథం తదితరులున్నారు.

# సాయి చందు కు ఘన నివాళి...

తిమ్మాపూర్, ప్రభాత వార్త:

తెలంగాణ ఉద్యమకారుడు, కళాకారులు, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ సాయి చందు అకాల మరణం తెలంగాణ సమాజానికి తీరని లోటని ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం పారునంది జలపతి, అంబేద్కర్ యువజన సంఘం జిల్లా నాయకులు బోయిని కొంరయ్య, జిల్లా ఉపాధ్యక్షులు వంతడుపుల సంపత్ అన్నారు. శుక్రవారం తిమ్మాపూర్ మండల కేంద్రంలో సాయి చందు చిత్ర పటానికి అల్ ఇండియా అంబేద్కర్ సంఘం మండల అద్యక్షుడు పారునంది జలపతి ఆధ్వర్యంలో పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సహాయ కార్యదర్శి కొయ్యడ మురళి, మండల ప్రదాన కార్యదర్శి, దుర్గం అశోక్, బోయిని తిరుపతి, గాజా సాగర్, దుర్గం సంతోష్, అసంపెల్లి అశోక్, సముద్రాల మల్లేశ్, కొమ్ము సంపత్, మేకల సునీల్, ఎల్కపెల్లి రాజ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.



# మృతురాలి కుటుంబాన్ని పరామర్శించిన ప్రభుత్వ విప్

వీణవంక, ప్రభాత వార్త:



వీణవంక మండలం వల్భాపూర్ గ్రామానికి చెందిన కామిడి వజ్రమ్మ ఇటీవల మృతి చెందగా శుక్రవారం తమ నాయకుల ద్వారా సమాచారం అందుకున్న ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ పాడి కౌశిక్ రెడ్డి ఆ గ్రామానికి చెందిన మృతురాలి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. అనంతరం ఆమె చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఆయన వెంట గ్రామ సర్పంచ్ రఘుపాల్ రెడ్డి, పిఏసిఎస్ డైరెక్టర్ కావ్య శ్రీనివాస్ రెడ్డి, తిరుపతి రెడ్డితో పాటు తదితరులు పాల్గొన్నారు.

# డిగ్రీ ఫలితాలలో గాయత్రి విద్యార్థుల ప్రతిభ

పెద్దపల్లి, ప్రభాతవార్త.




పెద్దపల్లి శాతవాహన యూనివర్శిటీలో గురువారం ప్రకటించిన నాల్గవ, ఆరవ సెమిస్టర్ డిగ్రీ ఫలితాల్లో గాయత్రి డిగ్రీ, పిజి కళాశాల విద్యార్థులు యూనివర్శిటీ స్థాయిలో అత్యుత్తమ ఫలితాలు సాధించారు. నాల్గవ సెమిస్టర్‌లో కూన పల్లవి 9.39, సుల్తానా 9.21, ఆరవ సెమిస్టర్‌లో రాధారపు శైలజ 9.1, అయిదా అంజలి 9.05, ముస్తయాలా అశ్విన్ 9.04, కొలిపాక మనస్విని 9.04, కుందారపు రాసవి 9.01సాధించారు. 8.0జిపిఎపైన 122 మంది విద్యార్థులు సాధించారు. అత్యుత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను కళాశాల అధినేత అల్లెంకి శ్రీనివాస్ అభినందిస్తూ విద్యార్థులను ఉద్దేశించిచ మాట్లాడారు. ఆరవ సెమిస్టర్ పూర్తి చేసిన విద్యార్థులు పిజి సెట్‌లో వారు ఎంచుకున్న సబ్జెక్ట్‌లో మంచి ర్యాంకులు సాధించి, వారు ఎంచుకున్న సబ్జెక్ట్‌లో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని తెలియజేశారు. విద్యార్థులను ప్రిన్సిపాల్ జె.రవీందర్, అధ్యాపకులు అభినందించారు.

# సంక్షేమ పథకాలతో చిందులను ఆదుకోవాలి

**- జడ్పి చైర్మన్‌కు నాయకుల వినతి**

పెద్దపల్లి, ప్రభాతవార్త.



రాజకీయంగా, ఆర్థికంగా, సామాజికంగా వెనుకబడిన ఆదుకునే బాధ్యతను ప్రభుత్వం చేపట్టాలని తెలంగాణ చిందు హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షుడు గడ్డం మారుతి కోరారు. శుక్రవారం పెద్దపల్లి జిల్లా జడ్పి చైర్మన్ పుట్ట మధూకర్‌ను మర్యాదపూర్వకంగా కలిసి పలు డిమాండ్లతో కూడిన లేఖను అందించారు. అనంతరం మారుతి మాట్లాడుతూ చిందు కుల సంఘ భవనానికి 500 గజాల స్థలాన్ని కేటాయించచాలని, దళిత బంధు, డబుల్ బెడ్ రూం ఇండ్లు, మూడు ఎకరాల వ్యవసాయ భూమిని ఇవ్వాలని డిమాండ్ చేశారు. ప్రతీ పేద కుటుంబ ఇంటి నిర్మాణానికి రూ.3లక్షల ఆర్థిక సహాయం చేయాలని కోరారు. కార్యక్రమంలో గడ్డం రవీందర్, గడ్డం చిన్న రవీందర్, గడ్డం నాగభూషణం, గడ్డం సాయిబాబా, గడ్డం శ్రీనివాస్, గడ్డ సంతోష్, గడ్డం శ్రీహరి, గడ్డం కనకయ్య, గడ్డం లింగయ్య, గడ్డం ఎల్లయ్య, గడ్డం చంద్రయ్య, గడ్డం శివ, గడ్డం ప్రభాకర్, గడ్డం సమ్మయ్య, గడ్డం శంకర్, చిన్న లింగయ్య, గడ్డం లక్ష్మణ్, గడ్డం వెంకట్ తదితరులున్నారు.

# పరీక్ష రాసే అభ్యర్థులకు కరెంట్ లేక ఇబ్బందులకు గురయ్యే అవకాశం

గోదావరిఖని, ప్రభాతవార్త.

జులై 2న గోదావరిఖనిలోని రావూస్ స్కూల్లో గ్రూప్ 4 పరీక్ష జరుగనుందని, అయితే విద్యుత్ అధికారులు పవర్ మీటర్ డిస్కనెక్ట్ చేయడంతో గ్రూప్ 4 ఎగ్జామ్ రాసే అభ్యర్థులకు కరెంట్ లేక తీవ్ర ఇబ్బందులకు గురయ్యే అవకాశం ఉందని, వెంటనే పవర్ సప్లై పునరుద్ధరించేందుకు చర్యలు తీసుకోవాలని, అభ్యర్థులకు అన్ని సౌకర్యాలు కల్పించాలని పెద్దపల్లి అదనపు కలెక్టర్ వి.లక్ష్మీనారాయణకు యువజన సమితి రాష్ట్ర కార్యదర్శి మోరే గణేష్, యువ నాయకులు పులి మహేష్ శుక్రవారం ఫిర్యాదు చేశారు. రావూస్ స్కూల్ యాజమాన్యం గత కొంత కాలంగా షిఫ్టింగ్‌ల పేరిట అన్నపూర్ణ కాలనీ నుంచి గోదావరిఖనికి, గోదావరిఖని నుంచి అన్నపూర్ణకాలనీకి ఇలా ఆరు నెలలకు ఒకసారి అటు, ఇటు షిఫ్టులు చేస్తూ విద్యార్థులను ఇబ్బందులకు గురి చేస్తుందని అన్నారు. రావూస్ స్కూల్‌కు సిబిఎస్ఈ సిలబస్ అనుమతులు లేనప్పటికీ కరపత్రాలలో, హోర్డింగ్‌లలో, మీడియా ప్రచారాలలో తప్పుడు ప్రచారం చేస్తూ లక్షల రూపాయల్లో విద్యార్థుల నుంచి దండుకుంటున్నారని అన్నారు. అనుమతులకు సంబంధించి సరైన పత్రాలు లేకుండా, సిట్టింగ్ అనుమతులు ఎలా ఇస్తారని వారు ప్రశ్నించారు. ప్రస్తుతం ఎన్టీపీసీలోని రావూస్ స్కూల్‌కి షిఫ్టింగ్ అనుమతులు లేనప్పటికీ గోదావరిఖని నుంచి విద్యార్థులను తరలించి విద్యా బోధన చేస్తున్నారని, ఈ అక్రమాలపై పలుమార్లు జిల్లా విద్యాధికారి, మండల విద్యాధికారి, జిల్లా పాలాధికారులకు ఫిర్యాదు చేసిన పట్టించుకోవడం లేదని తెలిపారు. ఆర్జెడి వరంగల్‌కు ఫిర్యాదు చేయగా, రావూస్ స్కూల్‌పై విచారణ చేపట్టిన చర్యలు తీసుకోవాలని డిఇఒకు



ఆదేశాలు జారీ చేసిన, ఇంత వరకు ఎలాంటి చర్యలు చేపట్టలేదని, యాజమాన్యం మాత్రం ప్రభుత్వ నియమ, నిబంధనలను ఏ మాత్రం పట్టించుకోకుండా యథేచ్ఛగా క్లాసులను నిర్వహిస్తు 400 మందికి పైగా విద్యార్థుల జీవితాలతో చెలగామాడుతున్నారని అన్నారు. ఇకనైనా అధికారులు కళ్లు తెరిచి వెంటనే రావూస్ స్కూల్ గుర్తింపు రద్దు చేయాలని, యాజమాన్యంపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని, లేని పక్షంలో విద్యార్థులకు న్యాయం చేసేంత వరకు అన్ని సంఘాలను కలుపుకొని ఆందోళనలు చేపడుతామని అన్నారు. అంతేగాకుండా గ్రూప్ 4 పరీక్ష రాసే అభ్యర్థులకు ఎలాంటి ఆటంకం కలగకుండా వెంటనే విద్యుత్ సౌకర్యం కల్పించాలని ఫిర్యాదు ద్వారా కోరారు.

# కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుని పరామర్శ

గోదావరిఖని, ప్రభాతవార్త.



అనారోగ్యంతో మరణించిన రామగుండం 42వ డివిజన్ కార్పొరేటర్ బాలరాజ్‌కుమార్ తండ్రి అంజయ్య పార్థివ దేహాలను, అలాగే మొగలి పహాడ్‌కు చెందిన పోరండ్ల పోశం, పోరండ్ల హనుమంతు అనారోగ్యంతో మరణించగా పార్థివదేహాలను, అంతర్గాం గ్రామానికి చెందిన కట్ట రమణ అనారోగ్యంతో మరణించగా పార్థివ దేహాన్ని కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ శుక్రవారం సందర్శించి, నివాళి అర్పించారు. ఈ సందర్భంగా మృతుల కుటుంబ సభ్యులను పరామర్శించి, ప్రగాఢ సానుభూతిని వ్యక్త పరిచారు. ఆయన వెంట పలువురు కాంగ్రెస్ నాయకులున్నారు.

# రైతు కూలీలకు అండగా ఉంటాం

## - కాంగ్రెస్ నాయకురాలు మనాలీ రాజ్‌ఠాకూర్

గోదావరిఖని, ప్రభాతవార్త.



అంతర్గాం మండలం బ్రహ్మణపల్లి గ్రామంలో పత్తి రైతు కూలీలను కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ సతీమణి, కాంగ్రెస్ నాయకురాలు మనాలీ రాజ్‌ఠాకూర్ శుక్రవారం కలిశారు. ఈ సందర్భంగా వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఏ కష్టం వచ్చిన మేము మీకు అండగా ఉంటామని హామీ ఇచ్చి, రానున్న ఎన్నికల్లో రామగుండం నియోజక వర్గం నుంచి మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్‌ను గెలిపించాలని కోరారు. ఆమె వెంట నాయకులు మద్ది తిరుపతి, గాదె సుధాకర్, బబ్బిలి రాము, బబ్బిలి మల్లేష్, లగిశెట్టి పోసన్న తదితరులున్నారు.

# ఉద్యోగి అన్నాక పదవీ విరమణ తప్పదు

## ఉద్యోగి అన్నాక పదవీ విరమణ తప్పదు

## - సింగరేణి ఆర్జీ 1 జిఎం ఎ.మనోహర్

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.

ఉద్యోగి అన్నాక పదవీ విరమణ తప్పదని సింగరేణి ఆర్జీ 2 జిఎం ఎ.మనోహర్ అన్నారు. ఓసిపి 3 ప్రాజెక్ట్ ఇంజనీర్‌గా విధులు నిర్వహించిన పదవీ విరమణ పొందిన దుర్గాప్రసాద్‌కు జిఎం కార్యాలయం ఆవరణలోని కాన్ఫరెన్స్ హాల్‌లో జిఎం ఎ.మనోహర్ పూలమాలమాలలు వేసి, శాలువాలు కప్పి, జ్ఞాపికలను అందజేసి ఘనంగా సన్మానించారు. ఆర్జీ 2 ఏరియా ఓసిపి 3 భారీ యంత్రాల పని తీరు, ఓసిపి 3 ఉత్పత్తి ఉత్పాదకతలో ముందు వరుసలో ఉందంటే అందులో దుర్గాప్రసాద్ పాత్ర ఎంతో ఉందని అన్నారు. పదవీ విరమణ అనంతరం శేష జీవితం ఆయురారోగ్యాలు, సుఖ సంతోషాలతో గడపాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో ఓసిపి 3 ప్రాజెక్ట్ అధికారి మధుసూదన్, వికెపి ప్రాజెక్ట్ అధికారి శ్రీనివాస్ రెడ్డి, అఫిషియేటింగ్ ఎస్ఓటుజిఎం, ఏరియా రక్షణాధికారి బి.రవీందర్, డిజిఎం పర్సనల్, అధికార ప్రతినిధి జి.రాజేంద్ర ప్రసాద్, డిజిఎం సివిల్ ధనుంజయ, డిజిఎం




స్పోర్ట్స్ సుజాన్ మెహ్రా, డిజిఎం వర్క్‌షాప్ ఎర్రన్న ,డిజిఎం ఐఈ మురళీకృష్ణ, సీనియర్ సెక్యూరిటీ అధికారి పివి.రమణ, ఎస్ఇ పర్చేజ్ చంద్రరాజు, డిప్యూటీ మేనేజర్ క్వాలిటీ వెంకట మోహన్, ఫైనాన్స్ మేనేజర్ ధనలోఖ్బాయ్, సీనియర్ ఎస్టేట్స్ అధికారి సునీత, డ్రాగ్‌లైన్ ఇన్‌ఛార్జి విజయ్ కుమార్, ఎంవిటిసి మేనేజర్ శ్రీరంగా రెడ్డి, పర్యావరణ అధికారి సురేష్‌బాబు, ఎస్ఇ సిహెచ్‌పి సదానందం, ఓసిపి 3 మేనేజర్ డి.రమేష్, ఇంజనీర్ చంద్రశేఖర్ తదితరులున్నారు.

# తెలంగాణ గాన కోకిల సాయిచంద్‌కు... ఘనంగా కొవత్తులతో నివాళులు..

జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:



హుజురాబాద్ నియోజకవర్గంలోని కమలాపూర్ మండలం ఉప్పల్ మేజర్ గ్రామపంచాయితీలో గురువారం రాత్రి గ్రామ కళాకారుల ఆధ్వర్యంలో స్థానిక ప్రధాన కూడలి వద్ద సాయిచంద్ చిత్రపటానికి పూలమాలలు వేసి కొవత్తులు అంటించి ఘనంగా నివాళులు అర్పించారు. తెలంగాణ ఉద్యమంలో తన పాటల ద్వారా తెలంగాణ కష్టసుఖాలను వల్లెవేసిన ఘన చరిత్ర సాయిచంద్‌దేనని కళాకారులు అన్నారు. సాయిచంద్ తెలంగాణ యాస, భాషకు నిలువెత్తు దర్పణం అని, సాయిచంద్ చిన్న వయస్సులోనే అకాల మరణం చెందడం తెలంగాణ కళాకారులను దుఃఖ సాగరంలో ముంచెత్తిందన్నారు. సాయిచంద్ ఆశయాలను కడదాక కొనసాగిద్దామని అందరు శబదం చేసారు. ఈ కార్యక్రమంలో అనేక మంది కళాకారులు పాల్గొన్నారు.

# మర్రివానిపల్లిలో పౌరహక్కుల దినోత్సవం

ప్రభాతవార్త, ఇల్లందకుంట :



ఇల్లందకుంట మండలంలోని మర్రివానిపల్లి గ్రామంలో శుక్రవారం పౌరహక్కుల దినోత్సవాన్ని మండల తహసీల్దార్ కె.సురేఖ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా చట్టాలపై, పౌరహక్కులపై ప్రతీ ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని, కుల మతాలకు అతీతంగా ప్రజలందరూ కలిసిమెలిసి సోదరభావంతో జీవించాలని సూచించారు. దళిత కాలనీల అభివృద్ధి కొరకు ప్రభుత్వం కేటాయించిన నిధులను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్, గ్రామ పాలకమండలి సభ్యులు, గిరిదవర్ రవి, వీఆర్ఏలు, ఆశ వర్కర్లు, అంగన్‌వాడీ టీచర్లు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# రైతు కూలీలకు అండగా ఉంటాం

## - కాంగ్రెస్ నాయకురాలు మనాలీ రాజ్‌ఠాకూర్

గోదావరిఖని, ప్రభాతవార్త.



అంతర్గాం మండలం బ్రహ్మణపల్లి గ్రామంలో పత్తి రైతు కూలీలను కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ సతీమణి, కాంగ్రెస్ నాయకురాలు మనాలీ రాజ్‌ఠాకూర్ శుక్రవారం కలిశారు. ఈ సందర్భంగా వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఏ కష్టం వచ్చిన మేము మీకు అండగా ఉంటామని హామీ ఇచ్చి, రానున్న ఎన్నికల్లో రామగుండం నియోజక వర్గం నుంచి మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్‌ను గెలిపించాలని కోరారు. ఆమె వెంట నాయకులు మద్ది తిరుపతి, గాదె సుధాకర్, బబ్బిలి రాము, బబ్బిలి మల్లేష్, లగిశెట్టి పోసన్న తదితరులున్నారు.

# రామకృష్ణ కాలనీకి వైకుంఠ రథం,ఫ్రీజర్ అందజేత...

తిమ్మాపూర్:

మండలంలోని రామకృష్ణ కాలనీ గ్రామానికి సుగుర్తి ఫౌండేషన్ ఆధ్వర్యంలో న్యాయవాది,,సుగుర్తి జగదీశ్వరాచారి (జగన్) గారి తాత–నానమ్మ ల జ్ఞాపకార్థం చేయించిన వైకుంఠ రథం బస్సు ను శుక్రవారం విరాళంగా సర్పంచ్ మీసాల అంజయ్యకు అందివ్వడం జరిగింది. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ గ్రామానికి వైకుంఠ రథం అందజేయడం హర్షనీయమన్నారు. దాంతో ఫ్రీజర్ కూడా అందజేశారని మృతి చెందిన వారికి నిర్వహించే అంతిమ యాత్రలో ఎంతో ఉపయోగపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో నుస్తులాపూర్ చైర్మన్ గుజ్జుల రవిందర్ రెడ్డి ,ఉప సర్పంచ్ ప్రణీత్ రెడ్డి,మాచర్ల అనిల్ కమార్, మాచర్ల శ్రీనివాస్‌గౌడ్,అలువాల అనిల్,శ్రీరామోజు శ్రీనివాస్,కర్ణకంటి వెంకట స్వామీ,తెలుకుంట్ల రాము,దాసరి తిరుమల,బోయిని చంద్రయ్య,వేల్పుల ఎల్లయ్య, అలువాల



మల్లయ్య,పందుగ రాజయ్య,అట్ల అంజయ్య,దర్సెట్టి ఎల్లయ్య,తదితర గ్రామస్తులు పాల్గొన్నారు.

# కళాకారుడు సాయిచంద్ ఆకస్మిక మృతి తీరని లోటు

## -- కేడిసిసి బ్యాంక్ వైస్ చైర్మన్ పింగిళి రమేష్

జమ్మికుంట, ప్రభాత వార్త:

ప్రముఖ కళాకారుడు రాష్ట్ర గిడ్డంగుల సంస్థ కార్పొరేషన్ చైర్మన్ సాయి చంద్ ఆకస్మిక మరణం యావత్ తెలంగాణకే తీరని లోటు అని కేడిసిసి బ్యాంక్ వైస్ చైర్మన్ పింగిళి రమేష్ అన్నారు. కేడిసిసి బ్యాంక్ చైర్మన్ కొండూరి రవీందర్ రావు ఆదేశాల మేరకు బ్యాంక్ సీఈవో సత్యనారాయణ రావు ఆధ్వర్యంలో సాయిచంద్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. శుక్రవారం కేడిసిసి బ్యాంక్ ఆవరణలో ఏర్పాటు చేసిన సాయి చంద్ సంస్మరణ సభ లో ఆయన మాట్లాడుతూ.... సాయి చంద్ ఆకస్మిక మరణం ఆ కుటుంబానికి ఇటు రాష్ట్రానికి యావత్ తెలంగాణకే తీరని నష్టమని ఆయన అన్నారు. సాయి చంద్ ప్రస్థానం పిడిఎస్‌యు విద్యార్థి నాయకుడిగా కళామండలి సభ్యుడిగా అరుణోదయ కళామండలి సభ్యుడిగా ఉంటూ తన పాటలతో ఎంతో మందిని మంత్రముగ్ధుల్ని చేసిన గొప్ప కళాకారుడు సాయి చంద్ అని అన్నారు. 2001 లో తెలంగాణ ఉద్యమ సమయంలో టిఆర్ఎస్ పార్టీలో చేరి తన గాత్రంతో తెలంగాణ ప్రజలను ఉత్తేజపరుస్తూ ఎన్నో పాటలు పాడి తెలంగాణ రాష్ట్ర సాధన కోసం తన వంతు కృషి చేసిన గొప్ప కళాకారుడు సాయి చంద్ అని అన్నారు. అతను తెలంగాణకు చేసిన సేవలను గుర్తించి సిఎం కేసీఆర్



తెలంగాణ రాష్ట్ర గిడ్డంగుల సంస్థ కార్పొరేషన్ చైర్మన్ గా నియమించి తన సేవలను కార్మికులకు అందించాలని కోరారు. కానీ సాయి చంద్ కార్మికుల పక్షాన తన సేవలను విస్తరింపజేయాలి అనుకునే సమయంలోనే గుండెపోటుతో మృతి చెందడం ఇటు కార్మిక లోకానికి కూడా తీరని లోటు అని అన్నారు. కేడిసిసి బ్యాంక్ చైర్మన్ కొండూరి రవీందర్ రావు ప్రస్తుతం అందుబాటులో లేరని, సాయి చంద్ కుటుంబానికి తన ప్రగాఢ సానుభూతిని తెలిపారని అన్నారు. ఈ కార్యక్రమంలో కేడిసిసి బ్యాంక్ డైరెక్టర్లు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కార్యకర్తలు ప్రతి ఇంటికి నరేంద్ర మోదీ పథకాలు తీసుకెళ్ళాలి

## -- పేద ప్రజల కోసం మోడీ ప్రభుత్వం అనేక రకాల సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టింది

జమ్మికుంట, ప్రభాత వార్త:

బిజెపి కార్యకర్తలు సైనికుల పనిచేసే ప్రధాని మోదీ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్ళాలని అల్పకాలిక విస్థారక్ రాధాకిషన్ (తమిళనాడు) అన్నారు. బిజెపి జమ్మికుంట పట్టణంలో బూత్ వెరిఫికేషన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తమిళనాడు కు చెందిన అల్పకాలిక విస్థారక్ రాధాకిషన్ (తమిళనాడు)హజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... నరేంద్ర మోదీ తొమ్మిది సంవత్సరాల పరిపాలనలో ఒక్క అవినీతి మరక లేకుండా దేశ అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తున్న గొప్ప నాయకుడు నరేంద్ర మోడీ అని కొనియాడారు. నరేంద్ర మోడీ నాయకత్వంలో భారతదేశం ప్రపంచంలోనే గొప్ప అభివృద్ధి చెందిన దేశంగా గుర్తించబడిందని, ప్రపంచ దేశాలు నరేంద్ర మోడీ పరిపాలన కొనియాడుతున్నారని, కాని ఇక్కడి ప్రతిపక్షాలు నరేంద్ర మోడీ ప్రతిష్టను దెబ్బతియాలని చూస్తున్నాయని మండిపడ్డారు. నరేంద్ర మోడీ ప్రభుత్వం అనేక రకాల ప్రజా సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి అట్టడుగు వర్గాలకు ఆ పథకాలు చేరే విధంగా కృషి చేస్తుందని అన్నారు. మోడీ ప్రభుత్వంలో అన్ని వర్గాల ప్రజలు సంతోషంగా ఉన్నారని కితాబిచ్చారు.



కొంత మంది కావాలని పనిగట్టుకుని బిజెపిని మతతత్వ పార్టీగా ముద్రవేయాలని చూస్తున్నారని, కానీ బిజెపి పార్టీ కుల, మతాలతో సంబంధం లేకుండా అన్ని వర్గాల ప్రజలను ఒకేలా చూస్తుందని, దానికి నిదర్శనమే నరేంద్ర మోడీ ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలు అనిన మతాలకు సమానంగా అందుతున్నాయని గుర్తు చేశారు. నరేంద్ర మోడీ పథకాలను ప్రతి ఇంటికి తీసుకెళ్ళాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు జీడి మల్లేష్, ప్రధాన కార్యదర్శి పల్లపు రవి, ఉపాధ్యాక్షులు మోతే స్వామి, కార్యదర్శి మోడం రాజు, బూత్ కమిటి సభ్యులు కమిటి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రధాని మోడీ పాలనలో అభివృద్ధి పథంలో దేశం

గోదావరిఖని, ప్రభాతవార్త.

ప్రధాని మోడీ పాలనలో దేశం అభివృద్ధి పథంలో పరుగులు పెడుతుందని బిజెపి రాష్ట్ర నాయకురాలు సొమారపు లావణ్య అరుణ్ కుమార్ అన్నారు. మేర బూత్ మేర మజ్ బూత్‌లో భాగంగా రాష్ట్ర బిజెపి విస్తరక్, రామగుండం నియోజక వర్గ అసెంబ్లీ కన్వీనర్ పిడుగు క్రిష్ణ ముదిరాజ్ ఆధ్వర్యంలో గురువారం రాత్రి గోదావరిఖని లక్ష్మినగర్‌లోని వ్యాపార కూడలిలో ప్రతీ షాప్‌కు, ఇంటింటికి బిజెపి కార్యక్రమాన్ని నిర్వహించారు. గత 9 సంవత్సరాల ప్రధాని మోడీ పాలనలో జరిగిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను సొమారపు లావణ్య వివరిస్తూ, కరపత్రాలను పంపిణీ చేస్తూ, షాపులకు స్టిక్కర్లు అంటిస్తూ, మిస్డ్ కాల్ ఇప్పించారు. కార్యక్రమంలో నాయకులు వడ్డెపల్లి రాంచందర్, రాపోలు కుసుమ కుమారి, దుబాసి లలిత మల్లేష్, మంచికట్ల బిక్షపతి, మాతంగి రేణుక, జక్కుల నరహరి, మామిడి రాజేష్, సాగి కిషన్ రావు, జూపూడి అమరేశ్వర్ రావు, జనగామ రాయలింగు, సంపంగి శ్రీను, మామిడి వీరేశం,



బాషబోయిన వాసు, అందె రాజ్‌కుమార్, గాండ్ల స్వరూప, ఈదునూరి చిరంజీవి, తోకల అనురాగ్, కొమ్ము శ్రీనివాస్, ఎయిర్టెల్ సునీల్, సురేందర్ పటేల్, ఐత సురేష్, అంబోజీ రాంబాబు, బుంగ మహేష్, బచ్చల రాజేందర్ తదితరులున్నారు.

# కొండగట్టు అంజన్న ను దర్శించుకున్న ఎమ్మెల్యే రవి శంకర్

మల్యాల, ప్రభాత వార్త:



చొప్పదండి ఎమ్మెల్యే రవి శంకర్ తన పుట్టిన రోజు సందర్భంగా శుక్రవారం ప్రముఖ పుణ్యక్షేత్రం కొండగట్టు శ్రీ ఆంజనేయ స్వామి వారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయంలో శ్రీ స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ అర్చకులు ఎమ్మెల్యే రవిశంకర్ కు తీర్థ ప్రసాదాలు అందించి సత్కరించారు. ఈ కార్యక్రమంలో మల్యాల జడ్‌పిటిసి రామ్ మోహన్ రావు, ముత్యంపేట సర్పంచ్ తిరుపతి రెడ్డి, ఏఈవో బుద్ధి శ్రీనివాస్, ఆలయ ప్రధాన అర్చకులు రామకృష్ణ, ఉప ప్రధానార్చకులు చిరంజీవి, స్థానాచార్యులు కపిందర్, సూపరిండెంట్ సునీల్ తో పాటు ఆలయ ధర్మకర్తలు సురేందర్ పాల్గొన్నారు.

# ఘనంగా జమ్మికుంట పిఏసిఎస్ చైర్మన్ సంపత్ జన్మదిన వేడుకలు

జమ్మికుంట, ప్రభాత వార్త:



జమ్మికుంట పిఏసిఎస్ చైర్మన్ పొనగంటి సంపత్ పుట్టిన రోజు సందర్భంగా జమ్మికుంట మున్సిపల్ చైర్మన్ తక్కళ్ళపల్లి రాజేశ్వర్ రావు ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి పుట్టిన రోజు వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..... ఇలాంటి పుట్టిన రోజు వేడుకలు మరెన్నో జరుపుకోవాలని, అష్టఐశ్వర్యాలు ఆయురారోగ్యాలతో నిండు నూరేళ్ళు సుఖ సంతోషాలతో ఉండాలని భగవంతున్ని ప్రార్థించారు. ఈ వేడుకలలో వైస్ చైర్మన్ దేశిని స్వప్న కోటి, కౌన్సిలర్లు మారేపల్లి బిక్షపతి, జుగురు సదానందం, శ్రీపతి నరేష్, దేశని సదానందం, ఎలగందుల శ్రీహరి తదితరులు పాల్గొని పొనగంటి సంపత్ కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

# ఉర్సు ఉత్సవాలలో అపశృతి

## -- బిజిగిరి షరీఫ్ కొనేరులో పడి ఇద్దరు మృతి

జమ్మికుంట రూరల్, ప్రభాత వార్త:



జమ్మికుంట మండలంలోని బిజిగిరి షరీఫ్ ఉర్సు ఉత్సవాలలో అపశృతి చోటుచేసుకుంది. గుట్టపై ఉన్న కొనేరులో స్నానానికి వెళ్ళిన 12 మంది యువకులలో పది మంది యువకులు తిరిగి బయటికి రాగా ఇద్దరు యువకులు మృతి చెందారు. ఉర్సు ఉత్సవాలలో పాల్గొనేందుకు పెద్దపల్లి జిల్లా గోదావరిఖని నుండి 12 మంది స్నేహితులు శుక్రవారం ఉదయం బిజిగిరి షరీఫ్ దర్గాకు చేరుకున్నారు. వీరంతా గుట్టపై ఉన్న కొనేరులో స్నానం చేసేందుకు వెళ్ళగా వారిలో ఇద్దరు యువకులు గల్లంతయ్యారు. సమాచారం అందుకున్న రెస్క్యూ టీం సంఘటన స్థలానికి చేరుకుని గల్లంతయిన యువకులను రక్షించే ప్రయత్నం చేసిన ఫలితం లేకుండా పోయింది. ఈ సంఘటనలో గోదావరిఖని విఠల్ నగర్ కు చెందిన పొలంపల్లి సాయి కుమార్(24), జ్యోతినగర్ కు చెదిన అయిందాల శ్రీనాథ్ (19) మృత్యువాత పడ్డారు.

## డిజిపికి స్వాగతం పలికిన
# పోలీస్ కమీషనర్



**కరీంనగర్ టౌన్ ప్రభాతవార్త:** కోమురం భీం ఆసిఫాబాద్ జిల్లాలో ముఖ్యమంత్రి కే.చంద్రశేఖరరావు పర్యటనకు హాజరయ్యేందుకు వెళ్తున్న రాష్ట్ర డిజిపి అంజని కుమార్ శుక్రవారం మార్గం మధ్యలో కరీంనగర్‌కు వచ్చారు. ఈ సందర్భంగా కమీషనరేట్ కేంద్రంలో డిజిపి గౌరవ వందనం స్వీకరించారు. పోలీస్ కమీషనర్ ఎల్.సుబ్బారాయుడు పూల మొక్కను అందజేసి స్వాగతం పలికారు. అనంతరం జ్ఞాపిక అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏసీపీలు తుల శ్రీనివాసరావు, బి.విజయకుమార్, సి.ప్రతాప్, ఆర్ఐ ఎం.సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# పరీక్ష కేంద్రాల్లో మహిళలకు ప్రత్యేక ఏర్పాట్లు సమకూర్చండి





**- ఇంచార్జ్ జిల్లా కలెక్టర్ గరిమా అగర్వాల్**

**కరీంనగర్ ప్రభాతవార్త:** జూలై 1న జరగనున్న గ్రూప్ 4 పరీక్ష కేంద్రాలలో మహిళలకు ప్రత్యేక ఏర్పాట్లును సమకూర్చాలని జిల్లా ఇంచార్జ్ కలెక్టర్ గరిమా అగర్వాల్ సూచించారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని వాణి నికేతన్ పాఠశాలలో ఏర్పాటు చేసిన గ్రూప్ 4 పరీక్ష కేంద్రంలో ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. గ్రూప్ 4 పరీక్షలకు హాజరుకానున్న మహిళా అభ్యర్థులకు ఇబ్బందులు కలుగకుండా పరీక్ష కేంద్రంలో ప్రత్యేక ఏర్పాట్లను సమకూర్చాలని సూచించారు. పరీక్షా కేంద్రంలోకి వచ్చే అభ్యర్థులు లెవరు సెల్ ఫోన్, ఎలక్ట్రానిక్ వాచ్ వంటి ఎలక్ట్రానిక్ పరికరాలను తీసుకురాకుండా జాగ్రత్త పడాలని, అభ్యర్థులు లోపలికి ప్రవేశించే ముందు ప్రతి ఒక్కరికి క్షుణ్ణంగా తనిఖీ చేయాలని, మంచినీటి సదుపాయాన్ని ఏర్పాటు చేయాలని, పాఠశాలలోకి రావడం తిరిగి బయటకు వెళ్లడానికి ఒకే ప్రవేశం ఉండాలని అన్నారు. తరగతి గదులలో లైట్లు, ఫ్యాన్లు, డబల్ డెస్క్ టేబుల్ వంటివి ఖచ్చితంగా ఉండేలా జాగ్రత్తపడాలన్నారు. చీఫ్ సూపరిండెంట్ గదిలో సిసి కెమరాను ఏర్పాటు చేయాలని, ఫోటో లేకుండా హాల్ టికెట్ వచ్చినట్లయితే 3 పాస్పోర్ట్ ఫోటోలతో అటెస్టేషన్ చేయించుకొని వచ్చిన వారిని కూడా పరీక్షకు అనుమతించాలని సూచించారు. గ్రూప్ 4 పరీక్షకు 54019 అభ్యర్థులు పరీక్ష రాయనున్నారని, 53361 అభ్యర్థులు తెలుగులో, 658 అభ్యర్థులు ఉర్దూలో పరీక్ష రాయనున్నారని, ఇందులో 657 మంది ఫిజికల్లీ హ్యాండీక్యాప్డ్ అభ్యర్థులు, 82 మంది స్క్రైబ్‌లు ఉన్నారని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ సుదాకర్, జిల్లా పరిశ్రమల శాఖ అధికారి నవీన్, పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# అయోమయానికి గురి చేస్తున్న సర్వేలు

మొదటి పేజీ తురువాయి..

వీరికి తోడుగా 12 మంది కాంగ్రెస్ పార్టీకి చెందిన ఎమ్మెల్యేలతోపాటు ఇద్దరు టిడిపి పార్టీ తరుపున గెలుపొందిన వారు కాగా, రామగుండం నుంచి ఆల్ ఇండియా ఫార్వార్డ్ బ్లాక్ పార్టీ నుంచి గెలుపొందిన ఎమ్మెల్యేతో కలిసి మొత్తం 103 మంది సభ్యుల మెజారిటీతో బలమైన ఏకైక రాజకీయ పార్టీగా అసెంబ్లీలో బిఆర్ఎస్ పార్టీ కొలువు దీరింది. ఇంత బలమైన రాజకీయ పార్టీలో నాయకత్వం కూడా అత్యంత బలంగా ఉంది. అయినప్పటికీ వివిధ అసెంబ్లీ నియోజక వర్గాలలో ఫలితాలు ప్రజా వ్యతిరేకంగా ఉన్నాయి. ఈ ఫలితాలను గమనించిన పార్టీ అధినేత సిఎం కెసిఆర్ త్వరలో జరిగే ఎన్నికలలో పార్టీ తరుపున టికెట్ ఇవ్వడానికి తర్జన బర్జన అవుతున్నట్లు పక్కా సమాచారం. ఈ నేపథ్యంలో ఆ ప్రజా వ్యతిరేక జాబితాలో రామగుండం ఎమ్మెల్యే ఉన్నట్లు వార్తలు బయటకు పొక్కుతున్నట్లు ప్రచారం జరగడం గమనార్హం. ఇదే సమయంలో రామగుండం అసెంబ్లీ నియోజక వర్గం నుంచి పార్టీ టికెట్ ఆశిస్తున్న ఆశావాహుల ప్రయత్నాలు వేగం పుంజుకున్నట్లు కనిపిస్తుంది. రామగుండం నియోజక వర్గం సింగరేణి కోల్‌బెల్ట్ ఏరియా పరిధిలో ఉండటం వలన కార్మికుల ఓట్లు కీలకమైన పాత్ర వహిస్తాయి. దరిమిలా సింగరేణి ఉద్యోగస్తులు బిఆర్ఎస్ పార్టీ తరుపున టికెట్ ఆశిస్తున్నారు. వారితోపాటు అసంఘటిత కార్మిక సంఘాలపై పట్టు ఉన్న సీనియర్ రాజకీయ నాయకులు కూడా రామగుండం టికెట్ ఆశించడం లాంటి పరిణామాలతోపాటు ఇక్కడి నుంచి ఒక మహిళా ప్రజాప్రతినిధికూడా టికెట్ ఆశించడం కూడా ఒక కొన మెరుపుగా కనిపిస్తుంది. ఏది ఏమైనా రామగుండం రాజకీయాలు రోజు రోజుకు కొత్త మలుపు తిరుగుతున్నాయి. ఈ నేపథ్యంలో మరో శ్రావణ మాసంలో పార్టీ టికెట్ ప్రకటించే అవకాశాలు ఉన్నట్లు వస్తున్న వార్తలు రామగుండం రాజకీయాలను మరింత వేడెక్కిస్తున్నాయి.

# ముగిసిన శిక్షణ తరగతులు

**గంభీరావుపేట, ప్రభాతవార్త:** వాయిస్ ఫర్ గర్ల్స్ సంస్థ ఆధ్వర్యంలో గంభీరావుపేట మండలం నర్మాల సాంఘీక సంక్షేమ గురుకుల పాఠశాలలో పది రోజుల పాటు నిర్వహించిన శిక్షణ తరగతులు శుక్రవారంతో ముగిశాయి. పది రోజుల పాటు నిర్వహించిన శిక్షణలో విద్యార్థులకు జీవన నైపుణాలపై అవగాహన కల్పించారు. శిక్షణ పొందిన విద్యార్థులకు సర్టిఫికెట్స్ అందచేశారు. ఇట్టి కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఎడబోయిన రాజు, ప్రిన్సిపాల్ నిర్మల, ప్రోగ్రాం అధికారి వినిషా, కో-ఆర్డినేటర్ మేధలతో పాటు కౌన్సిలర్లు విద్యార్థులు పాల్గొన్నారు.




# 2న మల్యాలలో గురుపూజోత్సవం

**మల్యాల, ప్రభాత వార్త:** రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ ఆధ్వర్యంలో జూలై 2 ఆదివారం మల్యాల మండల కేంద్రంలో గురుపూజోత్సవం నిర్వహిస్తున్నట్లు మల్యాల సంఘ్ నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా స్థానిక శ్రీ లక్ష్మి ఫంక్షన్ హాల్‌లో ఆదివారం ఉదయం 9 గంటలకు గురుపూజోత్సవ కార్యక్రమాన్ని జరుగుతున్నట్లు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆర్ఎస్ఎస్ జిల్లా సంఘ్ చాలక్ డా. భీమనాతి శంకర్ హాజరవుతున్నారని, ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వారు కోరారు.

## జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు కోసం
# దరఖాస్తులు సమర్పించాలి

**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు కోసం దరఖాస్తులు సమర్పించాలని జిల్లా విద్యా శాఖ అధికారి డి.మాధవి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలోని సమస్త యాజమాన్యంలోని ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు 2023 విద్యా సంవత్సరంనకు గాను జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు పొందేందుకు గాను జులై 15లోగా ఆన్‌లైన్‌లో వెబ్‌సైట్‌లో దరఖాస్తులను నమోదు చేసుకొని 3 ప్రతిపాదలకు సంబంధించి ధ్రువీకరణ పత్రాలతో జిల్లా విద్యా శాఖాధికారి కార్యాలయంలో సమర్పించాలని జిల్లా విద్యా శాఖ అధికారి డి.మాధవి పేర్కొన్నారు.

## సీఎల్పీ నేత భట్టిని విక్రమార్కను కలిసిన
# డిసిసి అధ్యక్షుడు అది శ్రీనివాస్



**సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త :** ఖమ్మం జిల్లాలో తల్లంపాడు గ్రామంలో పాదయాత్రను నిర్వహిస్తున్న సిఎల్పీ భట్టివిక్రమార్కను శుక్రవారం రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షుడు అది శ్రీనివాస్ కలిసి శాలువతో సత్కరించారు. ఈ సందర్భంగా అది శ్రీనివాస్ మాట్లాడుతూ పాదయాత్రలో ప్రజల సమస్యలను తెలసుకుంటు ప్రజ సమస్యలపై పోరటాం చేయడం జరుగుతుందని తెలిపారు. పార్టీ బలోపేతనికి ఎంతో గానో కృషి చేయడం జరుగుతుందని అన్నారు.

## ముఖ్యమంత్రి కెసిఆర్‌ను కలిసిన కందుల సంధ్యారాణి



**గోదావరిఖని, ప్రభాతవార్త:** రాష్ట్ర ముఖ్యమంత్రి, బిఆర్ఎస్ పార్టీ అధినేత కెసిఆర్‌ను పాలకుర్తి జడ్పిటిసి కందుల సంధ్యారాణి కలిశారు. ఆసిఫాబాద్ జిల్లా పర్యటనలో భాగంగా వచ్చిన సిఎం కెసిఆర్‌ను సంధ్యారాణి కలిసి పలకరించారు. రామగుండం అసెంబ్లీ నియోజక వర్గం నుంచి బిఆర్ఎస్ టికెట్ ఆశిస్తున్న సంధ్యారాణి సిఎం కెసిఆర్‌ను స్వయంగా కలవడం ఈ ప్రాంతంలో చర్చనీయాంశం అయింది.

## జులై 1న తెలంగాణ
# డయాగ్నోస్టిక్ హబ్ ప్రారంభం

**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** జులై 1న పెద్దపల్లి జిల్లాలో ఏర్పాటు చేసిన తెలంగాణ డయాగ్నోస్టిక్ హబ్ ప్రారంభం అవుతుందని జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ కె.శ్రీదర్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా ఆసుపత్రి పెద్దపల్లిలో జులై 1 శనివారం ఉదయం 10.30గంటలకు తెలంగాణ డయాగ్నోస్టిక్ డిస్ట్రిక్ట్ హబ్‌ను రాష్ట్ర ఆర్థిక, వైద్య ఆరోగ్య శాఖ మంత్రి తన్నీరు హరీష్ రావు ఆన్‌లైన్ పద్ధతిలో ప్రారంభిస్తారని, జిల్లా ఆసుపత్రిలో ఏర్పాటు చేసిన డయాలసిస్ కేంద్రాన్ని సైతం రేపు ప్రారంభించడం జరుగుతుందని జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ తెలిపారు.